# బ్రాహ్మణజీవితం యొక్క స్మృతుల ద్వారా సమర్థంగా తయారయ్యి సర్వులను సమర్థంగా తయారుచేయండి.....18-1-03

ఈరోజు నలువైపుల ఉన్న సర్వస్నేహి పిల్లలు స్నేహంతో కూడిన స్మృతి యొక్క మధురాతి మధురమైన రకరకాల మాటలు మరియు స్నేహం యొక్క, ముత్యాల మాలలు బాప్‌దాదా దగ్గరికి అమృతవేళ నుండి ముందుగానే చేరుకున్నాయి. పిల్లల యొక్క స్నేహం బాప్‌దాదాని కూడా స్నేహసాగరంలో ఇమిడేలా చేస్తుంది. బాప్‌దాదా చూసారు - ప్రతి ఒక్క పిల్లవానిలో స్నేహశక్తి తెగిపోనివిధంగా ఉంది. ఈ స్నేహశక్తియే ప్రతి పిల్లవానిని సహజయోగిగా తయారు చేస్తుంది. స్నేహం యొక్క ఆధారంతో సర్వ ఆకర్షణలకు అతీతంగా అయ్యి మున్ముందుకు వెళ్తున్నారు. బాప్‌దాదా ద్వారా లేదా విశేషాత్మల ద్వారా లభించే అతీత మరియు అతి ప్రియమైన స్నేహం యొక్క అనుభవం లేని పిల్లవాడు ఒక్కరు కూడా లేరు. ఆదిలో ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ యొక్క బ్రాహ్మణజీవితం స్నేహశక్తి ద్వారానే లభించింది. స్నేహశక్తి బ్రాహ్మణజీవితం యొక్క వరదానమై ముందుకు తీసుకువెళ్తుంది. కనుక ఈరోజు విశేషంగా తండ్రి మరియు పిల్లల యొక్క స్నేహదినం. ప్రతి ఒక్కరు హృదయంతో స్నేహం యొక్క ముత్యాల మాలలను బాప్‌దాదాకి ధరింపచేసారు. ఈరోజు శక్తులు గుప్తంగా ఉన్నారు కానీ స్నేహశక్తి ప్రత్యక్షంగా ఉంది. పిల్లల యొక్క స్నేహసాగరంలో బాప్‌దాదా కూడా లవలీనమై ఉన్నారు.

ఈరోజుని స్మృతిదినోత్సవం అని అంటారు కానీ ఈరోజు కేవలం బ్రహ్మాబాబా యొక్క స్మృతిదినోత్సవమే కాదు కానీ బాప్‌దాదా చెప్తున్నారు - ఈరోజు మరియు సదా మీకు ఇదే జ్ఞాపకం ఉండాలి - బ్రాహ్మణజన్మ తీసుకుంటూనే ఆది నుండి ఇప్పటి వరకు బాప్‌దాదా ఏయే స్మృతులను ఇచ్చారో ఆ స్మృతుల యొక్క మాలను సదా స్మరించండి. ఆ స్మృతుల యొక్క మాలను జ్ఞాపకం చేసుకోండి. చాలా పెద్ద మాల తయారవుతుంది. అందరికీ అన్నింటికంటే ముందు ఏ స్మృతి లభించింది? మొదటి పాఠం జ్ఞాపకం ఉంది కదా? నేనెవరు? ఈ స్మృతియే క్రొత్తజన్మనిచ్చింది. వృత్తి, దృష్టి మరియు స్మృతిని పరివర్తన చేసింది. ఇటువంటి స్మృతులు రావటంతోనే ఆత్మిక సంతోషం యొక్క మెరుపు నయనాలలోకి, ముఖంలోకి రానే వస్తుంది. మీరు స్మృతులను స్మరిస్తారు, భక్తులు మాలను స్మరిస్తారు.

అమృతవేళ నుండి కర్మయోగిగా అయ్యే సమయంలో కూడా ఒక స్మృతిని మాటిమాటికి స్మృతి చేసుకుంటూ ఉన్నట్లైతే ఆ స్మృతి సమర్థ స్వరూపాన్ని తయారుచేస్తుంది ఎందుకంటే ఎటువంటి స్మృతియో అటువంటి సమర్థత స్వతహాగానే వచ్చేస్తుంది.అందువలన ఈరోజు స్మృతిదినోత్సవంతో పాటు సమర్థ దినోత్సవం అని అంటున్నారు. బ్రహ్మాబాబా ఎదురుగా రావటంతోనే మరియు బాబా యొక్క దృష్టి పడటంతోనే సమర్థత వచ్చేస్తుంది. అందరూ అనుభవీలు. అవును కదా! సాకారరూపంలో చూసినా లేదా అవ్యక్తరూపం యొక్క పాలన ద్వారా పాలింపబడుతూ అవ్యక్తస్థితిని అనుభవం చేసుకుంటున్నా కానీ హృదయంతో ఒక్క సెకనులో బాప్‌దాదా అని అన్నారు అంటే సమర్థత స్వతహాగానే వచ్చేస్తుంది. అందువలన ఓ సమర్థ ఆత్మలూ! మీ యొక్క సమర్థత ద్వారా ఇతరాత్మలను సమర్థవంతంగా తయారుచేయండి. ఉల్లాసం ఉంది కదా! ఉందా ఉల్లాసం, అసమర్థులను సమర్థంగా తయారుచేయాలి కదా! బాప్‌దాదా చూసారు - నలువైపుల ఉన్న


Created by Universal Document Converter

పిల్లలందరికీ బలహీన ఆత్మలను సమర్ధంగా తయారుచేసే ఉల్లాసం బాగా ఉంది. శివరాత్రి కార్యక్రమాన్ని అట్టహాసంగా తయారుచేసుకుంటున్నారు. అందరికీ ఉత్సాహం ఉంది కదా! ఉందా ఉత్సాహం? ఈ శివరాత్రికి మేము అద్భుతం చేస్తాము అనే ఉత్సాహం ఉన్నవారు చేతులెత్తండి! అలజడి సమాప్తి అయిపోయే విధంగా అద్భుతం చేసి చూపించాలి. ఓహో సమర్ధఆత్మలూ! ఓహో! అనే జయజయకారాలు రావాలి. అన్ని జోన్‌ల వారు కార్యక్రమాన్ని తయారుచేసుకున్నారు కదా! పంజాబ్ వారు కూడా తయారుచేసుకున్నారు కదా! మంచిది.

భ్రమించే ఆత్మలకు, దప్పికగా ఉన్న ఆత్మలకు, అశాంతి ఆత్మలకు సేవ చేయండి. వారు అలా ఉన్నా కానీ మీ సోదరి,సోదరులే కదా! అయితే మీ సోదరులపై, సోదరీలపై దయ వస్తుంది కదా! చూడండి - ఈరోజుల్లో పరమాత్మను ఆపద సమయంలో మాత్రమే జ్ఞాపకం చేస్తున్నారు కానీ శక్తులను లేదా దేవతలను వారిలో విఘ్నేశ్వరుడు, హనుమంతుడు మరియు ఇతర దేవతలను కూడా ఎక్కువగా జ్ఞాపకం చేస్తున్నారు. అయితే వారు ఎవరు? మీరే కదా! అంటే వారు మిమ్మల్ని రోజూ జ్ఞాపకం చేస్తున్నారు. దయాళూ! కృపాళూ! దయ చూపించండి, సుఖ,శాంతి యొక్క ఒక్క బిందువు ఇవ్వండి..... అంటూ పిలుస్తున్నారు. మీ ద్వారా లభించే ఒక్క బిందువు కొరకు వారు దాహంతో ఉన్నారు. దు:ఖీ ఆత్మలు, దప్పికగొన్న ఆత్మలు ఓ శక్తులూ! ఓ దేవా అంటూ పిలుస్తున్నారు. ఆ ధ్వని మీకు చేరటంలేదా? చేరుతుంది కదా! బాప్‌దాదా అయితే ఈ పిలుపులు వింటున్నప్పుడు దేవతలను లేదా శక్తులను జ్ఞాపకం చేసుకుంటారు. అయితే దాదీ మంచి కార్యక్రమాన్ని తయారుచేసారు. బాబాకి ఇష్టంగా ఉంది - రేపటి నుండి అనగా స్మృతిదినోత్సవం అంటే సదా స్మృతిదినోత్సవమే కానీ ఈరోజు విశేషంగా సర్వ సమర్ధతలను ప్రాప్తింప చేసుకున్నారు. కనుక రేపటి నుండి శివరాత్రి వరకు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరికీ చెప్తున్నారు - ఈ విశేష దినమున ఇదే లక్ష్యం పెట్టుకోండి ఏమిటంటే, మనస్సు ద్వారా లేదా వాచా ద్వారా లేదా సంబంధ, సంపర్కాల ద్వారా అంటే ఏదోక విధి ద్వారా ఎక్కువలో ఎక్కువ ఆత్మలకు బాబా యొక్క సందేశాన్ని తప్పక ఇవ్వాలి. మీ పై నిందను తొలగించుకోండి. పిల్లలు ఆలోచిస్తున్నారు, ఇప్పుడు ఇంకా వినాశనం యొక్క తారీఖు కనిపించటంలేదు కనుక ఎప్పుడో అప్పుడు నిందను తొలగించు కుంటాము అని కానీ అలా కాదు, ఒకవేళ మీరు ఇప్పుడే నిందను తొలగించు కోలేదనుకోండి - ముందే మాకు ఎందుకు చెప్పలేదు, మేము కూడా తయారుచేసుకునేవాళ్ళం, ఇప్పుడు కేవలం ఓహో ప్రభూ! అని అనటం అంతే అని మరలా నిందిస్తారు. అందువలన వారిని కూడా కొంచెం అయినా వారసత్వాన్ని తీసుకోనివ్వండి. వారికి కూడా కొంచెం సమయాన్ని ఇవ్వండి. ఒక్క బిందువు ద్వారానైనా దప్పికను తీర్చండి. దప్పికగా ఉన్నవారికి ఒక్క బిందువు అయినా చాలా గొప్పగా ఉంటుంది. కనుక కార్యక్రమం ఇదే కదా! బాప్‌దాదా కూడా పచ్చజెండా ఊపటం కాదు, నగాధాను మ్రోగిస్తున్నారు - ఓ తృప్తి ఆత్మలూ! రేపటి నుండే సందేశాన్ని ఇవ్వండి, సందేశాన్ని ఇవ్వండి. తక్కువలో తక్కువ శివరాత్రికి అనగా బాబా యొక్క పుట్టినరోజున బాబా యొక్క నోటిని మధురం చేయండి, మాకు సందేశం లభించింది అని అనాలి. ఈ మనస్సు యొక్క సంతోషం యొక్క మిఠాయిని అందరికీ తినిపించండి. బాబా సందేశాన్ని వినిపించండి. శివరాత్రిని సాధారణంగా జరుపుకోవటం కాదు. ఏదోక అద్భుతం చేసి చూపించాలి. ఉత్సాహం ఉంది కదా? మొదటి వరసలో కూర్చున్నవారికి ఉత్సాహం ఉందా? చాలా సందడి చేయండి. శివరాత్రికి ఇంత గొప్ప


Created by Universal Document Converter

మహత్యం ఉందా అనేది వారికి అర్థం అవ్వాలి. మా తండ్రి యొక్క జన్మదినం అనేది విని సంతోషపడాలి. మంచిది, ఎంతమంది ఇక్కడ కూర్చున్నారో, నలువైపుల వెళ్ళాల్సిందే కానీ ఎంతమంది ఇక్కడ కూర్చున్నారు? (12-13 వేలమంది) మంచిది, ఎవరైతే కూర్చున్నారో వారందరూ అయితే మదువనం వారు అంటారు మేము ఎక్కడ సందేశం ఇవ్వాలి అని. మధువనం చుట్టుప్రక్కల ఇప్పుడు చాలా గ్రామాలు ఉన్నాయి. పైన లేదా క్రింద కూడా చాలా మంది ఉన్నారు. వారందరికీ సందేశం ఇవ్వాలి కానీ ఒక్క ఆత్మను అయినా తన యొక్క వారసత్వాన్ని తీసుకునే యోగ్యంగా తయారుచేయండి.

అందరు ఒక్కొక్కరిని తయారుచేస్తే 9 లక్షల మంది పూర్తి అయిపోతారు. సరేనా? చేస్తారా లేదా కేవలం చెప్తారు అంతేనా? కేవలం చేతులెత్తడం కాదు, హృదయంతో చేయండి. చేస్తారా? (నారాయణ అన్నయ్యని అడుగుతున్నారు) చేస్తారా? అయితే బాప్‌దాదా చెప్పినట్లుగా 9 లక్షల జాబితా తయారయిపోతుంది కదా! అయితే, వచ్చే సీజన్‌లో 6 లక్షల మంది కాదు, 9 లక్షల మంది తయారయ్యారు లేదా అంతకంటే ఎక్కువమందే తయారయ్యారు అనే శుభవార్త బాప్‌దాదా వినాలనుకుంటున్నారు. సరే. శక్తులు, టీచర్స్ సరేనా? టీచర్స్ అయితే బాప్‌దాదాకి కంకణం తయారుచేయాల్సి ఉంటుంది. పంజాబ్ మరియు రాజస్థాన్ యొక్క టీచర్స్ చేతులెత్తండి! టీచర్స్ అయితే చాలా మందిని తయారుచేయగలరు కానీ ఇతరులకు కూడా తయారుచేయాలనే ప్రేరణ ఇవ్వాలి. మంచిది, టీచర్స్ ఎంతమంది ఉన్నారు? ఒకొక్కరు 9 మందిని తయారుచేసినా కానీ 9 లక్షల మంది తయారైపోతారు. వచ్చే సీజన్‌కి ఈ శుభవార్త చెప్తారా? ఏమనుకుంటున్నారు? నిర్వైర్ (అన్నయ్య) చెప్పండి. శుభవార్త చెప్తారా? జరుగుతుందా? ఇదైతే పెద్ద విషయమేమీ కాదు. 6 లక్షల మంది ఉన్నారు ఇక 3 లక్షలు తయారుచేయాలి. జరుగుతుంది కానీ అందరు మేము చేయాల్సిందే అనే ధైర్యం పెట్టుకోండి చాలు. ఏమంటారు? చేయాల్సిందే అని అనండి. సంకల్పశక్తి చాలా గొప్పశక్తి. బ్రాహ్మణాత్మలైన మీ సంకల్పం చేయలేనిది ఏముంది? ప్రతి ఒక్కరు తమ శ్రేష్ఠ సంకల్పం యొక్క గొప్పతనాన్ని స్మృతిలో ఉంచుకోవాలి.

బాప్‌దాదా చూసారు-మెజార్టీ ఆత్మల యొక్క స్మృతి మరియు ఈశ్వరీయ ప్రాప్తుల యొక్క నషా అమృతవేళ బాగా ఉంటుంది కానీ కర్మయోగి యొక్క స్థితిలో అమృతవేళలో ఉన్నంత నషా ఉండటంలేదు. కారణం ఏమిటి? కర్మ చేస్తూ ఆత్మాభిమానిస్థితి మరియు కర్మాభిమానిస్థితి రెండూ ఉంటున్నాయి. దీని కొరకు విధి - కర్మ చేస్తూ నేను ఆత్మను, ఎటువంటి ఆత్మను అనేది మీకు తెలుసు అంటే ఏవైతే ఆత్మ కొరకు భిన్న,భిన్న స్వమానాలు లభించాయో వాటిని స్మృతిలో ఉంచుకోండి. ఉదాహరణకి నేను ఆత్మను, కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయించేవాడిని, అతీతమైన ఆత్మను.....ఇలా స్మృతిలో ఉంచుకోవాలి. లౌకికంలో కూడా వైద్యుడు తన యొక్క సహయోగులతో, సేవ చేయడానికి నిమిత్తమైన వారితో సేవ చేయిస్తారు. సలహా ఇస్తారు ఇలా విధిని నిర్వర్తిస్తూ నేను వైద్యుడిని అనే విషయం మర్చిపోతారా? అదేవిధంగా మిమ్మల్ని మీరు చేయించేటువంటి శక్తిశాలి ఆత్మగా భావించాలి. ఆత్మ మరియు శరీరం. ఆత్మ అంటే చేయించేది, శరీరం చేసేది ఈ స్మృతి గుప్తం అయిపోతుంది. మీ అందరికీ అంటే పాత పిల్లలకు తెలుసు కదా - బ్రహ్మాబాబా ఆదిలో ఏ అభ్యాసం చేసేవారు? ఒక డైరీ చూసారు కదా! మొత్తం డైరీలో నేను ఆత్మను, యశోద ఆత్మ, ఫలానా వారు ఆత్మ, ఆత్మ....ఈ ఒక్క మాటయే ఉండేది. ఈ పునాది స్థితిని సదా

Created by Universal Document Converter

అభ్యాసం చేసేవారు. నేను ఎవరు? అనే మొదటి పాఠం యొక్క అభ్యాసం మాటిమాటికి చేయాలి. పరిశీలన ఉండాలి. నేను ఆత్మనే, శరీరాన్ని కాదు అని అనుకోవటం కాదు. నేను ఆత్మను, చేయించేవానిగా అయ్యి కర్మ చేస్తున్నాను అని అనుభవం చేసుకోవాలి. చేసేది వేరు, చేయించేవారు వేరు. బ్రహ్మాబాబా యొక్క రెండవ అనుభవం కూడా విన్నారు కదా! రెండవ అభ్యాసం ఏమిటంటే – ఈ కర్మేంద్రియాలు కర్మచారులు.రోజూ రాత్రి కచేరి పెట్టుకునే విషయం విన్నారు కదా! అంటే యజమానిగా అయ్యి ఈ కర్మేంద్రియాలనే కర్మచారుల పరిస్థితిని అడిగేవారు కదా! బ్రహ్మాబాబా ఈ పునాది అభ్యాసాన్ని పక్కాగా చేసుకున్నారు. అందువలనే చివరి సమయంలో బాబాతో వెంట ఉన్న పిల్లలు ఏమి అనుభవం చేసుకున్నారు? బాబా కర్తవ్యం చేస్తూ కూడా శరీరంలో ఉంటూ కూడా, నడుస్తూ, తిరుగుతూ అశరీరీ స్థితిలో ఉన్నట్లు అనుభవం అవుతూ ఉండేది. కరలఖాతా పూర్తి చేసుకోవల్సి వచ్చినా కానీ సాక్షి అయ్యి స్వయం కర్మలఖాతాకి వశం అవ్వలేదు మరియు కర్మలఖాతాను పూర్తి చేసుకున్న అనుభవం ఇతరులకు కూడా కలగనివ్వలేదు. బ్రహ్మాబాబా అవ్యక్తం అవుతున్నారు అని మీకు తెలిసిందా? తెలియలేదు కదా! ఇంత అతీతమైన, సాక్షి, అశరీరీస్థితి అనగా కర్మాతీతస్థితి చాలా కాలం నుండి అభ్యాసం చేసారు కనుకనే అంతిమంలో కూడా అదే స్వరూపం అనుభవం అయ్యింది. చాలా కాలం యొక్క అభ్యాసమే అంతిమంలో పనికి వస్తుంది. అంతిమంలో దేహాభిమానం వదిలేస్తాము అని ఆలోచించకండి. చాలా కాలం యొక్క అశరీరీస్థితి, దేహానికి అతీతంగా మరియు చేయించే ఆత్మ స్థితి యొక్క అనుభవం ఉండాలి. అంతిమ సమయమనేది యువకులకైనా, వృద్ధులకైనా, ఆరోగ్యవంతులకైనా, రోగులకైనా ఎవరికైనా, ఎప్పుడైనా రావచ్చు. అందువలన చాలా కాలం సాక్షిస్థితి యొక్క అభ్యాసంపై ధ్యాస పెట్టండి. ఎన్ని ప్రకృతి యొక్క ఆపదలు వచ్చినా కానీ ఈ అశరీరీస్థితి అనేది మిమ్మల్ని సహజంగా, అతీతంగా మరియు బాబాకి ప్రియంగా చేస్తుంది. అందువలనే చాలాకాలం అనే మాటని బాప్‌దాదా అండర్‌లైన్ చేయిస్తున్నారు. ఏది ఏమైనా, మొత్తం రోజంతటిలో సాక్షిస్థితి, చేయించేస్థితి, అశరీరీస్థితి యొక్క అనుభవం మాటిమాటికి చేస్తోండి అప్పుడు అంతిమంలో ఫరిస్తా నుండి దేవతగా అయ్యే స్థితి నిశ్చితం అయిపోతుంది. బాబా సమానంగా అవ్వటం అంటే బాబా నిరాకారి మరియు బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే ఫరిస్తాస్థితిలో ఉండాలి. ఫరిస్తా రూపాన్ని సాకార బ్రహ్మాబాబాలో చూసారు కదా! అనేక విషయాలను వింటూ, మాట్లాడుతూ, కార్యవ్యవహారాలు చేస్తూ, శరీరంలో ఉంటూ అతీతంగా ఉండే అనుభవం చేయించారు. కార్యం వదిలేసి అశరీరీగా కొంచెం సమయమే ఉండగలరు కానీ కార్యం చేస్తూ అశరీరీస్థితికి సమయాన్ని తీసి,శక్తిశాలి స్థితిని అనుభవం చేసుకుంటూ ఉండండి. మీరందరు ఫరిస్తాలు, బాబా ద్వారా ఈ బ్రాహ్మణజన్మ యొక్క ఆధారం తీసుకుని సందేశం ఇవ్వడానికి సాకారంలో కార్యం చేస్తున్నారు. ఫరిస్తా అంటే దేహంలో ఉంటూ దేహానికి అతీతంగా ఉండటం.దీనిలో బ్రహ్మాబాబాని ఉదాహరణగా చూసారు కదా! కనుక ఇది అసంభవం కాదు. అనుభవం చేసుకోవటం చూసారు కదా! ఇప్పుడైతే విస్తారం ఎక్కువగా ఉంది కానీ బ్రహ్మాబాబాకి ఉన్నంత బాధ్యత అనగా క్రొత్తజ్ఞానం యొక్క, క్రొత్త జీవితం యొక్క, క్రొత్త ప్రపంచాన్ని తయారుచేసేటంత బాధ్యత ఇప్పుడు ఎవరికీ లేదు. అందువలన అందరి లక్ష్యం – బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే ఫరిస్తాగా అవ్వటం. శివబాబా సమానంగా అవ్వటం అంటే నిరాకారి స్థితిలో స్థితులవ్వటం. కష్టమా? బాబా మరియు దాదా అంటే మీ అందరికీ ప్రేమ


Created by Universal Document Converter

ఉంది కదా! అయితే ఎవరితో ప్రేమ ఉంటుందో వారిలా అవ్వటం అవ్వటంలో శ్రమ ఉండదు మరియు బాబా సమానంగా అవ్వవలసిందే అనే సంకల్పం ఉన్నప్పుడు కూడా కష్టమనిపించదు. సాధారణ జీవితం జీవించేవారు చాలా మంది ఉన్నారు. గొప్ప, గొప్ప కార్యక్రమాలు చేసేవారు చాలా మంది ఉన్నారు కానీ మీ వంటి కార్యం బ్రాహ్మణాత్మలైన మీరు తప్ప ఎవరూ చేయలేరు. కనుక ఈ స్మృతిదినోత్సవమున బాప్‌దాదా సమానంగా అవ్వటంలో సమీపంగా రండి. సమీపంగా రండి!రండి! అనే వరదానాన్ని ఇస్తున్నారు. సంకల్పం యొక్క, మాట యొక్క, కర్మ యొక్క, సంబంధ, సంపర్కాల యొక్క హద్దు యొక్క తీరాలన్నింటినీ వదిలేయండి. మీ మనస్సు అనే నావను ఈ హద్దు యొక్క తీరాల నుండి ముక్తులు చేయండి. ఇప్పటి నుండి జీవితంలో ఉంటూనే ముక్తులుగా అనగా జీవన్ముక్తి యొక్క అలౌకిక అనుభవాన్ని చాలా కాలం నుండి చేయండి. మంచిది. నలువైపుల ఉన్న పిల్లల నుండి చాలా ఉత్తరాలు వచ్చాయి మరియు మధువన నివాసీయులు క్రోధముక్తస్థితి యొక్క ఫలితం, సమాచారం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంది. ధైర్యం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ఇక ముందు కొరకు కూడా సదా ముక్తులుగా ఉండేటందుకు సహనశక్తి యొక్క కవచాన్ని ధరించి ఉండండి. అప్పుడు ఎవరు ఎంత ప్రయత్నం చేసినా మీరు రక్షణగా ఉంటారు.

**ఈవిధంగా ధృడసంకల్పధారులందరికీ, సదా స్మృతిస్వరూప ఆత్మలందరికీ, సదా సర్వ సమర్ధతలను సమయానుసారంగా కార్యంలోకి తీసుకువచ్చే విశేషాత్మలకు, సదా సర్వాత్మల పట్ల దయాహృదయం కలిగి ఉండే ఆత్మలకు, సదా బాప్‌దాదా సమానంగా కావాలనే సంకల్పాన్ని సాకారరూపంలోకి తీసుకువచ్చేవారికి చాలా- చాలా-చాలా ప్రియమైన మరియు అతీతమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వర్తమాన సమయంలో మీ యొక్క దయాహృదయం మరియు దాత యొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి ....13-2-03

ఈరోజు వరదాత బాబా తన యొక్క జ్ఞానదాత,శక్తిదాత,గుణదాత, పరమాత్మ సందేశవాహకులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు మాస్టర్ దాతగా అయ్యి ఆత్మలను బాబాకి సమీపంగా తీసుకువచ్చేటందుకు మనస్సుతో ప్రయత్నం చేస్తున్నారు. విశ్వంలో అనేకరకాలైన ఆత్మలు ఉన్నాయి. కొంతమంది ఆత్మలకు జ్ఞానామృతం కావాలి, కొంతమందికి శక్తి కావాలి, కొంతమందికి గుణాలు కావాలి. పిల్లలైన మీ దగ్గర సర్వ ఖజానాలు అఖండంగా ఉన్నాయి. మీరు ప్రతి ఆత్మ యొక్క కోరికను పూర్తి చేసేవారు. రోజురోజుకి సమయం యొక్క సమీపత సమీపంగా వస్తున్న కారణంగా ఇప్పుడు ఆత్మలు ఏదోక క్రొత్త తోడు కోసం వెతుకుతున్నారు. మీరు ఆ క్రొత్త తోడు ఇవ్వటానికి నిమిత్తం అయ్యారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలను చూసి సంతోషిస్తున్నారు. ఒకవైపు అవసరంగా ఉన్నారు మరియు రెండవవైపు ఉత్సాహ, ఉల్లాసాలతో ఉన్నారు. అవసర సమయంలో ఒక బిందువుకి కూడా గొప్పతనం ఉంటుంది. ఈ సమయంలో మీరిచ్చే బిందువుకి, సందేశానికి కూడా గొప్పతనం ఉంటుంది.


Created by Universal Document Converter

ఉంది కదా! అయితే ఎవరితో ప్రేమ ఉంటుందో వారిలా అవ్వటం అవ్వటంలో శ్రమ ఉండదు మరియు బాబా సమానంగా అవ్వవలసిందే అనే సంకల్పం ఉన్నప్పుడు కూడా కష్టమనిపించదు. సాధారణ జీవితం జీవించేవారు చాలా మంది ఉన్నారు. గొప్ప, గొప్ప కార్యక్రమాలు చేసేవారు చాలా మంది ఉన్నారు కానీ మీ వంటి కార్యం బ్రాహ్మణాత్మలైన మీరు తప్ప ఎవరూ చేయలేరు. కనుక ఈ స్మృతిదినోత్సవమున బాప్‌దాదా సమానంగా అవ్వటంలో సమీపంగా రండి. సమీపంగా రండి!రండి! అనే వరదానాన్ని ఇస్తున్నారు. సంకల్పం యొక్క, మాట యొక్క, కర్మ యొక్క, సంబంధ, సంపర్కాల యొక్క హద్దు యొక్క తీరాలన్నింటినీ వదిలేయండి. మీ మనస్సు అనే నావను ఈ హద్దు యొక్క తీరాల నుండి ముక్తులు చేయండి. ఇప్పటి నుండి జీవితంలో ఉంటూనే ముక్తులుగా అనగా జీవన్ముక్తి యొక్క అలౌకిక అనుభవాన్ని చాలా కాలం నుండి చేయండి. మంచిది. నలువైపుల ఉన్న పిల్లల నుండి చాలా ఉత్తరాలు వచ్చాయి మరియు మధువన నివాసీయులు క్రోధముక్తస్థితి యొక్క ఫలితం, సమాచారం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంది. ధైర్యం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ఇక ముందు కొరకు కూడా సదా ముక్తులుగా ఉండేటందుకు సహనశక్తి యొక్క కవచాన్ని ధరించి ఉండండి. అప్పుడు ఎవరు ఎంత ప్రయత్నం చేసినా మీరు రక్షణగా ఉంటారు.

**ఈవిధంగా ధృడసంకల్పధారులందరికీ, సదా స్మృతిస్వరూప ఆత్మలందరికీ, సదా సర్వ సమర్థతలను సమయానుసారంగా కార్యంలోకి తీసుకువచ్చే విశేషాత్మలకు, సదా సర్వాత్మల పట్ల దయాహృదయం కలిగి ఉండే ఆత్మలకు, సదా బాప్‌దాదా సమానంగా కావాలనే సంకల్పాన్ని సాకారరూపంలోకి తీసుకువచ్చేవారికి చాలా- చాలా-చాలా ప్రియమైన మరియు అతీతమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వర్తమాన సమయంలో మీ యొక్క దయాహృదయం మరియు దాత యొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి ....13-2-03

ఈరోజు వరదాత బాబా తన యొక్క జ్ఞానదాత,శక్తిదాత,గుణదాత, పరమాత్మ సందేశవాహకులైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు మాస్టర్ దాతగా అయ్యి ఆత్మలను బాబాకి సమీపంగా తీసుకువచ్చేటందుకు మనస్సుతో ప్రయత్నం చేస్తున్నారు. విశ్వంలో అనేకరకాలైన ఆత్మలు ఉన్నాయి. కొంతమంది ఆత్మలకు జ్ఞానామృతం కావాలి, కొంతమందికి శక్తి కావాలి, కొంతమందికి గుణాలు కావాలి. పిల్లలైన మీ దగ్గర సర్వ ఖజానాలు అఖండంగా ఉన్నాయి. మీరు ప్రతి ఆత్మ యొక్క కోరికను పూర్తి చేసేవారు. రోజురోజుకి సమయం యొక్క సమీపత సమీపంగా వస్తున్న కారణంగా ఇప్పుడు ఆత్మలు ఏదోక క్రొత్త తోడు కోసం వెతుకుతున్నారు. మీరు ఆ క్రొత్త తోడు ఇవ్వటానికి నిమిత్తం అయ్యారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలను చూసి సంతోషిస్తున్నారు. ఒకవైపు అవసరంగా ఉన్నారు మరియు రెండవవైపు ఉత్సాహ, ఉల్లాసాలతో ఉన్నారు. అవసర సమయంలో ఒక బిందువుకి కూడా గొప్పతనం ఉంటుంది. ఈ సమయంలో మీరిచ్చే బిందువుకి, సందేశానికి కూడా గొప్పతనం ఉంటుంది.


Created by Universal Document Converter

వర్తమాన సమయంలో మీ అందరి యొక్క దయాహృదయం మరియు దాత యొక్క స్వరూపం ప్రత్యక్షం అయ్యే సమయం. బ్రాహ్మణాతలైన మీ యొక్క అనాది స్వరూపంలో కూడా దాతస్థితి యొక్క సంస్కారం నిండి ఉంది అందువలనే కల్పవృక్షంలో మిమ్మల్ని వృక్షం యొక్క వ్రేళ్ళలో చూపించారు. ఎందుకంటే వ్రేళ్ళ ద్వారానే మొత్తం వృక్షానికి అన్నీ చేరతాయి. మీ యొక్క ఆది స్వరూపం దేవతాస్వరూపం. దేవత అంటేనే ఇచ్చేవారు అని అర్థం. మీ యొక్క మధ్యస్వరూపం పూజ్యనీయచిత్రం కనుక మధ్య సమయంలో కూడా పూజ్యరూపంలో మీరు వరదానం ఇచ్చేటువంటి, ఆశీర్వాదాలు ఇచ్చేటువంటి దాత రూపంలో ఉన్నారు కనుక మీ యొక్క విశేషస్వరూపమే దాతస్థితి యొక్క స్వరూపం. ఇప్పుడు కూడా పరమాత్మ సందేశవాహకులుగా అయ్యి విశ్వంలో బాబా ప్రత్యక్షత యొక్క సందేశం వ్యాపింపచేస్తున్నారు. కనుక ప్రతి ఒక బ్రాహ్మణపిల్లవాడు పరిశీలన చేసుకోండి - అనాది, ఆది దాతస్థితి యొక్క సంస్కారం ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యక్షంగా ఉందా? అని.

దాతస్థితి యొక్క సంస్కారం ఉన్న ఆత్మల యొక్క గుర్తు - వారు ఇస్తే మేము ఇస్తాము, వారు చేస్తే మేము చేస్తాము అనేది వారికి సంకల్పంలో కూడా ఉండదు. నిరంతరం తెరిచి ఉన్న బండారాగా ఉంటారు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల దాతస్థితి యొక్క సంస్కారాన్ని చూస్తున్నారు. ఏమి చూసి ఉంటారు? నెంబర్‌వారీగా అయితే ఉంటారు కదా! ఎప్పుడు కూడా ఫలానాది ఉంటే నేను కూడా చేస్తాను అనే సంకల్పం ఎప్పుడు చేయకండి. దాతస్థితి యొక్క సంస్కారం ఉన్నవారికి అన్ని వైపుల నుండి స్వతహాగానే సహయోగం లభిస్తుంది. కేవలం ఆత్మల ద్వారానే కాదు కానీ ప్రకృతి కూడా సమయానికి సహయోగి అవుతుంది. ఎవరైతే దాతగా అవుతారో ఆ పుణ్యానికి ఫలంగా ఆ ఆత్మకి సమయానికి సహయోగం మరియు సఫలత సహజంగా లభిస్తాయి. ఇది సూక్ష్మమైన లెక్క. అందువలనే సదా దాతస్థితి యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షరూపంలో ఉంచుకోండి. పుణ్యఖాతా ఒకటికి 10 రెట్లు ఫలం ఇస్తుంది. కనుక మొత్తం రోజంతటిలో నోట్ చేసుకోండి - సంకల్పం ద్వారా, వాణీ ద్వారా, సంబంధ, సంపర్కాల ద్వారా పుణ్యాత్మగా అయ్యి పుణ్యం యొక్క ఖాతా ఎంత జమ చేసుకున్నాను? అని. మనసాసేవ కూడా పుణ్యఖాతాను జమ చేస్తుంది. వాణీ ద్వారా బలహీన ఆత్మను సంతోషంలోకి తీసుకురావటం, అలజడిలో ఉన్నవారిని స్వస్థితిలోకి తీసుకురావటం, మనస్సు బలహీనంగా ఉన్న ఆత్మను మీ యొక్క వాణీ ద్వారా ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకురావటం, సంబంధ, సంపర్కాల ద్వారా ఆత్మకి మీ శ్రేష్టసాంగత్యం యొక్క రంగు అనుభవం చేయించటం ఈ విధి ద్వారా పుణ్యం యొక్క ఖాతాను జమ చేసుకోవచ్చు. ఈ జన్మలో ఎంత పుణ్యం జమ చేసుకున్నారంటే అర్ధకల్పం పుణ్యం యొక్క ఫలం తింటున్నారు మరియు అర్ధకల్పం మీ యొక్క జడచిత్రాలు వాయుమండలం ద్వారా పాపి ఆత్మలను పాపాల నుండి ముక్తి చేస్తున్నాయి. పతితపావని అవుతున్నారు. బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క జమ అయిన పుణ్యఖాతాను చూస్తున్నారు.

బాప్‌దాదా వర్తమాన సమయంలో పిల్లల, సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలను చూసి సంతోషిస్తున్నారు. చాలా మంది పిల్లలలో సేవ యొక్క ఉత్సాహం చాలా మంచిగా ఉంది. అందరు తమ, తమ వైపుల నుండి సేవ యొక్క ప్లాన్స్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు. దీని కొరకు బాప్‌దాదా మనస్సుతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిగా చేస్తున్నారు మరియు మంచిగా


Created by Universal Document Converter

చేస్తూ ఉంటారు. అన్నింటికంటే మంచి విషయం ఏమిటంటే - అందరి యొక్క సంకల్పం మరియు సమయం బిజీ అయిపోయింది. ప్రతి ఒక్కరికీ ఇదే లక్ష్యం ఉంది - నలువైపుల సేవ ద్వారా నిందలను పూర్తి చేయాలి అని. దాదీ 9 లక్షలు తయారుచేయాలి అంటున్నారు. ఒకవేళ 3-4 స్థానాల నుండి లక్ష-లక్ష మంది వచ్చినా ఏమౌతుంది! 6 లక్షల మంది అయితే ఉన్నారు ఇక 3 లక్షలు కావాలి కదా! దేశంలో మరియు విదేశంలో కూడా అందరు సందేశం ఇస్తున్నారు. ఉత్సాహం చాలా మంచిగా ఉంది అనే విషయం బాప్‌దాదా విన్నారు. అక్కడ కూడా మంచి ప్రోగ్రామ్స్ తయారుచేస్తున్నారు కదా! ప్రతి స్థానంలో ఎవరి విధి వారికి ఉంటుంది కానీ సేవ యొక్క ఉత్సాహం అందరిలో ఉంది. 3 లక్షలు పెంచడం అనేది ఏమైనా పెద్ద విషయమా! పెద్ద విషయమా? మొదటి నెంబర్‌లో గుజరాత్ వారు కత్తి ఎత్తారు. మంచిగా చేసారు. గుజరాత్‌కి ఎన్ని సేవాకేంద్రాలు ఉన్నాయి? (200 సేవాకేంద్రాలు మరియు 1000 ఉప సేవాకేంద్రాలు ఉన్నాయి) ఒకొక్క సేవాకేంద్రం నుండి 10-10 మంది వచ్చినా ఎంతమంది అవుతారు? అదేవిధంగా ఢిల్లీ, బొంబాయి,మద్రాస్ అందరు ఉన్నారు. కలకత్తా, హైదరాబాద్, విదేశం వారు అందరు ఉన్నారు. మరి 3 లక్షల మందిని తయారుచేయటం పెద్ద విషయమా! పెద్ద విషయమా? టీచర్స్ చెప్పండి! 9 లక్షల మంది అయిపోతారు కదా! దీనిలో చేతులు ఊపటంలేదు. పాండవులు చేతులు ఊపుతున్నారు. బ్రాహ్మణుల యొక్క ధృఢసంకల్పానికి చాలా శక్తి ఉంటుంది. ఒకవేళ బ్రాహ్మణులు ధృడసంకల్పం చేస్తే జరగనిది ఏది? కేవలం యోగం యొక్క జ్వాలారూపాన్ని తయారుచేసుకోండి. అన్నీ అయిపోతాయి. యోగాన్ని జ్వాలారూపంగా చేసుకుంటే ఆ జ్వాల వెనుక ఆత్మలు స్వతహాగానే వచ్చేస్తారు ఎందుకంటే జ్వాల (వెలుగు) లభించడం ద్వారా వారికి మార్గం కనిపిస్తుంది. ఇప్పుడు యోగం అయితే చేస్తున్నారు కానీ యోగం యొక్క జ్వాలారూపం ఉండాలి. సేవ యొక్క ఉత్సాహ,ఉల్లాసాలు మంచిగా పెంచుకుంటున్నారు కానీ యోగంలో జ్వాలారూపంపై ఇప్పుడు అండర్‌లైన్ (ధ్యాస) చేసుకోవాలి. మీ యొక్క దృష్టిలో ఏదోక అనుభూతి చేయించే మెరుపు రావాలి.

బాప్‌దాదాకి విదేశం వారు చేసిన సమయం యొక్క పిలుపు అనే విధి మంచిగా అనిపించింది. చిన్న సంఘటనను సమీపంగా తీసుకువచ్చారు. ఇలా ప్రతి జోన్, ప్రతి సేవాకేంద్రం వారు వేర్వేరుగా సేవ అయితే చేస్తున్నారు కానీ అన్ని వర్గాల యొక్క సంఘటన తయారుచేయండి. బాప్‌దాదా చెప్పారు - సేవ చాలా వరకు వ్యాపించింది కానీ ఇలా వ్యాపించిన సేవ ద్వారా బాబాకి సమీపంగా వచ్చే యోగ్యఆత్మల యొక్క సంఘటనను తయారుచేయండి. ప్రతి సమయం ఆ సంఘటనలోని వారిని సమీపంగా తీసుకువస్తూ ఉండండి మరియు వారిచే సేవ చేయించి వారి యొక్క ఉల్లాసాన్ని పెంచండి. బాప్‌దాదా చూస్తున్నారు ఓ- ఇప్పుడు అటువంటి ఆత్మలు ఉన్నారు కానీ అటువంటి శక్తిశాలి పాలన సంఘటిత రూపంలో లభించటంలేదు. వేర్వేరుగా శక్తిననుసరించి పాలన లభిస్తుంది. కానీ సంఘటనలో ఒకరిని చూసి ఒకరికి ఉత్సాహం వస్తుంది. వారు ఇది చేస్తున్నారు కనుక నేను కూడా చేస్తాను, నేను కూడా చేయగలను అనే ఉత్సాహం వస్తుంది. ఇప్పుడు బాప్‌దాదా సేవ యొక్క ప్రత్యక్షత సంఘటిత రూపంలో చూడాలనుకుంటున్నారు. శ్రమ బాగా చేస్తున్నారు, ప్రతి ఒక్కరు తమ వర్గం యొక్క, తమ స్థానం యొక్క, సేవాకేంద్రం యొక్క సేవ చేస్తున్నారు దీనికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు కొందరిని బాబాకి ఎదురుగా

Created by Universal Document Converter

తీసుకురండి. కుటుంబంలో ఉండేవారి యొక్క ఉత్సాహం కూడా బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది. మరియు డబల్ విదేశీయులు కూడా డబల్ కార్యంలో ఉంటూ సేవలో మరియు స్వ పురుషార్థంలో ఉంటున్నారు. ఇది చూసి కూడా బాప్‌దాదా సంతోషిస్తున్నారు. విదేశంలో బ్రాహ్మణాత్మలు వర్తమాన వాయుమండలాన్ని చూసి భయపడటం లేదు కదా? రేపు ఏమౌతుంది, రేపు ఏమౌతుంది.... అని ఆలోచించటం లేదు కదా? రేపు మంచిగా అవుతుంది. ఇప్పుడు మంచిదే మరియు మంచే జరగనున్నది. ఎంతగా ప్రపంచంలో అలజడి జరుగుతుందో అంతగా బ్రాహ్మణస్థితి అచంచలంగా అవుతుంది. ఇలా ఉందా? డబల్‌విదేశీయులు అలజడిలో ఉన్నారా లేదా అచంచలంగా ఉన్నారా? అచంచలంగా ఉన్నారా? అలజడి లేదు కదా! ఎవరైతే అచంచలంగా ఉన్నాము అంటారో వారు చేతులెత్తండి! అచంచలంగా ఉన్నారు సరే రేపు ఏదైనా జరిగితే? అప్పుడు కూడా అచంచలంగా ఉంటారు కదా! ఏమౌతుంది, ఏమీ అవ్వదు. బ్రాహ్మణాత్మలైన మీపై పరమాత్మ యొక్క ఛత్రఛాయ ఉంది. ఏవిధంగా అయితే వాటర్‌ప్రూఫ్ అంటే ఎంత నీరు వచ్చినా కానీ వాటర్‌ప్రూఫ్ ద్వారా వాటర్‌ప్రూఫ్‌గా అయిపోతారో అదేవిధంగా ఎంత అలజడి వచ్చినా కానీ బ్రాహ్మణాత్మలు పరమాత్మ ఛత్రఛాయలో సదా రక్షణగా ఉంటారు. నిశ్చింతాచక్రవర్తులు కదా! ఏమౌతుంది అని కొద్దికొద్దిగా చింత ఉందా? లేదు కదా? నిశ్చింతగా ఉన్నారు కదా! స్వరాజ్యాధికారి అయ్యి నిశ్చింతాచ్రకవర్తులుగా అయ్యి, అచంచల, అఢోల్ (స్థిరమైన) సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. సీట్ నుండి క్రిందికి దిగకండి. సీట్‌పై సెట్ అవ్వకపోతే అప్‌సెట్ అవుతారు. సీట్‌పై సెట్ అయినవారు కలలో కూడా అప్‌సెట్ అవ్వరు. మాతలు ఏమని భావిస్తున్నారు? సీట్‌పై సెట్ అవ్వటం, కూర్చోవటం వస్తుందా? అలజడి అవ్వటం లేదు కదా? బాప్‌దాదాతో కంబైండ్‌గా ఉన్నారు, సర్వశక్తివాన్ మీ యొక్క కంబైండ్ స్వరూపంగా ఉంటే ఇక మీకు భయం ఏమిటి! ఒంటరిగా భావిస్తే అలజడిలోకి వస్తారు. కంబైండ్‌గా ఉంటే ఎంత అలజడి వచ్చినా కానీ మీరు అచంచలంగా ఉంటారు. మాతలు మంచిగా ఉన్నారా? కంబైండ్‌గా ఉన్నారు కదా? ఒంటరిగా లేరు కదా? మీరు సీట్‌పై సెట్ అయ్యి ఉంటే బాబా యొక్క బాధ్యత ఉంటుంది. అప్‌సెట్ అయితే మీదే బాధ్యత. ఆత్మలకు సందేశం ద్వారా బిందువు ఇస్తూ దాత స్వరూపంలో స్థితులై ఉంటే దాతస్థితికి పుణ్యఫలంగా శక్తి లభిస్తుంది. నడుస్తూ, తిరుగుతూ మిమ్మల్ని మీరు చేయించే ఆత్మగా మరియు ఈ కర్మేంద్రియాలు చేసేటువంటి కర్మచారులుగా భావించి ఆత్మస్మృతి యొక్క అనుభవం సదా ప్రత్యక్షరూపంలో ఉండాలి. నేను ఆత్మనే అనుకోవటం కాదు. ప్రత్యక్షంగా ఉండాలి. గుప్తరూపంలో ఉంటుంది కానీ ప్రత్యక్షరూపంలో ఉండటం ద్వారా ఆ నషా, సంతోషం మరియు అదుపులోఉంచుకునే శక్తి ఉంటుంది. మజా కూడా వస్తుంది. ఎందుకు! సాక్షి అయ్యి కర్మ చేస్తున్నారు కనుక చేయించేవాడిగా అయ్యి కర్మ చేస్తున్నానా? అని మాటిమాటికి పరిశీలన చేసుకోండి. ఏవిధంగా అయితే రాజు తన కర్మచారులను తన అదుపులో ఉంచుకుంటారో అదేవిధంగా చేయించే ఆత్మ యొక్క స్మృతి ఉండటం ద్వారా సర్వ కర్మేంద్రియాలు అదుపులో ఉంటాయి. మాయ యొక్క అదుపులో ఉండవు. మీ అదుపులో ఉంటాయి. మాయ చూస్తూ ఉంటుంది చేయించే ఆత్మ బలహీనంగా అయిపోతే ఇక అది అదుపుచేయటం మొదలు పెడుతుంది. అప్పుడప్పుడు సంకల్పశక్తి, అప్పుడప్పుడు నోటి యొక్క వాచాశక్తి మాయ యొక్క ఆర్డర్‌లో నడిచేస్తూ ఉంటాయి.అందువలనే ప్రతి కర్మేంద్రియాన్ని మీ ఆజ్ఞ ప్రకారం నడిపించండి. అనుకోవటం


Created by Universal Document Converter

లేదు కానీ అయిపోతుంది ఇలా చెప్పకూడదు. ఏది అనుకుంటే అదే జరుగుతుంది ఇలా ఇప్పటి నుండి రాజ్యాధికారిగా అయ్యే సంస్కారం నింపుకుంటేనే అక్కడ రాజ్యాధికారిగా కాగలరు. స్వరాజ్యాధికారి సీట్ నుండి ఎప్పుడూ క్రిందికి రాకండి.

ఒకవేళ కర్మేంద్రియాలు కనుక మీ ఆర్డర్‌లో ఉంటే ప్రతి శక్తి కూడా మీ అర్డర్‌లో ఉంటుంది. ఏ సమయంలో ఏ శక్తి కావాలో ఆ శక్తి ఆ సమయంలో హాజరైపోతుంది. మీరు సహనశక్తిని ఆహ్వానం చేస్తే పని అయిపోయిన తర్వాత వచ్చేలా ఉండదు. ప్రతి శక్తి మీరు ఆర్డర్ చేయగానే ప్రత్యక్షం అవుతుంది. ఎందుకంటే ఈ ప్రతి శక్తి పరమాత్మ ఇచ్చిన కానుక. పరమాత్మ కానుక మీదిగా అయిపోతుంది. సొంత వస్తువుని ఎలా అయినా, ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు అదేవిధంగా ఈ సర్వశక్తులు మీ ఆర్డర్‌లో ఉంటాయి. సర్వ కర్మేంద్రియాలు మీ ఆర్డర్‌లో ఉంటాయి వారినే స్వరాజ్యాధికారి, మాస్టర్ సర్వశక్తివాన్ అని అంటారు. పాండవులు ఈవిధంగా ఉన్నారా? మాస్టర్ సర్వశక్తివంతులు మరియు స్వరాజ్యాధికారులు నోటి నుండి అలా వచ్చేసింది అని అనకూడదు. అలా వచ్చేసింది అంటే ఎవరు ఆర్డర్ ఇచ్చారు! చూడాలను కోలేదు కానీ చూసాను, చేయాలనుకోలేదు కానీ చేసాను అంటున్నారు ఇది ఎవరి ఆర్డర్ ప్రకారం జరుగుతుంది? ఇటువంటి వారిని ఆధీనులు అని అంటారా లేదా అధికారులు అని అంటారా? కనుక అధికారులుగా అవ్వండి, ఆధీనులుగా కాదు. అందరు బాబా దగ్గరికి చేరుకున్నారు. ఈ సంఘటన కూడా ఎంత ప్రియంగా అనిపిస్తుంది! బాబాకి కూడా పిల్లల యొక్క సంఘటన మంచిగా అనిపిస్తుంది. మీ పరివారాన్ని చూసుకునే అవకాశం లభిస్తుంది. మీ యొక్క ఇంత పెద్ద పరివారాన్ని చూసాము అని చెప్పవచ్చు. మధువనంలో అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయి కదా! నీరు లభించిందా? నీరు లభిస్తుంది కదా! ఆహారం, నిద్ర, మిలనం అన్నీ లభిస్తున్నాయి కదా! బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పుడు మధువనంలో ఎలా అయితే అందరు చాలా,చాలా సంతోషంగా ఉన్నారో అదేవిధంగా సదా సంతోషంగా ఉండాలి. ఆత్మిక గులాబీలు. చూడండి, నలువైపుల చూడండి, వికసించిన గులాబీలుగా ఉన్నారు, వాడిపోయినవి కాదు. వికసించిన గులాబీలు. ఇలా సదా అదృష్టవంతులుగా, సంతోషవంతమైన ముఖంతో ఉండాలి. ఎవరైనా మీ ముఖం చూడగానే మీకు ఏమి లభించింది ఇంత సంతోషంగా ఉన్నారు అని అడగాలి. ప్రతి ఒక్కరి ముఖం బాబా యొక్క పరిచయం ఇవ్వాలి. ఎలా అయితే చిత్రాలు పరిచయం ఇస్తున్నాయో అదేవిధంగా మీ ముఖం ద్వారా బాబా లభించారు అనే పరిచయం ఇవ్వాలి. మంచిది. అందరు మంచిగా ఉన్నారు కదా? విదేశం వారు కూడా వచ్చారు. ఇక్కడ కూడా మంచిగా అనిపిస్తుంది కదా? (మోహిని అక్కయ్య న్యూయార్క్ నుండి వచ్చారు) అలజడి వినటం నుండి రక్షించుకున్నారు కదా! అందరు కలిసి వచ్చారు. చాలా మంచిగా చేసారు. డబల్ విదేశీయులకు డబల్‌నషా ఉంది కదా! మనస్సుతో నషాలో చెప్పండి, మేము డబల్ విదేశీయులం అంటే డబల్ నషాతో ఉన్నాము, స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారిగా అవుతాము అనే డబల్‌నషా ఉంది కదా! ఒకవేళ ఏ గ్రూప్‌లో అయినా డబల్ విదేశీయులు లేకపోతే మంచిగా అనిపించదు. బాబా విశ్వానికి తండ్రి కనుక విశ్వంలో అందరు కావాలి. మాతలు లేకపోతే కూడా వెలుగు ఉండదు. పాండవులు లేకపోతే కూడా వెలుగు తక్కువైపోతుంది. చూడండి, ఏ సేవాకేంద్రంలో అయినా పాండవులు లేకుండా మాతలే ఉంటే బావుంటుందా! మరియు కేవలం పాండవులే ఉండి మాతలు లేకపోయినా


Created by Universal Document Converter

సేవాకేంద్రం అందంగా ఉండదు. ఇద్దరూ ఉండాలి. పిల్లలు కూడా ఉండాలి. మా గురించి ఎందుకు చెప్పటంలేదు అని పిల్లలు అంటారు కనుక పిల్లలు కూడా ఉంటే వెలుగుగా ఉంటుంది.

**నలువైపుల ఉన్నటువంటి సర్వ స్వరాజ్యాధికారులకు, సదా సాక్షి స్థితి యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండే అచంచల, అఢోల్ ఆత్మలకు, సదా దాతస్థితి యొక్క స్మృతి ద్వారా సర్వులకు జ్ఞానం, శక్తి, గుణాలు ఇచ్చేటువంటి దయాహృదయ ఆత్మలకు, సదా మీ ముఖం ద్వారా బాబా యొక్క చిత్రాన్ని చూపించే శ్రేష్ఠాత్మలకు, సదా సంతోషంగా ఉండే ఆత్మికగులాబీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సేవతో పాటు వెనువెంట ఇప్పుడు సంపన్నంగా అయ్యే ప్లాన్ తయారుచేయండి కర్మాతీతంగా అయ్యే సంలగ్నత పెట్టుకోండి.....28-2-03

ఈరోజు శివతండ్రి సాలిగ్రామాలైన తన పిల్లలతో తన యొక్క మరియు పిల్లల అవతరణ యొక్క జయంతిని జరుపుకోవడానికి వచ్చారు. ఈ అవతరణ యొక్క జయంతి ఎంత అద్భుతమైనది! నలువైపుల నుండి పిల్లలందరూ పరుగు పరుగున వచ్చారు. తండ్రి యొక్క జయంతి మరియు తమ యొక్క జయంతిని జరుపుకునేటందుకు వచ్చారు. తండ్రి మరియు పిల్లల యొక్క అవతరణ రోజు ఒక్కటే. తండ్రి మరియు పిల్లలు ఒకే రోజు జన్మించారు ఇదే అద్భుతం. అయితే ఈరోజు సాలిగ్రామ పిల్లలైన మీరందరూ తండ్రికి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చారా లేదా తండ్రి నుండి శుభాకాంక్షలు తీసుకోవడానికి వచ్చారా? ఇవ్వటానికి వచ్చారు, తీసుకోవడానికి కూడా వచ్చారు. పిల్లలు మరియు తండ్రి పరస్పరంలో చాలా-చాలా-చాలా స్నేహం ఉంది. అందువలనే జన్మ కూడా వెనువెంట తీసుకున్నారు మరియు మొత్తం అన్ని జన్మలలో కంబైండ్‌గా కలిసే ఉంటారు. ఇంత ప్రేమను ఎక్కడైనా చూసారా? విశ్వపరివర్తన అనే కర్తవ్యంలో కూడా తండ్రి మరియు పిల్లలు ఇద్దరిదీ ఒకటే. ప్రతిజ్ఞ ఏమిటి పరంధామం మరియు స్వీట్‌హోమ్‌లో కూడా వెంట నడుస్తాము అనా లేదా వెనుక నడుస్తాము అనా? వెనువెంటే నడవాలి కదా! మీది మరియు బాబాది ఇంత గొప్పస్నేహం. తండ్రి ఒంటరిగా ఏమీ చేయలేరు మరియు పిల్లలు ఒంటరిగా ఏమీ చేయలేరు. చేయగలరా? బాబా లేకుండా ఏమైనా చేయగలరా? అలాగే బాబా కూడా ఏమీ చేయలేరు. అందువలనే బ్రాహ్మణులైన మిమ్మల్ని రచించేటందుకు బ్రహ్మాబాబాని ఆధారంగా తీసుకున్నారు. బ్రాహ్మణులు లేకుండా బాబా కూడా ఏమీ చేయలేరు. అందువలన ఈ అలౌకిక అవతరణ రోజున బాబా పిల్లలకి మరియు పిల్లలు బాబాకి పదమాపదాల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరు బాబాకి ఇస్తున్నారు మరియు బాబా మీకు ఇస్తున్నారు. అమృతవేళ నుండి ఇంకా అంతకంటే ముందు నుండి పిల్లల యొక్క శుభాకాంక్షలు, కార్డులు, ఉత్తరాలు, మనస్సు యొక్క మధురాతి మధురమైన పాటలు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి మరియు ఇప్పుడు కూడా బాప్‌దాదా చూస్తున్నారు నలువైపుల ఉన్న దేశ విదేశాలలో పిల్లలు సూక్ష్మంగా బాప్‌దాదాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. చేరుకుంటున్నాయి. పిల్లల దగ్గరికి మాట చేరుకుంటుంది కానీ పిల్లల

Created by Universal Document Converter

సేవాకేంద్రం అందంగా ఉండదు. ఇద్దరూ ఉండాలి. పిల్లలు కూడా ఉండాలి. మా గురించి ఎందుకు చెప్పటంలేదు అని పిల్లలు అంటారు కనుక పిల్లలు కూడా ఉంటే వెలుగుగా ఉంటుంది.

**నలువైపుల ఉన్నటువంటి సర్వ స్వరాజ్యాధికారులకు, సదా సాక్షి స్థితి యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండే అచంచల, అఢోల్ ఆత్మలకు, సదా దాతస్థితి యొక్క స్మృతి ద్వారా సర్వులకు జ్ఞానం, శక్తి, గుణాలు ఇచ్చేటువంటి దయాహృదయ ఆత్మలకు, సదా మీ ముఖం ద్వారా బాబా యొక్క చిత్రాన్ని చూపించే శ్రేష్ఠాత్మలకు, సదా సంతోషంగా ఉండే ఆత్మికగులాబీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సేవతో పాటు వెనువెంట ఇప్పుడు సంపన్నంగా అయ్యే ప్లాన్ తయారుచేయండి కర్మాతీతంగా అయ్యే సంలగ్నత పెట్టుకోండి.....28-2-03

ఈరోజు శివతండ్రి సాలిగ్రామాలైన తన పిల్లలతో తన యొక్క మరియు పిల్లల అవతరణ యొక్క జయంతిని జరుపుకోవడానికి వచ్చారు. ఈ అవతరణ యొక్క జయంతి ఎంత అద్భుతమైనది! నలువైపుల నుండి పిల్లలందరూ పరుగు పరుగున వచ్చారు. తండ్రి యొక్క జయంతి మరియు తమ యొక్క జయంతిని జరుపుకునేటందుకు వచ్చారు. తండ్రి మరియు పిల్లల యొక్క అవతరణ రోజు ఒక్కటే. తండ్రి మరియు పిల్లలు ఒకే రోజు జన్మించారు ఇదే అద్భుతం. అయితే ఈరోజు సాలిగ్రామ పిల్లలైన మీరందరూ తండ్రికి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చారా లేదా తండ్రి నుండి శుభాకాంక్షలు తీసుకోవడానికి వచ్చారా? ఇవ్వటానికి వచ్చారు, తీసుకోవడానికి కూడా వచ్చారు. పిల్లలు మరియు తండ్రి పరస్పరంలో చాలా-చాలా-చాలా స్నేహం ఉంది. అందువలనే జన్మ కూడా వెనువెంట తీసుకున్నారు మరియు మొత్తం అన్ని జన్మలలో కంబైండ్‌గా కలిసే ఉంటారు. ఇంత ప్రేమను ఎక్కడైనా చూసారా? విశ్వపరివర్తన అనే కర్తవ్యంలో కూడా తండ్రి మరియు పిల్లలు ఇద్దరిదీ ఒకటే. ప్రతిజ్ఞ ఏమిటి పరంధామం మరియు స్వీట్‌హోమ్‌లో కూడా వెంట నడుస్తాము అనా లేదా వెనుక నడుస్తాము అనా? వెనువెంటే నడవాలి కదా! మీది మరియు బాబాది ఇంత గొప్పస్నేహం. తండ్రి ఒంటరిగా ఏమీ చేయలేరు మరియు పిల్లలు ఒంటరిగా ఏమీ చేయలేరు. చేయగలరా? బాబా లేకుండా ఏమైనా చేయగలరా? అలాగే బాబా కూడా ఏమీ చేయలేరు. అందువలనే బ్రాహ్మణులైన మిమ్మల్ని రచించేటందుకు బ్రహ్మాబాబాని ఆధారంగా తీసుకున్నారు. బ్రాహ్మణులు లేకుండా బాబా కూడా ఏమీ చేయలేరు. అందువలన ఈ అలౌకిక అవతరణ రోజున బాబా పిల్లలకి మరియు పిల్లలు బాబాకి పదమాపదాల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరు బాబాకి ఇస్తున్నారు మరియు బాబా మీకు ఇస్తున్నారు. అమృతవేళ నుండి ఇంకా అంతకంటే ముందు నుండి పిల్లల యొక్క శుభాకాంక్షలు, కార్డులు, ఉత్తరాలు, మనస్సు యొక్క మధురాతి మధురమైన పాటలు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి మరియు ఇప్పుడు కూడా బాప్‌దాదా చూస్తున్నారు నలువైపుల ఉన్న దేశ విదేశాలలో పిల్లలు సూక్ష్మంగా బాప్‌దాదాకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. చేరుకుంటున్నాయి. పిల్లల దగ్గరికి మాట చేరుకుంటుంది కానీ పిల్లల


Created by Universal Document Converter

మనస్సు యొక్క మాట బాబాకి చేరుకుంటూ ఉంటుంది. నలువైపుల ఉన్న పిల్లలందరు సంతోషంతో నాట్యం చేస్తున్నారు. ఓహో బాబా ఓహో! అంటూ పాడుకుంటున్నారు. మేము సాలిగ్రామ ఆత్మలం ఓహో! ఓహో! అని పాటలు పాడుకుంటున్నారు. ఈనాటి జన్మదినోత్సవానికి స్మృతిచిహ్నంగా ద్వాపరయుగం నుండి ఇప్పటి వరకు భక్తులు జరుపుకుంటూనే ఉన్నారు. భావనలో భక్తులు కూడా తక్కువైన వారు కాదు. కానీ వారు భక్తులు, పిల్లలు కాదు. వారు ప్రతి సంవత్సరం జరుపుకుంటారు కానీ మీరు మొత్తం కల్పంలో ఒకేసారి అవతరణ యొక్క మహత్వాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం వారు వ్రతం చేస్తారు మరియు వ్రతం తీసుకుంటారు కూడా. మీరయితే ఒకేసారి వ్రతం తీసేసుకుంటున్నారు. మిమ్మల్నే వారు కాపీ చేసారు కానీ మీ మహత్వం మరియు వారి స్మృతిచిహ్నం యొక్క మహత్వంలో కూడా తేడా ఉంది. వారు కూడా పవిత్రత యొక్క వ్రతం తీసుకుంటారు కానీ ప్రతి సంవత్సరం ఒక్క రోజు కొరకే వ్రతం తీసుకుంటారు కానీ మీరందరు కూడా జన్మ తీసుకుంటూనే ఒకేసారి పవిత్రత యొక్క వ్రతం తీసుకున్నారు కదా! తీసుకున్నారా లేదా ఇప్పుడు తీసుకోవాలా? తీసేసుకున్నారు. మీరు ఒకేసారి తీసేసుకున్నారు వారు ప్రతి సంవత్సరం తీసుకుంటారు. అందరూ తీసుకున్నారా? కేవలం బ్రహ్మచర్యమే కాదు, సంపూర్ణ పవిత్రత యొక్క వ్రతం తీసుకున్నారు. పాండవులు సంపూర్ణ పవిత్రత యొక్క వ్రతం తీసుకున్నారా? లేదా కేవలం బ్రహ్మచర్యంలోనే సరిగా ఉన్నారా? బ్రహ్మచర్యం అనేది పునాది కానీ కేవలం బ్రహ్మచర్యమే కాదు కానీ వెనువెంట ఇంకా నాలుగు ఉన్నాయి. ఆ నాల్గింటి కొరకు కూడా వ్రతం తీసుకున్నారా లేదా ఒకదాని కోసమే తీసుకున్నారా? పరిశీలించుకోండి. క్రోధం ఉండవచ్చు అని బాప్‌దాదా శెలవు ఇచ్చారా? లేదా? కొద్ది కొద్దిగా క్రోధం అయితే చేయాల్సి వస్తుంది కదా? అవసరం లేదా? పాండవులు చెప్పండి, క్రోధం అవసరం లేదా? చేయాల్సివస్తుంది, సరే, బాబా చూసారు - క్రోధం మరియు సహయోగులన్నింటినీ అంటే మహాభూతాలను త్యాగం చేసారు కానీ ఎలాగైతే మాతలకు మరియు ప్రవృతిలో ఉండేవారికి పెద్ద పిల్లలతో అంతగా ప్రేమ ఉండదు, మోహం ఉండదు కానీ మనవలు, మునిమనవలతో చాలా ప్రేమ ఉంటుంది. చిన్న, చిన్న పిల్లలు చాలా ప్రియంగా అనిపిస్తారు. అలాగే బాప్‌దాదా కూడా చూసారు, పిల్లలకి కూడా పంచవికారాలనే మహాభూతాల యొక్క మహారూపాలతో ప్రేమ తగ్గిపోయింది కానీ ఈ వికారాల యొక్క పుత్రులు అనగా చిన్న,చిన్న అంశమాత్రంగా, వంశమాత్రంగా ఉన్న వాటితో ఇప్పటికీ కూడా కొద్ది కొద్దిగా ప్రేమ ఉంది. ఉందా ప్రేమ? అప్పుడప్పుడు ప్రేమ కలుగుతుంది కదా! అలా అయిపోతుందా? మాతలు చెప్పండి! డబల్ విదేశీయులూ క్రోధం రావటంలేదా? కొందరు చాలా పెద్ద పెద్ద చతురతతో కూడిన మాటలు అంటున్నారు. ఏమంటున్నారో చెప్పనా? చెప్పానంటే మరి ఈరోజు వాటిని వదిలేయాల్సి ఉంటుంది. తయారేనా? వదిలేస్తారా? తయారేనా? లేక ఫైల్‌లో కాగితం పెడతారు అంతేనా? ప్రతి సంవత్సరం ప్రతిజ్ఞ చేస్తూ ఉంటారు కదా! ప్రతిజ్ఞల ఫైల్ బాప్‌దాదా దగ్గర చాలా చాలా పెద్దవి అయిపోయాయి. అలాగే ఇప్పుడు కూడా ఈ ప్రతిజ్ఞ యొక్క పేపరుని ఫైల్‌లో పెట్టమంటారా? కాదు కదా! ఫైనల్ చేస్తారా లేక ఫైల్ చేస్తారా? ఏం చేస్తారో చెప్పండి, టీచర్స్? ఫైనలేనా? ఫైనలేనా? చేతులెత్తండి! మామూలుగా ప్రతిజ్ఞ చేయకండి. తిరిగి బాప్‌దాదా కొద్ది కొద్దిగా రూపాన్ని ధారణ చేస్తారు సరేనా? డబల్ విదేశీయులు ఫైనల్ చేస్తారా? ఫైనలేనా? ఫైనల్ చేసేవారు చేతులెత్తండి! టి.విలో చూపించండి. చేతులు పెద్దగా


Created by Universal Document Converter

ఎత్తండి! చిన్నగా కాదు. త్రేతాయుగీలుగా కాదు. మంచిది, సరే. వినండి. తండ్రి మరియు పిల్లల మాటలు ఎలా ఉంటాయి? బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు. ఎందుకు క్రోధంలోకి వచ్చారు అని బాబా అంటారు. నేను కోప్పడలేదు కానీ కోపం తెప్పించారు అని పిల్లలంటారు. నేను తెచ్చుకోలేదు, తెప్పించారు అంటారు. బాబా ఏమంటారు? ఇంకా ఏమంటున్నారంటే ఒకవేళ మీరు ఉండి ఉంటే మీకు కూడా వచ్చేది అని. మధురాతి మధురమైన మాటలు అంటూ ఉంటారు కదా! నిరాకారి నుండి సాకార తనువుని తీసుకుని చూడు అంటారు. ఇప్పుడు చెప్పండి. ఇటువంటి మధురమైన పిల్లలని బాబా ఏమంటారు? అయినా కానీ బాబా దయా హృదయులుగానే అవ్వవలసి ఉంటుంది. సరే మంచిది ఇప్పుడు క్షమిస్తున్నాను కానీ ఇక ముందు మరలా అలా చేయకూడదు అంటున్నారు. కానీ జవాబులు చాలా మంచిమంచిగా చెప్తున్నారు.కనుక పవిత్రత అనేది బ్రాహ్మణులకు అన్నింటికంటే గొప్ప అలంకరణ. అందువలనే మీ చిత్రాలను ఎంతగా అలంకరిస్తారో! పవిత్రత యొక్క అలంకరణకి స్మృతిచిహ్నమే ఈ అలంకరణ. పవిత్రత అంటే సంపూర్ణ పవిత్రత. పైపై పవిత్రత కాదు. సంపూర్ణ పవిత్రత అనేది బ్రాహ్మణజీవితం యొక్క చాలా గొప్ప ఆస్తి, రీవి, వ్యక్తిత్వం. అందులనే భక్తులు కూడా ఒక రోజు కొరకు పవిత్రత యొక్క వ్రతం పెట్టుకుంటారు. ఈరకంగా మిమ్మల్నే కాపీ చేసారు. రెండవది, ఆహారపానీయాల యొక్క వ్రతం పెట్టుకుంటారు. ఆహారపానీయాల యొక్క వ్రతం కూడా తప్పక పాటిస్తారు. ఎందుకు? బ్రాహ్మణులైన మీరు ఆహారపానీయాల యొక్క వ్రతం పక్కాగా తీసుకున్నారు కదా! మధువనానికి రావాలంటే అహారపానీయాల యొక్క శుద్ధత ఉందా? అని అందరిచే ఫారం నింపిస్తారు కదా! అయితే ఆహార పానీయాల యొక్క వ్రతం పక్కాగా ఉంది కదా? పక్కాయేనా? అప్పుడప్పుడు కొద్ది కొద్దిగా కచ్చాగా అవుతుందా? డబల్ విదేశీయులకైతే డబల్ పక్కాగా ఉండి ఉంటుంది. డబల్ పక్కాయేనా? డబల్ విదేశీయులకు పక్కయేనా? డబల్ పక్కాయేనా? ఎప్పుడైనా అలసిపోయినప్పుడు ఈరోజు కొద్దిగా తినేద్దాం అని అంటున్నారా? కొద్దిగా డీలా చేసుకుంటున్నారా? లేదు కదా! తినటం మరియు త్రాగటంలో పక్కాగా ఉన్నారా? అందువలనే భక్తులు కూడా ఆహారపానీయాల యొక్క వ్రతం పెట్టుకుంటున్నారు. మూడవది - జాగరణ చేస్తారు. రాత్రంతా మేల్కొని ఉంటారు. బ్రాహ్మణులైన మీరు కూడా అజ్ఞాననిద్ర నుండి మేల్కొనే వ్రతం తీసుకుంటున్నారు. మధ్యమధ్యలో అజ్ఞాననిద్ర రావటంలేదు కదా! భక్తులు మిమ్మల్ని కాపీ చేస్తున్నారు. మీరు పక్కా అయితేనే కదా కాపీ చేస్తారు. ఎప్పుడూ కూడా అజ్ఞాననిద్ర అనగా బలహీనత యొక్క, సోమరితనం యొక్క లేదా నిర్లక్ష్యం యొక్క నిద్ర రాకూడదు. కొద్దికొద్దిగా కునికిపాట్లు వచ్చినా కానీ పర్వాలేదా? కునికిపాట్లు పడుతున్నారా? అమృతవేళ కొందరు కునికిపాట్లు పడుతూ ఉంటారు. కానీ ఆలోచించండి, భక్తులు మా యొక్క స్మృతిచిహ్నంగా ఏమేమి కాపీ చేస్తున్నారు అని. వారు ఏది ఏమైనా కానీ వ్రతాన్ని వదలరు. వారే ఇంత పక్కాగా ఉంటున్నారు. ఈరోజు భక్తులు ఆహారపానీయాల యొక్క వ్రతం పెట్టుకుంటారు కానీ మీరేమి చేస్తారు? పిక్నిక్ చేసుకుంటారా? వారు వ్రతం పెట్టుకుంటారు మీరు పిక్నిక్ చేసుకుంటారు, కేక్ కట్ చేసుకుంటారు, పిక్నిక్ ఎందుకు చేసుకుంటారంటే మీరు జన్మతోనే వ్రతం తీసేసుకున్నారు అందువలనే ఈరోజు పిక్నిక్ చేసుకుంటారు. బాప్‌దాదా ఇప్పుడు పిల్లల నుండి ఏమి కోరుకుంటున్నారు? తెలిసే ఉంటుంది. సంకల్పాలు చాలా మంచిగా చేస్తున్నారు, అది విని బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. సంకల్పం


Created by Universal Document Converter

చేస్తున్నారు కానీ తర్వాత ఏమౌతుంది? సంకల్పం బలహీనం ఎందుకు అవుతుంది? కావాలనుకుంటున్నారు ఎందుకంటే బాబా అంటే చాలా ప్రేమ ఉంది. బాబాకి కూడా తెలుసు. బాప్‌దాదాతో పిల్లలందరికీ మనస్పూర్వక ప్రేమ ఉంది. 100 శాతం ఏమిటి, అంతకంటే ఎక్కువే ఉంది అని అందరు చేతులెత్తుతారు. ప్రేమలో అందరు పాస్ అనే విషయాన్ని బాబా కూడా అంగీకరిస్తారు. కానీ ఏమిటి? కానీ.... అనేది ఉందా,లేదా? కానీ... అని వస్తుందా,లేదా? వస్తుందా? పాండవులు? మధ్యమధ్యలో కానీ....అనేది వస్తుందా? లేదు అని అనటంలేదు అంటే అవును అనే కదా!

బాప్‌దాదా ఒక విషయాన్ని నోట్ చేసారు. మెజార్టీ ప్రతిజ్ఞ బలహీనం అవ్వటానికి ఒకటే కారణం, ఒకే మాట, ఆ మాట ఏమిటో ఆలోచించండి. ఆ ఒక్క మాట ఏమిటో టీచర్స్ చెప్పండి! పాండవులు చెప్పండి, స్మృతి వచ్చింది కదా! ఆ ఒకే మాట ఏమిటంటే – నేను. నేను అనే మాట అభిమానరూపంలోనూ వస్తుంది బలహీనంగా చేయటంలో కూడా నేను అనే మాట వస్తుంది. నేను ఏదైతే చెప్పానో, ఏదైతే చేసానో, ఏదైతే అనుకున్నానో అదే నిజం, అదే జరగాలి....ఇలా అనుకోవటమే అభిమానం యొక్క నేను అనుకోవటం. నేను అన్నది పూర్తి కాకపోతే తిరిగి అదే మనస్సు యొక్క బలహీనత రూపంలోనూ వస్తుంది. నేను చేయలేను, నేను నడవలేను...ఇలా ఒకటి దేహాభిమాన నేను అనేది మారిపోయి నేను అనే మాటయే స్వమానాన్ని కూడా స్మృతి ఇప్పిస్తుంది మరియు నేను అనే మాటయే దేహాభిమానంలోకి కూడా తీసుకువస్తుంది. నేను అనేది మనస్సుని బలహీనంగానూ చేస్తుంది మరియు మనస్సుని సంతోషంగానూ చేస్తుంది. అభిమానం యొక్క నేను అనే మాట యొక్క గుర్తులు ఏవిధంగా ఉంటాయో తెలుసా? వారు అవమానాన్ని సహించలేరు. అభిమానం అనేది అవమానాన్ని సహించనీయదు. ఇది సరైనది కాదు. కొంచెం నిర్మాణంగా ఉండండి అని ఎవరైనా చెప్పారనుకోండి వారికి అది అవమానంగా అనిపిస్తుంది. అభిమానం ఉన్నవారి గుర్తు ఇదే.

బాప్‌దాదా వతనంలో నవ్వుకుంటున్నారు – ఈ పిల్లలు అక్కడక్కడ ఉపన్యాసాలు చెప్తారు కదా, శివరాత్రి సందర్భంగా ఇప్పుడు చాలా ఉపన్యాసాలు చెప్తున్నారు. ఆ ఉపన్యాసాలలో పిల్లలు చెప్పే పాయింట్ ఒకటి బాప్‌దాదాకి జ్ఞాపకం వస్తుంది. ఆ ఉపన్యాసాలలో చెప్తారు – శివరాత్రికి మేకను బలి ఇస్తారు అది మే, మే అంటూ ఉంటుంది అంటే శివరాత్రికి నేను,నేను అనేదానిని బలి ఇచ్చేయండి అని చెప్తారు. అయితే అది వినీవిని బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. ఈ నేను అనేది మీరు కూడా బలి చేయండి. అర్పణ చేయగలరా? చేయగలరా? పాండవులు చేయగలరా? డబల్ విదేశీయులు చేయగలరా? పూర్తి సమర్పణయా లేదా కేవలం సమర్పణయా? పూర్తి సమర్పణ. ఈరోజు బాప్‌దాదా జెండా ఎగురవేసే సమయంలో మామూలుగా ప్రతిజ్ఞ చేయించరు. మీరు ప్రతిజ్ఞ చేయటం, ఆ కాగితాన్ని ఫైల్‌లో జమ చేయటం ఇటువంటి ప్రతిజ్ఞను చేయించరు. ఏమి ఆలోచిస్తున్నారు, ఈరోజు కూడా ఇటువంటి ప్రతిజ్ఞ చేయిస్తారా దాదీలు!ఫైనల్ చేస్తారా లేదా ఫైల్‌లో జమ చేస్తారా? చెప్పండి. (ఫైనల్ చేయించండి) ధైర్యం ఉందా? ఉందా ధైర్యం? వినటంలో నిమగ్నమైపోయారు, చేతులెత్తటంలేదు. తిరిగి రేపు ఏమీ జరగదు కదా! జరుగదు కదా! రేపు మాయ వస్తుంది, మిమ్మల్ని చూసి వెళ్ళటానికి వస్తుంది. మాయకి కూడా ప్రేమ ఉంటుంది కదా! ఎందుకంటే ఈరోజుల్లో అందరు ఘనంగా సేవ యొక్క ప్లాన్స్ తయారు


Created by Universal Document Converter

చేసుకుంటున్నారు. సేవని వేగంగా అట్టహాసంగా చేయటం అంటే సంపూర్ణ సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకురావటం. ఉపన్యాసం చెప్పి వచ్చాము అని భావించకండి కానీ సమయాన్ని సమీపంగా తీసుకువస్తున్నారు. సేవ బాగా చేస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సమయం సమీపంగా వస్తుంది, మీరు తీసుకువస్తున్నారు. అదేవిధంగా లక్షమంది లేదా లక్షన్నరమందిని తీసురకురాలేదు సమయాన్ని సమీపంగా తీసుకువచ్చారు. ఇప్పుడు గుజరాత్ వారు చేసారు. బొంబాయి వారు చేస్తారు. ఇప్పుడు చేస్తున్నారు కూడా! లక్షమంది కాకపోయినా 50 వేల మంది సరిపోతారు. సందేశం ఇస్తున్నారు కానీ సందేశంతో పాటుగా సంపన్నత యొక్క తయారీలు కూడా చేస్తున్నారా? తయారేనా? వినాశనాన్ని పిలుస్తున్నారంటే తయారేనా? దాదీ ఇంతకుముందు ఒక ప్రశ్న అడిగారు. బాబా తొందర తొందరగా ప్రత్యక్షం అయిపోయేలాంటి ప్లాన్ ఏదైనా తయారుచేయండి అని. అయితే బాబా చెప్తున్నారు - ప్రత్యక్షత అనేది ఒక్క సెకను యొక్క విషయం, కానీ ప్రత్యక్షత కంటే ముందుగా బాప్‌దాదా అడుగుతున్నారు, స్థాపన చేసేవారు ఎవరెడీగా ఉన్నారా? వరదా తెరవమంటారా? లేదా కొందరు చెవులను, కొందరు తలని అలంకరించు కుంటున్నారా? తయారేనా? ఎప్పటికి అయిపోతుంది? తారీఖు చెప్పండి. ఇప్పుడు మీరు సేవ కొరకు తారీఖు నిర్ణయం చేసుకున్నారు కదా! ఈ నెల లోపుగా అందరికీ సందేశం ఇవ్వాలని అనుకున్నారు కదా! అదేవిధంగా అందరూ ఎవరెడీగా ఉండాలి. తక్కువలో తక్కువ 16 వేల మంది అయినా ఎవరెడీగా ఉన్నారా? 9 లక్షల విషయం వదిలేయండి. 16 వేల మంది అయినా తయారేనా? తయారేనా? అయితే చప్పట్లు కొట్టమంటారా? తయారుగానే ఉన్నారు అని మామూలుగా చెప్పటం కాదు. ఎవరెడీ అయిపోండి. అప్పుడు బాప్‌దాదా టచ్ చేస్తారు. చప్పట్లు కొడతారు. అప్పుడు ప్రకృతి తన పనిని ప్రారంభిస్తుంది. విజ్ఞానవేత్తలు తమ పనిని ప్రారంభిస్తారు. ఆలస్యం ఏముంది? అన్నీ తయారుగానే ఉన్నాయి. కానీ 16 వేల మంది తయారుగా ఉన్నారా? తయారేనా? అయిపోతారా? (మీకే బాగా తెలుసు అని బాబాకి చెప్పారు)ఈ జవాబు మిమ్మల్ని మీరు తప్పించుకోవడానికి. 16 వేల మంది ఎవరెడీగా, సంపూర్ణ పవిత్రంగా తయారైపోయారు అనే రిపోర్టు రావాలి. చప్పట్లు కొట్టటానికి బాప్‌దాదా యొక్క ఆలస్యం ఏమీ లేదు. తారీఖు చెప్పండి. (మీరు చెప్పండి) అందరినీ అడగండి. చూడండి, ఇది తప్పక జరగవలసిందే, కానీ నేను అనే మాటను సంపూర్ణంగా పరివర్తన చేసుకున్నప్పుడు బాబా వెంట వెళ్ళగలరు. లేకపోతే వెనుక రావల్సి ఉంటుంది. అందువలనే బాప్‌దాదా ఇప్పుడు ఇంకా గేట్ తెరవటంలేదు ఎందుకంటే వెంట వెళ్ళాలి కదా!

బ్రహ్మాబాబా పిల్లలందరినీ అడుగుతున్నారు - గేట్ తెరిచే తారీఖు చెప్పండి. ద్వారం తెరవాలి కదా! వెళ్ళాలి కదా! ఈరోజు జరుపుకోవటం అంటే తయారవ్వటం. కేవలం కేక్ కట్ చేయటమే కాదు. నేను అనే దానిని కూడా సమాప్తి చేసారా? ఆలోచిస్తున్నారా లేదా ఆలోచించేసారా? ఎందుకంటే బాప్‌దాదా దగ్గరికి అమృతవేళ అందరి యొక్క వెరైటీ సంకల్పాలన్నీ చేరుకుంటాయి. పరస్పరం చర్చించుకుని బాబాకి తారీఖు చెప్పండి. ఎంత వరకు తారీఖు నిర్ణయించరో అంత వరకు ఏ పనులు జరగవు. మొదట మహారథీలు పరస్పరం తారీఖుని నిర్ణయించుకోండి. అప్పుడు అందరు అనుసరిస్తారు. అనుసరించేవారు ధైర్యంగానే ఉన్నారు. మీ ధైర్యంతో వారికి మరింత బలం లభిస్తుంది. ఇప్పుడు మీరు ఉత్సాహ,ఉల్లాసాలు ఇచ్చారు కనుక తయారైపోయారు కదా!


Created by Universal Document Converter

అదేవిధంగా సంపన్నంగా అయ్యేటందుకు ప్లాన్ తయారుచేసుకోండి. కర్మాతీతంగా అవ్వవలసిందే అనే సంలగ్నత పెట్టుకోండి. ఏమైపోయినా కానీ తయారవ్వవలసిందే, చేయవలసిందే, జరగవలసిందే. విజ్ఞానవేత్తల యొక్క ధ్వని, వినాశనం చేసేవారి యొక్క ధ్వని బాబా చెవులకి చేరుకుంటుంది. వారు కూడా అంటున్నారు ఇప్పుడు ఎందుకు ఆపుతున్నారు అని. ఎడ్వాన్స్ పార్టీ వారు కూడా అంటున్నారు తారీఖు నిర్ణయించండి, నిర్ణయించండి అని. బ్రహ్మాబాబా కూడా అంటున్నారు తారీఖు నిర్ణయించండి అని.అందువలన దీని కొరకు మీటింగ్ పెట్టుకోండి. ఇక ఏదైతే సేవ చేస్తున్నారో ఆ సేవా విషయంలో బాబా సంతుష్టంగా ఉన్నారు. విదేశీయులు, భారతదేశంలో అన్ని జోన్‌ల వారు కూడా చేస్తున్నారు. ప్రవృత్తి వారు కూడా చేస్తున్నారు. అందరూ చేస్తున్నారు. దీని కొరకు శుభాకాంక్షలు. సేవ కొరకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఇప్పుడు ఈ అద్భుతం చేసి చూపించండి.

విశేషంగా దాదీలకు చెప్తున్నాను, పెద్ద అన్నయ్యలకు కూడా విశేషంగా చెప్తున్నాను. ఇప్పుడు మరలా వచ్చే శివరాత్రికి అలజడి మరియు అద్భుతం రెండు వెనువెంట జరగాలి. సరే ముందు వరసలో కూర్చున్న టీచర్స్ సరేనా? మీటింగ్ చేసుకుంటారు కదా! బాప్‌దాదాకి ఇప్పుడు తారీఖు అవసరం. చేస్తున్నాము, అయిపోతుంది.... ఇలా చెప్పకూడదు. ఇలా చాలా సార్లు అయ్యింది. మొదట పిల్లలు తారీఖు ఇస్తే అప్పుడు బాబా ఫైనల్ చేస్తారు.

బాప్‌దాదా అయితే అంటున్నారు, మరలా వచ్చే శివరాత్రికి అలజడి మరియు అద్భుతం రెండూ వెనువెంట జరగాలి. ఇప్పుడు తయారీలు చేస్కోండి. టీచర్స్ అంగీకారమేనా? డబల్ విదేశీయలకు అంగీకారమేనా? మొదటి వరసలో వారికి అంగీకారమేనా? పాండవులకు అంగీకారమేనా? (అంగీకారమే) ధన్యవాదములు. చాలా దు:ఖీ ఆత్మలు ఉన్నారు. బాప్‌దాదా ఇప్పుడు ఇంత దు:ఖాన్ని చూడలేకపోతున్నారు. మొదట శక్తులైన మీకు,దేవతలైన పాండవులకు దయ రావాలి. ఎంతగానో పిలుస్తున్నారు. ఇప్పుడు ఆ పిలుపు యొక్క ధ్వని మీ చెవులలో మారుమ్రోగాలి. సమయం యొక్క పిలుపు అనే కార్యక్రమం చేస్తున్నారు కదా! ఇప్పుడు భక్తుల యొక్క పిలుపు కూడా వినండి. దు:ఖీల పిలుపు కూడా వినండి. సేవలో నెంబర్ మంచిగా ఉంది. ఈ సర్టిఫికెట్ అయితే బాప్‌దాదా కూడా ఇస్తున్నారు. ఉత్సాహ, ఉల్లాసాలు బావున్నాయి. గుజరాత్ వారు మొదటి నెంబర్ తీసుకున్నారు. శుభాకాంక్షలు. ఇప్పుడు కొంచెం వారి యొక్క పిలుపు వింటే సరిపోతుంది. ప్రాణంతో, దప్పికతో పిలుస్తున్నారు. విజ్ఞానం వారు కూడా చాలా అరుస్తున్నారు. ఎప్పుడు చేయాలి, ఎప్పుడు చేయాలి, ఎప్పుడు చేయాలి అంటూ పిలుస్తున్నారు. భలే, ఈరోజు కేక్ కట్ చేసుకోండి కానీ రేపటి నుండి పిలుపు వినండి. జరుపుకోవటం అనేది సంగమయుగం యొక్క పద్ధతి. ఒకవైపు జరుపుకోవాలి, రెండవవైపు తయారవ్వాలి. మంచిది, ఏమి విన్నారు?

మీ పాట ఉంది కదా – దు:ఖీ ఆత్మలపై దయ చూపించండి ...మీరు తప్ప మరెవ్వరు దయ చూపించలేరు. అందువలన ఇప్పుడు సమయానుసారం మాస్టర్ దయాసాగరులుగా అవ్వండి. స్వయంపై కూడా దయ మరియు ఇతరాత్మల పట్ల కూడా దయ చూపించండి. లైట్‌హౌస్‌గా అయ్యి భిన్నభిన్న లైట్స్ యొక్క కిరణాలు వెదజల్లండి. విశ్వంలో ఉన్న అప్రాప్తి ఆత్మలందరికీ ప్రాప్తి యొక్క కిరణాలు ఇవ్వండి. మంచిది.


Created by Universal Document Converter

సాక్షాత్తు బాబా మూర్తి సమాన శ్రేష్టాత్మలకు, సదా ఉత్సాహ,ఉల్లాసాలలో ఉండే బాబా యొక్క సమీప ఆత్మలకు, సదా ప్రతి అడుగు బాబా సమానంగా వేసే పిల్లలకు, బ్రాహ్మణజన్మ యొక్క శుభాకాంక్షలకు పాత్రులైన పిల్లలందరికీ, సదా ఏకాగ్రతాశక్తి కలిగిన సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు పదమాపదమా రెట్లు జన్మదిన శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

**67 వ త్రిమూర్తి శివజయంతి సందర్భంగా ప్రియ అవ్యక్త బాప్‌దాదా**
**తన హస్తాలతో శివధ్వజారోహణ చేసారు మరియు అందరికీ శుభాకాంక్షలనిచ్చారు.**

ఈరోజు అందరు తమ జన్మదినం యొక్క శుభాకాంక్షలను ఇచ్చారు మరియు తీసుకున్నారు కూడా! జెండా కూడా ఎగురవేసారు. విశ్వం అనే గ్లోబ్‌పై సర్వాత్మలు నిల్చుని మీ అందరి ముఖాలలో బాబా యొక్క జెండాను చూడాలి అటువంటి రోజును ఇప్పుడు త్వరగా తీసుకురావాలి. వస్త్రంతో తయారైన జెండా నిమిత్తమాత్రం కానీ ఒకొక్క పిల్లవాని ముఖంలో బాబా యొక్క చిత్రం కనిపించాలి. అటువంటి జెండాను ఎగురవేయాలి. ఆ రోజుని కూడా చాలా, చాలా, చాలా, చాలా త్వరగా తీసుకురావాలి మరియు తీసుకురావాలి, రావాలి మరియు రావాలి.

## ఈ సంవత్సరం స్వమానంలో ఉండాలి, సన్మానాన్ని(గౌరవాన్ని) ఇవ్వాలి మరియు సమర్థంగా తయారుచేయాలి.....17-3-03

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న ప్రతి పిల్లవాని యొక్క మస్తకంలో మూడు భాగ్యరేఖలను చూస్తున్నారు. 1.పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ 2. సత్యశిక్షకుని ద్వారా శ్రేష్ఠ శిక్షణ యొక్క భాగ్యరేఖ 3.శ్రీమతం యొక్క మెరిసే రేఖ. నలువైపుల ఉన్న పిల్లల యొక్క మస్తకం మధ్యలో ఈ మూడు రేఖలు చాలా బాగా మెరుస్తున్నాయి. మీరందరూ కూడా మీ యొక్క మూడు భాగ్యరేఖలను చూసుకుంటున్నారు కదా! భాగ్యవిధాత మీ యొక్క తండ్రి అంటే మీ కంటే శ్రేష్ఠభాగ్యం మరెవరికి ఉంటుంది? బాప్‌దాదా చూస్తున్నారు - విశ్వంలో అనేక కోట్ల ఆత్మలు ఉన్నారు కానీ ఆ కోట్లలో 6 లక్షల మంది మీ పరివారంగా ఉన్నారు.... అంటే ఎంత తక్కువమంది! అంటే కోట్లలో కొద్ది మందే అయ్యారు కదా! ప్రతి మానవుని జీవితానికి పాలన, చదువు మరియు శ్రేష్ఠమతం మూడింటి అవసరం ఎంతైనా ఉంటుంది. పరమాత్మ పాలన, చదువు, మతానికి, దేవాత్మల లేదా మానవాత్మల పాలన, చదువు, మతానికి రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంటుంది. సంకల్పంలో కూడా ఆలోచించ నంత శ్రేష్ఠభాగ్యాన్ని పొందారు కనుకనే ప్రతి ఒక్కరి మనస్సు పాడుతుంది - మేము పొందాము అని. పొందారా లేక పొందాలా? ఏమంటారు? పొందేసారు కదా! బాబా కూడా పిల్లల యొక్క ఇటువంటి భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. ఓహో బాబా ఓహో! అని పిల్లలు అంటారు ఓహో పిల్లలు ఓహో అని బాబా అంటారు. ఈ భాగ్యాన్ని కేవలం సదా స్మృతిలో ఉంచుకోవటమే కాదు సదా స్మృతిస్వరూపంగా ఉండాలి. కొంతమంది


Created by Universal Document Converter

సాక్షాత్తు బాబా మూర్తి సమాన శ్రేష్టాత్మలకు, సదా ఉత్సాహ,ఉల్లాసాలలో ఉండే బాబా యొక్క సమీప ఆత్మలకు, సదా ప్రతి అడుగు బాబా సమానంగా వేసే పిల్లలకు, బ్రాహ్మణజన్మ యొక్క శుభాకాంక్షలకు పాత్రులైన పిల్లలందరికీ, సదా ఏకాగ్రతాశక్తి కలిగిన సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు పదమాపదమా రెట్లు జన్మదిన శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు మరియు నమస్తే.

**67 వ త్రిమూర్తి శివజయంతి సందర్భంగా ప్రియ అవ్యక్త బాప్‌దాదా తన హస్తాలతో శివధ్వజారోహణ చేసారు మరియు అందరికీ శుభాకాంక్షలనిచ్చారు.**

ఈరోజు అందరు తమ జన్మదినం యొక్క శుభాకాంక్షలను ఇచ్చారు మరియు తీసుకున్నారు కూడా! జెండా కూడా ఎగురవేసారు. విశ్వం అనే గ్లోబ్‌పై సర్వాత్మలు నిల్చుని మీ అందరి ముఖాలలో బాబా యొక్క జెండాను చూడాలి అటువంటి రోజును ఇప్పుడు త్వరగా తీసుకురావాలి. వస్త్రంతో తయారైన జెండా నిమిత్తమాత్రం కానీ ఒకొక్క పిల్లవాని ముఖంలో బాబా యొక్క చిత్రం కనిపించాలి. అటువంటి జెండాను ఎగురవేయాలి. ఆ రోజుని కూడా చాలా, చాలా, చాలా, చాలా త్వరగా తీసుకురావాలి మరియు తీసుకురావాలి, రావాలి మరియు రావాలి.

## ఈ సంవత్సరం స్వమానంలో ఉండాలి, సన్మానాన్ని(గౌరవాన్ని) ఇవ్వాలి మరియు సమర్థంగా తయారుచేయాలి.....17-3-03

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న ప్రతి పిల్లవాని యొక్క మస్తకంలో మూడు భాగ్యరేఖలను చూస్తున్నారు. 1.పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ 2. సత్యశిక్షకుని ద్వారా శ్రేష్ఠ శిక్షణ యొక్క భాగ్యరేఖ 3.శ్రీమతం యొక్క మెరిసే రేఖ. నలువైపుల ఉన్న పిల్లల యొక్క మస్తకం మధ్యలో ఈ మూడు రేఖలు చాలా బాగా మెరుస్తున్నాయి. మీరందరూ కూడా మీ యొక్క మూడు భాగ్యరేఖలను చూసుకుంటున్నారు కదా! భాగ్యవిధాత మీ యొక్క తండ్రి అంటే మీ కంటే శ్రేష్ఠభాగ్యం మరెవరికి ఉంటుంది? బాప్‌దాదా చూస్తున్నారు - విశ్వంలో అనేక కోట్ల ఆత్మలు ఉన్నారు కానీ ఆ కోట్లలో 6 లక్షల మంది మీ పరివారంగా ఉన్నారు.... అంటే ఎంత తక్కువమంది! అంటే కోట్లలో కొద్ది మందే అయ్యారు కదా! ప్రతి మానవుని జీవితానికి పాలన, చదువు మరియు శ్రేష్ఠమతం మూడింటి అవసరం ఎంతైనా ఉంటుంది. పరమాత్మ పాలన, చదువు, మతానికి, దేవాత్మల లేదా మానవాత్మల పాలన, చదువు, మతానికి రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంటుంది. సంకల్పంలో కూడా ఆలోచించ నంత శ్రేష్ఠభాగ్యాన్ని పొందారు కనుకనే ప్రతి ఒక్కరి మనస్సు పాడుతుంది - మేము పొందాము అని. పొందారా లేక పొందాలా? ఏమంటారు? పొందేసారు కదా! బాబా కూడా పిల్లల యొక్క ఇటువంటి భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. ఓహో బాబా ఓహో! అని పిల్లలు అంటారు ఓహో పిల్లలు ఓహో అని బాబా అంటారు. ఈ భాగ్యాన్ని కేవలం సదా స్మృతిలో ఉంచుకోవటమే కాదు సదా స్మృతిస్వరూపంగా ఉండాలి. కొంతమంది


Created by Universal Document Converter

పిల్లలు చాలా బాగా ఆలోచిస్తున్నారు కానీ ఆలోచనా స్వరూపులుగా కాదు, స్మృతిస్వరూపులుగా అవ్వాలి. కేవలం ఆలోచనా స్వరూపంగా ఉండటం అనేది సమర్ధ స్వరూపం కాదు.

బాప్‌దాదా పిల్లల యొక్క భిన్న,భిన్న లీలలను చూసి నవ్వుకుంటున్నారు. కొందరు ఆలోచనా స్వరూపంగానే ఉంటున్నారు, సదా స్మృతిస్వరూపులుగా ఉండటంలేదు. ఒక్కొక్కసారి ఆలోచనాస్వరూపులు, ఒక్కొక్కసారి స్మృతి స్వరూపులు. ఎవరైతే సదా స్మృతి స్వరూపులుగా ఉంటారో వారు నిరంతరం సహజ స్వరూపులుగా ఉంటారు. ఎవరైతే కేవలం ఆలోచనా స్వరూపులుగానే ఉంటారో వారు శ్రమచేయాల్సి ఉంటుంది. ఇది సంగమయుగం, శ్రమ చేసే యుగం కాదు, సర్వ ప్రాప్తులను అనుభవం చేసుకునే యుగం. 63 జన్మలు శ్రమ చేసారు ఇప్పుడు ఆ శ్రమ యొక్క ఫలాన్ని ప్రాప్తింపచేసుకునే యుగం అంటే సమయం. బాప్‌దాదా చూసారు - దేహాభిమానం యొక్క స్మృతిలో ఏమైనా శ్రమ చేసారా? నేను ఫలానా, ఫలానా... అని ఏదైనా శ్రమ చేసారా? సహజంగా స్మృతిలో ఉన్నారు కదా! దేహాభిమానం అనేది సంస్కారంగా అయిపోయింది కదా! ఎంత పక్కా సంస్కారంగా అయిపోయింది అంటే ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు ఆత్మాభిమాని అవ్వాలనుకున్నా కానీ దేహాభిమానం తనవైపు ఆకర్షించుకుంటుంది. నేను ఆత్మను, ఆత్మను... అని ఆలోచిస్తారు కానీ దేహాభిమానం ఎంత సహజంగా ఉంటుందంటే మాటిమాటికి వద్దనుకున్నా కానీ, ఆలోచించకపోయినా కానీ దేహాభిమానంలోకి వచ్చేస్తారు. బాప్‌దాదా చెప్తున్నారు - ఇప్పుడు ఈ మరజీవా జన్మలో ఆత్మాభిమాని అంటే దేహీఅభిమాని స్థితి కూడా అంతే సహజంగా మరియు సంస్కారంగా అయిపోవాలి. నేను ఆత్మను, ఆత్మను అని శ్రమ చేయవలసిన అవసరం ఉండకూడదు. ఎవరైనా బ్రాహ్మణజీవితంలోకి రాగానే వారికి పరిచయాన్ని ఇస్తారు కదా - మీరెవరు? ఎవరి వారు? అని. చెప్తారు కదా! బ్రాహ్మణ పిల్లలైన మీరు జన్మ తీసుకోగానే ఏమి పరిచయం లభించింది? మీరెవరు? అనే పరిచయం లభించింది కదా! ఆత్మ పాఠాన్ని పక్కా చేయించారు కదా! కనుక ఈ మొదటి పరిచయం సహజ సంస్కారంగా అయిపోవాలి. సహజ సంస్కారం నిరంతరం ఉంటుంది. జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉండదు. అదేవిధంగా ఇప్పుడు సమయ ప్రమాణంగా ప్రతి బ్రాహ్మణాత్మకి దేహీఅభిమాని స్థితి సహజంగా ఉండాలి. కొందరు పిల్లలు ఆలోచించవలసిన అవసరం లేకుండానే స్మృతిస్వరూపులుగా ఉంటున్నారు. ఇప్పుడు నిరంతర మరియు సహజ స్మృతిస్వరూపులుగా అవ్వవలసిందే. బ్రాహ్మణాత్మలందరికీ నష్టోమోహా స్మృతిస్వరూప ఇదే అంతిమ పేపర్. అయితే ఈ సంవత్సరంలో ఏమి చేస్తారు? కొంతమంది పిల్లలు అడుగుతున్నారు - ఈ సంవత్సరం ఏ విశేష లక్ష్యం పెట్టుకోవాలి? అని. అందువలన బాప్‌దాదా చెప్తున్నారు-సదా దేహీఅభిమాని, స్మృతిస్వరూపభవ. జీవన్ముక్తి అయితే ప్రాప్తింపవలసే ఉంది కానీ ముందుగా శ్రమ నుండి ముక్తులుగా అవ్వండి. ఈ స్థితి సమయాన్ని సమీపంగా తీసుకువస్తుంది మరియు విశ్వంలో ఉన్న మీ సోదరిసోదరులందరినీ దు:ఖం అశాంతి నుండి ముక్తులుగా చేస్తుంది. అందువలన పరిశీలించుకోండి-సహజ స్మృతిస్వరూపం నుండి సమర్ధ స్వరూపం ఎంత వరకు ఉంటుంది? అని. సమర్ధ స్వరూపంగా అవ్వటం అంటేనే వ్యర్థాన్ని సహజంగా సమాప్తి చేయటం. మాటిమాటికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు ఈ సంవత్సరం బాప్‌దాదా పిల్లలపై ఉన్న స్నేహం కారణంగా ఏ సమస్యలోనూ, ఏ పిల్లవాని యొక్క శ్రమని చూడకూడదు అని అనుకుంటున్నారు. సమస్యలు సమాప్తి అయిపోవాలి మరియు

Created by Universal Document Converter

సమాధాన సమర్థ స్వరూపంగా ఉండాలి. ఇది జరుగుతుందా? దాదీలు చెప్పండి - అవుతుందా? టీచర్స్ చెప్పండి - అవుతుందా? అవుతుందా పాండవులూ? తిరిగి మరలా సాకులు చెప్పకూడదు. ఇది ఉంది కదా, ఇలా జరిగింది కదా, ఇది జరగకపోతే ఇలా అయ్యేది కాదు... ఇలా అనకూడదు. బాప్‌దాదా పిల్లల యొక్క చాలా ఆటలను చూసేసారు. మధురాతి మధుర ఆటలు ఆడుతున్నారు. ఏదైనా కానీ అంటే తనువు ద్వారా, మనస్సు ద్వారా, వ్యక్తి ద్వారా, ప్రకృతి ద్వారా సమస్య లేదా పరిస్థితి ఎంత పెద్దది అయినా కానీ, హిమాలయాల కంటే పెద్ద పరిస్థితి అయినా కానీ మీ స్వస్థితి ముందు గొప్పది కాదు. స్వస్థితి తయారవ్వటానికి సాధనం - స్వమానం. స్వమానం సహజరూపంలో ఉండాలి. జ్ఞాపకం చేసుకోవలసి ఉండకూడదు. మాటిమాటికి శ్రమ చేయవలసి ఉండకూడదు. నేను స్వదర్శనచక్రధారిని, నేను కంటి రత్నాన్ని, నేను హృదయసింహాసనాధికారిని... ఇలా కాదు. మీరు కాక ఎవరైనా అవుతారా ఏమిటి? కల్పపూర్వం ఎవరు అయ్యారు? ఇతరులెవరైనా అయ్యారా లేక మీరే అయ్యారా? మీరే అయ్యారు, ఇప్పుడు మీరే, ప్రతి కల్పం మీరే అవుతారు. నిశ్చితం కదా! మీకు పాస్ అయినట్లుగా సర్టిఫికెట్ లభించింది కదా లేక తీసుకోవాలా? లభించే ఉందా లేక తీసుకోవాలా? కల్పపూర్వం లభించినప్పుడు ఇప్పుడు లభించదా? కనుక ఇదే స్మృతిస్వరూపులు అవ్వండి. సర్టిఫికెట్ లభించే ఉంది. పాస్‌విత్‌ఆనర్ మరియు పాస్ అనే తేడా అయితే ఉంటుంది. కానీ అయ్యేది మనమే. ట్రైన్‌లో వెళ్తూ, వెళ్తూ మర్చిపోతారా, విమానం ఎక్కిన తర్వాత ఎగిరిపోతుందా? లేదు కదా!

ఈ సంవత్సరం ధృడసంకల్పం చేసారు కదా! నలువైపుల శివరాత్రి ఉత్సాహ, ఉల్లాసాలతో జరుపుకోవాలి. జరుపుకున్నారు కదా! ధృడసంకల్పం ద్వారా ఏదైతే ఆలోచించారో అది జరిగిపోయింది కదా! అంటే ఇది ఏ విషయం యొక్క అద్భుతం? ఏకత మరియు ధృడత యొక్క అద్భుతం. 67 స్థానాలలో శివజయంతి కార్యక్రమం చేయాలి అని ఆలోచించారు కదా కానీ బాప్‌దాదా చూసారు, కొంతమంది పిల్లలు అంతకంటే ఎక్కువే చేసారు. ఇది సమర్థ స్వరూపానికి గుర్తు. ఉత్సాహ,ఉల్లాసాల యొక్క ప్రత్యక్షఋజువు. స్వతహాగానే నలువైపుల సేవ చేసారు కదా! అదేవిధంగా అందరు కలిసి ఒకరికొకరు ధైర్యాన్ని పెంచుకుంటూ ఈ సంకల్పం చేయండి - ఇప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకురావలసిందే. ఆత్మలకు ముక్తిని ఇప్పించాలి కానీ ఇది ఎప్పుడు జరుగుతుంది అంటే మీ ఆలోచనను స్మృతిస్వరూపంలోకి తీసుకువచ్చినప్పుడు జరుగుతుంది.

బాప్‌దాదా విన్నారు - విదేశీయుల యొక్క విశేష స్నేహ మిలనం లేదా మీటింగ్ జరుగుతుంది మరియు భారతవాసీయులు మీటింగ్ కూడా ఉంది. ఆ మీటింగ్‌లో కేవలం సేవ యొక్క ప్లాన్స్ తయారుచేసుకోవటమే కాదు, తయారు చేసుకోండి కానీ సమానంగా తయారుచేసుకోవాలి. మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యి ముందుకి ఎగిరిపోవాలి ఈవిధంగా ఒకరికొకరు సహయోగిగా అవ్వండి. దాతగా అయ్యి సహయోగం ఇవ్వండి, విషయాలను చూడకండి. సహయోగిగా అవ్వండి. స్వమానంలో ఉండండి మరియు గౌరవాన్ని ఇచ్చి సహయోగిగా అవ్వండి ఎందుకంటే ఏ ఆత్మకైనా మీరు మనస్సుతో గౌరవం ఇవ్వటం అనేది చాలా-చాలా గొప్ప పుణ్యం. ఎందుకంటే బలహీన ఆత్మని ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువచ్చారు అంటే ఎంత గొప్ప పుణ్యం! పడిపోయిన వారిని పడేయకూడదు. దగ్గరికి తీసుకోవాలి. అంటే శారీరకంగా

Created by Universal Document Converter

కాదు, దగ్గరికి తీసుకోవటం అంటే బాబా సమానంగా తయారు చేయటం, సహయోగం ఇవ్వటం. ఈ సంవత్సరం ఏమేమి చేయాలి అని అడిగారు కదా! గౌరవాన్ని ఇవ్వండి మరియు స్వమానంలో ఉండండి. సమర్ధంగా అయ్యి సమర్ధంగా తయారుచేయాలి. వ్యర్ధవిషయాలలోకి వెళ్ళకూడదు. బలహీన ఆత్మ బలహీనంగానే ఉంటుంది. మీరు ఆ బలహీనతను చూస్తూ ఉంటే సహయోగిగా ఎలా కాగలరు? సహయోగం ఇవ్వండి అప్పుడు ఆశీర్వాదాలు లభిస్తాయి. ఇది అన్నింటికంటే సహజపురుషార్ధం. ఇంకేమీ చేయలేకపోతే అన్నింటికంటే సహజపురుషార్ధం - ఆశీర్వాదాలను ఇవ్వండి మరియు ఆశీర్వాదాలను తీసుకోండి. గౌరవాన్ని ఇవ్వండి మరియు మహిమా యోగ్యంగా అవ్వండి. గౌరవాన్ని ఇచ్చేవారే సర్వుల ద్వారా గౌరవనీయంగా అవుతారు. ఇప్పుడు ఎంతగా గౌరవనీయంగా అవుతారో అంతగానే రాజ్యాధికారిగా మరియు పూజ్య ఆత్మగా అవుతారు. తీసుకోవాలని ఆలోచించకండి, ఇస్తూ వెళ్ళండి మరియు తీసుకోండి అంటే ఇది వ్యాపారస్తుల పని అయ్యింది. మీరయితే దాత యొక్క పిల్లలు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క సేవని చూసి సంతోషిస్తున్నారు. అందరు మంచి సేవ చేసారు కానీ ఇప్పుడు ముందుకి వెళ్ళాలి కదా! వాచా ద్వారా అందరు చాలా మంచి సేవ చేసారు. సాధనాల ద్వారా కూడా సేవ యొక్క మంచి ఫలితాన్ని తీసుకువచ్చారు. అనేకాత్మల యొక్క నిందను కూడా పూర్తి చేసారు. దానితో పాటుగా సమయం యొక్క తీవ్రగతిని చూసి బాప్‌దాదా ఇదే కావాలను కుంటున్నారు - కేవలం కొద్దిమంది ఆత్మల యొక్క సేవ చేయటం కాదు కానీ విశ్వంలో సర్వాత్మలకు ముక్తిదాతలుగా మీరు నిమిత్తమయ్యారు. ఎందుకంటే మీరు బాబా యొక్క సహయోగులు. కనుక ఇప్పుడు సమయప్రమాణంగా ఒకే సమయంలో మూడు సేవలను చేయండి. 1.వాచా ద్వారా 2. స్వ శక్తిశాలిస్థితి ద్వారా 3.శ్రేష్టఆత్మిక తరంగాల ద్వారా ఎక్కడ సేవ చేసినా కానీ అక్కడ ఆత్మిక తరంగాలను వ్యాపింపచేయండి. ఆ తరంగాల యొక్క ప్రభావంతో ఇతరులు సహజంగానే ఆకర్షితులు కావాలి. చూడండి, ఈ అంతిమజన్మలో కూడా మీ జడచిత్రాలు ఏవిధంగా సేవ చేస్తున్నాయి? వాచా ద్వారా మాట్లాడుతున్నాయా? తరంగాలు ఎలా ఉంటా యంటే భక్తుల యొక్క భావనకి ఫలం సహజంగానే లభిస్తుంది. ఆవిధంగా తరంగాలు శక్తివంతంగా ఉండాలి. తరంగాలలో సర్వశక్తుల యొక్క కిరణాలు వెదజల్లబడుతూ ఉండాలి. వాయుమండలం మారిపోవాలి. తరంగాల ద్వారా మనస్సుపై ముద్ర పడుతుంది. మీ అందరికీ అనుభవం కూడా ఉంది కదా - ఏ ఆత్మ పట్ల అయినా మీ మనస్సులో మంచిగా అయినా లేదా చెడుగా అయినా వైబ్రేషన్ ఏర్పడితే అది ఎంత సమయం ఉంటుంది? చాలా సమయం వరకు ఉంటుంది కదా! తొలగించుకోవాలన్నా తొలగదు. ఎవరిపైనైనా చెడు వైబ్రేషన్ ఉంటే అది సహజంగా తొలగిపోతుందా? అదేవిధంగా మీ యొక్క సర్వశక్తుల కిరణాల యొక్క వైబ్రేషన్ ముద్ర వలె పనిచేస్తుంది. మాటలు మర్చిపోవచ్చు కానీ వైబ్రేషన్ యొక్క ముద్ర సహజంగా తొలగదు. అనుభవం ఉంది కదా? ఉందా అనుభవం?

గుజరాత్ వారు, బొంబాయి వారు చూపించిన ఉత్సాహ,ఉల్లాసాలకు బాప్‌దాదా పదమాపదాల శుభాకాంక్షలను ఇస్తున్నారు. ఎందుకు? విశేషత ఏమిటి? ఎందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు? కార్యక్రమాలు అయితే చాలా పెద్దవి చేస్తున్నారు కానీ విశేషంగా శుభాకాంక్షలు ఎందుకు ఇస్తున్నారు? ఇద్దరి యొక్క విశేషత ఏమిటంటే ఏకత మరియు ధృడత. ఎక్కడైతే ఏకత


Created by Universal Document Converter

మరియు ధృడత ఉంటుందో అక్కడ ఒక్క సంవత్సరం అవసరం లేదు, ఒక నెల సమయమే ఒక సంవత్సరంగా అనిపిస్తుంది.విన్నారా గుజరాత్ మరియు బొంబాయి వారు. గుజరాత్ వారు చాలా మంది ఉన్నారు. సేవ యొక్క అవకాశం వీరిది. గుజరాత్ వారు 4500 మంది ఉన్నారు. అందరికీ శుభాకాంక్షలు. కేవలం టీచర్స్‌కే కాదు, ముందుగా మీ అందరికీ. ఒకవేళ మీ యొక్క సహయోగం లేకపోతే టీచర్స్ ఏమి చేస్తారు? అందువలన గుజరాత్ యొక్క పిల్లలందరికీ ఇప్పటి స్వర్ణిమ అవకాశం యొక్క శుభాకాంక్షలు మరియు సేవ కొరకు కూడా శుభాకాంక్షలు. అదేవిధంగా సదా స్వ ఉన్నతిలో, సేవా ఉన్నతిలో ఒకరు ఒకటి చెప్తే రెండవవారు అలాగే అని సదా ఏకత మరియు ధృడత ద్వారా ముందుకు వెళ్తూ ఉండాలి. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది. బొంబాయి వారు నిల్చోండి. (బొంబాయిలో ఉన్న శివాజీ పార్క్‌లో 75-80 వేల మంది సంఘటన జరిగింది)మంచిది. శుభాకాంక్షలు లభించాయి కదా! బాప్‌దాదా ఇద్దరికీ చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మహారాష్ట్ర, బొంబాయి, ఆంధ్రప్రదేశ్ అందరికీ శుభాకాంక్షలు. బ్రాహ్మణ పరివారం అందరి తరుపున మరియు బాప్‌దాదా తరపున గుజరాత్ మరియు మహారాష్ట్ర వారికి మనస్సు యొక్క చాలా చాలా ఆశీర్వాదాలు మనస్సు యొక్క ఈ ఆశీర్వాదాలు సదా మీ మనస్సులో ఉత్సాహ, ఉల్లాసాలను పెంచాలి. సరేనా పాండవులు. అందరు చాలా మంచి సేవ చేసారు. అందరి సహయోగం ద్వారా లక్షల మంది కార్యక్రమం సఫలం అయ్యింది. మంచిది.

**వ్యాపార పరిశ్రమల వర్గం వారితో** - బాప్‌దాదా వ్యాపార వర్గం వారికి విశేష సంకల్పం ఇస్తున్నారు ఎందుకంటే వ్యాపారస్తుల దగ్గరికి చాలా మంది వస్తూ ఉంటారు. వారు వెళ్ళవలసిన అవసరం ఉండదు. వారి దగ్గరికే వచ్చి సరుకు తీసుకుని వెళ్తారు. మరి అయితే ఎవరైతే మీ దగ్గరికి వస్తున్నారో వారికి తక్కువలో తక్కువ బాబా యొక్క సందేశం అయినా ఇస్తున్నారా? ప్రతి ఒక్క వ్యాపారస్తుడు లేదా పరిశ్రమల వారు తమ కార్డులు తయారుచేయించారు దానిలో జ్ఞానం యొక్క చిన్న చిన్న స్లోగన్స్ ఉండాలి. చిరునామా ఉండాలి మరియు రెండు మాటలలో బాబా సందేశం ఉండాలి. ఇలా అందరు తమ తమ కార్డులను తయారు చేయించారా! ఎవరు తయారుచేయించుకున్నారో వారు చేతులు ఎత్తండి! ఇంతమంది తయారుచేయించుకోలేదు. వ్యాపారస్తులు ఇంట్లో ఉంటూనే సేవ చేయగలరు.మేము మీ దగ్గరికి కొనుగోలుదారులుగా వచ్చేవాళ్ళము మాకు సందేశం కూడా ఇవ్వనేలేదు అని అంటారు అందువలన కార్డులు తప్పక ముద్రించుకోండి. వారు వాటిని చెత్తడబ్బాలో వదయకూడదు అంత అందంగా కార్డు తయారుచేయించాలి. వ్యాపారస్తులకు వ్యాపారం చేయించటం బాగా వస్తుంది కదా! మంచి వ్యాపారస్తుడు ఎవరు అంటే వచ్చినవారు ఎవరైనా వ్యాపారం చేయకుండా వెళ్ళకూడదు. అయితే మీరు భగవంతునితో వ్యాపారం చేయించకుండా కేవలం వస్త్రాల యొక్క లేదా సరుకుల యొక్క వ్యాపారం చేయిస్తున్నారా? వ్యాపారస్తులు చాలా మంది ఆత్మలను సహయోగిగా చేయవచ్చు. సహయోగి నుండి నెమ్మది నెమ్మదిగా యోగి అయిపోతారు. కనుక ఈ సంవత్సరం అందరినీ సహయోగి జాబితాలోకి తీసుకురావాలి. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఎంతమంది ఆత్మలకు సందేశం ఇచ్చారు, ఎంతమందిని సహయోగిగా తయారుచేసారు అనేది బాబా చూస్తారు. సరేనా? చేస్తారా? సంఖ్యను పెంచండి అని దాదీ అంటున్నారు కదా కనుక ప్రతి వ్యాపారస్తుడు సంఖ్యను పెంచగలరు. సరే కదా? ఇప్పుడు బాప్‌దాదా కూడా ఫలితం చూస్తారు. బాప్‌దాదాకి ఏమి తెలుస్తుంది అనుకోకండి.

Created by Universal Document Converter

బాప్‌దాదా చూస్తారు, వతనం నుండి కూడా చూడగలరు. మిమ్మల్ని అడగవలసిన అవసరం కూడా ఉండదు. అయితే వ్యాపారస్తులు అద్భుతం చేస్తారు కదా! మంచిది. ఎవరైతే మంచి పని చేస్తారో వారి నోట్లో గులాబ్‌జామ్ అని అంటారు కదా! అలాగే బాప్‌దాదా కూడా అంటున్నారు వ్యాపారం చేసేవారి నోటిలో గులాబ్‌జామ్. ఉందా నోట్లో మంచిది,కూర్చోండి.

ఇప్పుడు ఒక్క సెకనులో జ్ఞానసూర్యస్థితిలో స్థితులై నలువైపుల ఉన్న భయభీత ఆత్మలకు, అలజడి ఆత్మలకు సర్వ శక్తుల కిరణాలను వ్యాపింప చేయండి. చాలా భయభీతులుగా ఉన్నారు. వారికి శక్తినివ్వండి.తరంగాలను వెదజల్లండి. మంచిది. నలువైపుల ఉన్న పిల్లల యొక్క భిన్న, భిన్న ప్రియ స్మృతులు మరియు సమాచారంతో కూడిన ఉత్తరాలు, ఇ-మెయిల్స్ బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. మా యొక్క స్మృతులు, మా యొక్క స్మృతులు అంటూ ప్రతి ఒక్కరు అంటున్నారు. అయితే బాప్‌దాదా అంటున్నారు ప్రతి ఒక్క ప్రియమైన పిల్లల స్మృతి బాప్‌దాదాకి చేరుకుంది. దూరంగా కూర్చున్నా కానీ బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారులు. మా యొక్క ప్రియస్మృతులు, ప్రియస్మృతులు అంటూ ఎవరైతే మీ అందరికీ చెప్పారో వారందరివి బాప్‌దాదాకి చేరుకున్నాయి. ఇదే పిల్లల యొక్క ప్రేమ.బాబా యొక్క ప్రేమ పిల్లలని ఎగిరింప చేస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న అతి శ్రేష్ఠభాగ్యవంతులకు, కోట్లలో కొద్దిమంది అయిన విశేషాత్మలకు, సదా స్వమానంలో ఉండేవారికి, గౌరవాన్ని ఇచ్చేవారికి, సేవాధారి పిల్లలకు, సదా స్మృతిస్వరూపం నుండి సమర్ధ స్వరూప ఆత్మలకు, సదా స్థిరమైన అచంచలమైన స్థితి యొక్క ఆసనంపై స్థితులయ్యే సర్వశక్తిస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఈ సంవత్సరం సంతుష్టమణియై సదా సంతుష్టంగా ఉండాలి మరియు సర్వులను సంతుష్టం చేయాలి......17-10-03

ఈరోజు మనోభిరాముడైన బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్నటువంటి అంటే ఎదురుగా ఉన్నవారిని మరియు దూరంగా ఉంటూ కూడా సమీపంగా ఉన్న ప్రతి ఒక్క రాజకుమారులను, అతిప్రియమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు రాజా అందువలనే రాజకుమారులు. పరమాత్మ ప్రేమ, పాలన విశ్వంలో చాల కొద్దిమంది ఆత్మలకి మాత్రమే లభిస్తుంది. మీరందరు పరమాత్మ ప్రేమ మరియు పాలనకి అధికారులు. ప్రపంచంలోని ఆత్మలు భగవంతుడా రా... అంటూ పిలుస్తున్నారు కానీ మీరందరు పరమాత్మ ప్రేమని అనుభవం చేసుకుంటున్నారు. పరమాత్మ పాలనతో పాలింపబడుతున్నారు. ఇలా మీ యొక్క భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? చేసుకుంటున్నారా? బాప్‌దాదా పిల్లలందరినీ డబల్ రాజ్యాధికారులుగా చూస్తున్నారు. ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారులు మరియు భవిష్యత్తు రాజ్యం మీ జన్మసిద్ధ అధికారం. కనుక డబల్ రాజులు. అందరు రాజులు కదా! ప్రజలు కాదు కదా! అందరు రాజయోగులేనా లేదా ఎవరైనా ప్రజాయోగులు కూడా ఉన్నారా? ఎవరైనా ప్రజాయోగులు ఉన్నారా? వెనుక ఉన్నవారు రాజయోగులేనా? ఎవరు ప్రజాయోగులు కాదు కదా? పక్కాయేనా? రాజ్యాధికారి అంటే సర్వ స్థూల, సూక్ష్మ కర్మేంద్రియాలకు అధికారి ఎందుకంటే స్వరాజ్యం కదా? కనుక

Created by Universal Document Converter

బాప్‌దాదా చూస్తారు, వతనం నుండి కూడా చూడగలరు. మిమ్మల్ని అడగవలసిన అవసరం కూడా ఉండదు. అయితే వ్యాపారస్తులు అద్భుతం చేస్తారు కదా! మంచిది. ఎవరైతే మంచి పని చేస్తారో వారి నోట్లో గులాబ్‌జామ్ అని అంటారు కదా! అలాగే బాప్‌దాదా కూడా అంటున్నారు వ్యాపారం చేసేవారి నోటిలో గులాబ్‌జామ్. ఉందా నోట్లో మంచిది,కూర్చోండి.

ఇప్పుడు ఒక్క సెకనులో జ్ఞానసూర్యస్థితిలో స్థితులై నలువైపుల ఉన్న భయభీత ఆత్మలకు, అలజడి ఆత్మలకు సర్వ శక్తుల కిరణాలను వ్యాపింప చేయండి. చాలా భయభీతులుగా ఉన్నారు. వారికి శక్తినివ్వండి.తరంగాలను వెదజల్లండి. మంచిది. నలువైపుల ఉన్న పిల్లల యొక్క భిన్న, భిన్న ప్రియ స్మృతులు మరియు సమాచారంతో కూడిన ఉత్తరాలు, ఇ-మెయిల్స్ బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. మా యొక్క స్మృతులు, మా యొక్క స్మృతులు అంటూ ప్రతి ఒక్కరు అంటున్నారు. అయితే బాప్‌దాదా అంటున్నారు ప్రతి ఒక్క ప్రియమైన పిల్లల స్మృతి బాప్‌దాదాకి చేరుకుంది. దూరంగా కూర్చున్నా కానీ బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారులు. మా యొక్క ప్రియస్మృతులు, ప్రియస్మృతులు అంటూ ఎవరైతే మీ అందరికీ చెప్పారో వారందరివి బాప్‌దాదాకి చేరుకున్నాయి. ఇదే పిల్లల యొక్క ప్రేమ.బాబా యొక్క ప్రేమ పిల్లలని ఎగిరింప చేస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న అతి శ్రేష్టభాగ్యవంతులకు, కోట్లలో కొద్దిమంది అయిన విశేషాత్మలకు, సదా స్వమానంలో ఉండేవారికి, గౌరవాన్ని ఇచ్చేవారికి, సేవాధారి పిల్లలకు, సదా స్మృతిస్వరూపం నుండి సమర్థ స్వరూప ఆత్మలకు, సదా స్థిరమైన అచంచలమైన స్థితి యొక్క ఆసనంపై స్థితులయ్యే సర్వశక్తిస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఈ సంవత్సరం సంతుష్టమణియై సదా సంతుష్టంగా ఉండాలి మరియు సర్వులను సంతుష్టం చేయాలి......17-10-03

ఈరోజు మనోభిరాముడైన బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్నటువంటి అంటే ఎదురుగా ఉన్నవారిని మరియు దూరంగా ఉంటూ కూడా సమీపంగా ఉన్న ప్రతి ఒక్క రాజకుమారులను, అతిప్రియమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు రాజా అందువలనే రాజకుమారులు. పరమాత్మ ప్రేమ, పాలన విశ్వంలో చాల కొద్దిమంది ఆత్మలకి మాత్రమే లభిస్తుంది. మీరందరు పరమాత్మ ప్రేమ మరియు పాలనకి అధికారులు. ప్రపంచంలోని ఆత్మలు భగవంతుడా రా... అంటూ పిలుస్తున్నారు కానీ మీరందరు పరమాత్మ ప్రేమని అనుభవం చేసుకుంటున్నారు. పరమాత్మ పాలనతో పాలింపబడుతున్నారు. ఇలా మీ యొక్క భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? చేసుకుంటున్నారా? బాప్‌దాదా పిల్లలందరినీ డబల్ రాజ్యాధికారులుగా చూస్తున్నారు. ఇప్పుడు కూడా స్వరాజ్యధికారులు మరియు భవిష్యత్తు రాజ్యం మీ జన్మసిద్ధ అధికారం. కనుక డబల్ రాజులు. అందరు రాజులు కదా! ప్రజలు కాదు కదా! అందరు రాజయోగులేనా లేదా ఎవరైనా ప్రజాయోగులు కూడా ఉన్నారా? ఎవరైనా ప్రజాయోగులు ఉన్నారా? వెనుక ఉన్నవారు రాజయోగులేనా? ఎవరు ప్రజాయోగులు కాదు కదా? పక్కాయేనా? రాజ్యాధికారి అంటే సర్వ స్థూల, సూక్ష్మ కర్మేంద్రియాలకు అధికారి ఎందుకంటే స్వరాజ్యం కదా? కనుక

Created by Universal Document Converter

అప్పుడప్పుడు రాజుగా అవుతున్నారా లేదా సదా రాజుగా ఉంటున్నారా? ముఖ్యమైన మీ మనస్సు,బుద్ధి, సంస్కారాలకు కూడా అధికారిగా ఉంటున్నారా? స్వరాజ్యం అనేది సదా ఉంటుందా లేక ఒక రోజు ఉండి రెండవరోజు ఉండటంలేదా? రాజ్యం అంటే సదా ఉంటుంది కదా! కనుక సదా స్వరాజ్యాధికారి అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలపై అధికారం ఉండాలి. సదా ఉందా? సదా ఉందా అంటే ఉంది అనటంలేదు. అప్పుడప్పుడు మనస్సు మిమ్మల్ని నడిపిస్తుందా లేక మీరు మనస్సుని నడిపిస్తున్నారా? అప్పుడప్పుడు మనస్సు యజమానిగా అవుతుందా? సదా స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారిగా అవుతారు.

సదా పరిశీలన చేసుకోండి - ఎంత సమయం, ఎంత శక్తితో మీ కర్మేంద్రియాలపై మనస్సు, బుద్ధి, సంస్కారాలపై ఇప్పుడు అధికారిగా అవుతారో అంతగానే భవిష్యత్తులో రాజ్యాధికారం లభిస్తుంది. ఒకవేళ ఇప్పుడు పరమాత్మ పాలన, పరమాత్మ చదువు, పరమాత్మ శ్రీమతం ఆధారంగా ఈ సంగమయుగం యొక్క ఒక జన్మలో సదా అధికారిగా కాకపోతే 21 జన్మలు ఏవిధంగా రాజ్యాధికారిగా అవుతారు? లెక్క ఉంది కదా! ఈ సమయం యొక్క స్వరాజ్యం అంటే స్వయానికి రాజుగా అవ్వటం ద్వారానే 21 జన్మలు గ్యారంటీగా రాజుగా అవుతారు. నేనెవరు మరియు ఏవిధంగా అవుతాను ఇలా వర్తమానం యొక్క అధికారం ద్వారా మీ యొక్క భవిష్యత్తు స్వయమే తెలుసుకోవచ్చు.

ఆలోచించుకోండి - విశేషాత్మలైన మీ యొక్క ఆది,అనాది పెర్సనాల్టీ మరియు రాయల్టీ ఎంత ఉన్నతమైనది! అనాది రూపంలో కూడా ఆత్మలైన మీరు పరంధామంలో ఉన్నప్పుడు కూడా మీరు విశేష మెరుపుతో మెరుస్తూ ఉంటారు.ఆ మెరుపు యొక్క పెర్సనాల్టీ మరియు రాయల్టీ ఎంత ఉన్నతమైనది! అది మీకు కనిపిస్తుందా? పరంధామంలో బాబా వెంట ఆత్మ రూపంలో కూడా ఉంటున్నారు మరియు సమీపంగా కూడా ఉంటున్నారు. ఆకాశంలో కూడా కొన్ని కొన్ని నక్షత్రాలు చాలా మెరుస్తూ కనిపిస్తాయి కదా! అదేవిధంగా మీరు కూడా పరంధామంలో విశేషంగా బాబా వెంట మరియు విశేషంగా మెరిసే నక్షత్రాలుగా ఉంటారు. పరంధామంలో కూడా మీరు బాబాకి సమీపంగా ఉంటారు మరియు సత్యయుగంలో కూడా దేవాత్మలైన మీ యొక్క పర్సనాలిటీ మరియు రాయల్టీ ఎంత ఉన్నతమైనది! మొత్తం కల్పం అంతా తిరిగి రండి - ధర్మాత్మలు, మహాత్మలు, ధర్మపితలు, అభినేతలు అనేకమంది వచ్చారు సత్యయుగంలో దేవాత్మలైన మీకున్నంత పెర్సనాలిటీ వారెవరికైనా ఉందా? మీ యొక్క దేవతాస్వరూపం ఎదురుగా వస్తుందా? వస్తుందా ఏదా మేము అవుతామో లేదో తెలియదు అనుకుంటున్నారా? పక్కా కదా? మీ యొక్క దేవతాస్వరూపాన్ని ఎదురుగా తెచ్చుకోండి మరియు చూసుకోండి. మీ పెర్సనాల్టీ ఎదురుగా వచ్చిందా? ఎంత ఉన్నతస్థితి ఉంటుంది! ప్రకృతి కూడా పెర్సనాల్టీతో ఉంటుంది. పక్షులు, వృక్షాలు, ఫలాలు, పువ్వులు అన్నీ పెర్సనాల్టీగా ఉంటాయి. మంచిది. ఇంకా క్రిందికి వచ్చి మీ యొక్క పూజ్యస్వరూపం చూసుకోండి. మీకు పూజ జరుగుతుంది. డబల్‌విదేశీయులు పూజ్యులుగా అవుతారా లేదా భారతవాసీయులే అవుతారా? మీరు దేవీదేవతలుగా అవ్వరా? దేవీలలో కూడా కాళీరూపంగా కాదు. కానీ దేవతల యొక్క మందిరాలు చూడండి, మీ యొక్క పూజ్య స్వరూపానికి ఎంత రాయల్టీ మరియు పెర్సనాలిటీ ఉంది! విగ్రహం 4 అడుగులు లేదా 5 అడుగులు ఎత్తు ఉంటుంది అంతే కానీ మందిరాలు ఎంత పెద్దగా తయారుచేస్తారు! ఇదే రాయల్టీ మరియు పెర్సనాల్టీ. ఈ


Created by Universal Document Converter

రోజుల్లో ఎంత ప్రధానమంత్రి అయినా, రాజైనా కానీ వారి విగ్రహాన్ని దీనంగా ఎండలో తయారుచేసి పెడుతున్నారు. కానీ మీ పూజ్యస్వరూపం యొక్క పెర్సనాల్టీ ఎంత గొప్పది! గొప్పదే కదా? కుమారీలు కూర్చున్నారు కదా! మీ యొక్క రాయల్టీ కదా? మరలా అంతిమంలో కూడా సంగమయుగంలో కూడా మీ రాయల్టీ ఎంత ఉన్నతమైనది! బ్రాహ్మణ జీవితం యొక్క పెర్సనాల్టీ ఎంత ఉన్నతమైనది! డైరెక్ట్ భగవంతుడు మీ యొక్క బ్రాహ్మణజీవితంలో రాయల్టీ మరియు పెర్సనాల్టీ నింపారు. బ్రాహ్మణజీవితం యొక్క చిత్రకారుడు ఎవరు? స్వయం బాబా. బ్రాహ్మణజీవితం యొక్క పెర్సనాల్టీ, రాయల్టీ ఏమిటి? పవిత్రతయే రాయల్టీ. అవును కదా! ఇక్కడ కూర్చున్న బ్రాహ్మణాత్మలందరిలో పవిత్రత యొక్క రాయల్టీ ఉంది కదా! అవును అని చేతులు ఊపండి. వెనుక ఉన్నవారు చేతులు ఎత్తుతున్నారు మీరు వెనుక లేరు, ఎదురుగా ఉన్నారు. వెనుక ఉన్న వారిపై స్వతహాగా దృష్టి వెళ్తుంది, ముందు కూర్చున్న వారిని ప్రత్యేకంగా చూడవలసి వస్తుంది. వెనుక ఉన్నవారు స్వతహాగా కనిపిస్తారు. పవిత్రత యొక్క పెర్సనాల్టీ సదా ఉంటుందా? అని పరిశీలన చేసుకోండి. మనసా, వాచా, కర్మణా, వృత్తి,దృష్టి మరియు కృతి అన్నింటిలో పవిత్రత ఉందా?

మనసా పవిత్రత అంటే సదా మరియు సర్వుల పట్ల శుభభావన, శుభకామన ఉండాలి. ఆ ఆత్మ ఎలా ఉన్నా కానీ పవిత్రత యొక్క రీవి గల మనస్సు అంటే సర్వుల పట్ల శుభభావన, శుభకామన, కళ్యాణం యొక్క భావన, దయాభావన, దాత భావన ఉండాలి.దృష్టిలో సదా ప్రతి ఒక్కరిలో ఆత్మిక స్వరూపం కనిపించాలి లేదా ఫరిస్తా స్వరూపం కనిపించాలి. వారు ఫరిస్తాగా అవ్వకపోయినా కానీ మన యొక్క దృష్టిలో ఫరిస్తా స్వరూపం మరియు ఆత్మిక స్వరూపమే ఉండాలి.

కృతి అంటే సంపర్కంలోకి రావటం, సంబంధంలోకి రావటం దీనిలో సదా సర్వులకు స్నేహం ఇవ్వాలి, సుఖం ఇవ్వాలి. ఇతరులు స్నేహం ఇచ్చినా, ఇవ్వకపోయినా కానీ నా యొక్క కర్తవ్యం - స్నేహం ఇవ్వాలి మరియు స్నేహిగా చేయాలి, సుఖం ఇవ్వాలి అని భావించండి. సూక్తి ఉంది కదా - దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి అని. ఇవ్వకూడదు, తీసుకోకూడదు. ఇచ్చేవారు మీకు ఎప్పుడైనా దు:ఖం ఇచ్చినా కానీ మీరు సుఖం యొక్క స్వరూపంలోనే చూడండి. పడిపోయిన వారిని పడేయకూడదు. పడిపోయిన వారిని ఉన్నతంగా తీసుకువెళ్ళాలి. వారు పరవశం అయ్యి దు:ఖం ఇస్తున్నారు పడిపోయారు కదా! వారిని ఇంకా పడేయకూడదు మరియు వారిని స్నేహంతో ఉన్నతంగా పైకి తీసుకురావాలి. దీనిలో కూడా ముందుగా ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించాలి. మీ యొక్క సహయోగులు, సేవా సహయోగులను, బ్రాహ్మణ పరివారం యొక్క సహయోగులందరినీ ఉన్నతంగా చేయండి. వారు తమ యొక్క చెడుని చూపించినా కానీ మీరు వారి యొక్క విశేషతను చూడండి. అందరు నెంబర్ అనుసరించి ఉంటారు కదా! అందరు ఒకే నెంబర్‌లో ఉండరు కదా! 108 నెంబర్ కదా! అందరు నెంబర్‌వారీగా ఉంటారు కానీ నా యొక్క కర్తవ్యం ఏమిటి? ఇలా ఆలోచించకూడదు - నేను అష్టరత్నాలలోకి అయితే రాను కదా, బహుశా 108 లోకి వస్తానేమో వచ్చినా 108 లో చివరిలోకి వస్తే నాకు కూడా కొన్ని సంస్కారాలు ఉండిపోతాయి కదా అని కానీ ఇలా అనుకోకూడదు. ఇతరులకు సుఖం ఇస్తూ, ఇస్తూ ఉంటే మీ యొక్క సంస్కారం కూడా స్నేహిగా, సుఖీగా అయిపోతుంది. ఇది కూడా సేవ. ఈ సేవ మొదట ఇంటి నుండే అనగా బ్రాహ్మణపరివారం నుండే ప్రారంభించాలి. బాప్‌దాదాకి ఈరోజు ఒక

Created by Universal Document Converter

విషయం గురించి నవ్వు వస్తుంది. చెప్పమంటారా? చెప్తే మీకు కూడా నవ్వు వస్తుంది. బాప్‌దాదా పిల్లల యొక్క ఆట చూస్తూ ఉంటారు కదా! బాప్‌దాదా ఒక్క సెకనులో ఎప్పుడైనా ఏ సేవాకేంద్రం యొక్క టీ.వి అయినా చూస్తారు. అప్పుడప్పుడు ఒక్కో సేవాకేంద్రం యొక్క టీ.వి, అప్పుడప్పుడు విదేశం యొక్క టీ.వి, అప్పుడప్పుడు భారతవాసీయుల యొక్క టీ.వి స్విచ్ ఆన్ చేస్తారు. ఏమి చేస్తున్నారు అనేది తెలుస్తుంది ఎందుకంటే పిల్లలంటే ఇష్టం కదా! పిల్లలు కూడా సమానంగా అవ్వవలసిందే అని చెప్తున్నారు పక్కాయే కదా, సమానంగా అవ్వాలి. కుమారీలు సమానంగా అవ్వాలనుకుంటున్నారా లేదా డ్రామాలో ఎలా ఉంటే అలా, ఎలా అయినా పర్వాలేదు అనుకుంటు న్నారా? అలా కాదు, కుమారీలందరు సమానంగా అవ్వవలసిందే, చనిపోవలసి వచ్చినా, ఏది చేయవలసి వచ్చినా సమానంగా అవ్వవలసిందే. ఆలోచించుకుని చేతులు ఎత్తండి! ఎవరైతే చనిపోవలసి వచ్చినా, వంగవలసి వచ్చినా, సహించవలసి వచ్చినా, అనేక విషయాలు వినవలసి వచ్చినా బాబా సమానంగా అవుతాము అనేవారు చేతులు ఎత్తండి! కుమారీలు ఆలోచించుకుని ఎత్తండి! వీరికి ఫోటో తీయండి. కుమారీలు చాలా మంది ఉన్నారు. చనిపోవలసి వస్తుంది, వంగవలసి వస్తుంది. పాండవులు ఎత్తండి! సమానంగా అవ్వాలి, సమానంగా అవ్వకపోతే మజా రాదు. పరంధామంలో కూడా సమీపంగా ఉండలేరు. పూజలో కూడా తేడా వస్తుంది. సత్యయుగం యొక్క రాజ్యభాగ్యంలో కూడా తేడా వచ్చేస్తుంది. బ్రహ్మాబాబాపై మీకు ప్రేమ ఉంది కదా, డబల్ విదేశీయులకు అందరి కంటే ఎక్కువ ప్రేమ ఉంది. ఎవరికైతే బ్రహ్మాబాబాపై మనస్పూర్వకమైన ప్రేమ ఉందో వారు చేతులు ఎత్తండి! డబల్ విదేశీయులకు మనస్పూర్వకమైన ప్రేమ ఉందా? మంచిది. పక్కా ప్రేమ ఉంది కదా? అయితే ఇప్పుడు ఒక ప్రశ్న అడుగుతాను.

ఎవరితో అయితే ప్రేమ ఉంటుందో ఆ ప్రేమకి గుర్తు - వారికి ఏదైతే ఇష్టమనిపిస్తుందో ప్రేమించే వారికి కూడా అదే ఇష్టమనిపిస్తుంది. ఇద్దరి యొక్క సంస్కారాలు, స్వభావాలు, సంకల్పాలు కలిసినప్పుడే ప్రియంగా అనిపిస్తారు. కనుక బ్రహ్మాబాబాతో ప్రేమ ఉంటే 21 జన్మలు మొదటి జన్మ నుండి రెండవ జన్మలో, మూడవ జన్మలో వస్తే బావుండదు కానీ మొదటి జన్మ నుండి చివరి జన్మ వరకు భిన్న, భిన్న రూపాలలో వెంట ఉంటారు. వెంట ఎవరు ఉండగలరు? ఎవరైతే సమానంగా అవుతారో వారే వెంట ఉండగలరు. బ్రహ్మాబాబా నెంబర్‌వన్ ఆత్మ మరి బ్రహ్మాబాబా వెంట ఎవరు ఉండగలరు? నెంబర్‌వన్ అయినప్పుడే వెంట ఉండగలరు. అన్నింటిలో నెంబర్‌వన్ అవ్వాలి. మనస్సులో, వాచాలో, కర్మణాలో, వృత్తిలో, దృష్టిలో, కృతిలో అన్నింటిలో నెంబర్‌వన్ అవ్వాలి. కనుక నెంబర్‌వన్‌గా ఉన్నారా లేదా నెంబర్‌వారీగా ఉన్నారా? ఒకవేళ మీకు ప్రేమ ఉంటే ప్రేమ కొరకు ఏది బలిహారం చేయాలన్నా కష్టం అనిపించదు. చివరి జన్మ కలియుగం యొక్క అంతిమంలో దేహాభిమానం యొక్క ప్రేమ ఉన్నవారు ప్రేమ కొరకు ప్రాణాన్ని కూడా బలిహారం చేస్తున్నారు. మీరు బ్రహ్మాబాబాపై ప్రేమతో మీ యొక్క సంస్కారాలను పరివర్తన చేసుకోవటం ఇదేమైనా గొప్ప విషయమా? గొప్పవిషయమా ఏమటి? కాదు. కనుక ఈరోజు నుండి అందరి సంస్కారాలు పరివర్తన అయిపోయాయా! పక్కాయేనా? మరలా రిపోర్ట్ వస్తుంది. మీ యొక్క సహయోగులు వ్రాస్తారు. పక్కాయేనా? దాదీలు వింటున్నారు కదా! సంస్కారాలు మారిపోయాయి అంటున్నారా లేక సమయం పడుతుందా? ఏమిటి? మోహిని (అక్కయ్య) చెప్పండి! మారిపోతాయి కదా! అందరు మార్చుకుంటారు కదా? అమెరికా వారు మార్చుకుంటారు కదా? నవ్వు వచ్చే విషయం గురించి చెప్పలేదు. అది చెప్తాను. నవ్వు వచ్చే విషయం ఏమిటంటే -అందరు పురుషార్థం చాలా చేస్తున్నాము అంటున్నారు, బాప్‌దాదాకి కూడా అది చూసి దయ కూడా వస్తుంది, పురుషార్థం

Created by Universal Document Converter

చాలా చేస్తున్నారు, అప్పుడప్పుడు చాలా శ్రమ కూడా చేస్తున్నారు మరియు ఇంకా ఏమంటున్నారంటే – ఏం చేయము, మా సంస్కారం ఇంతే అంటున్నారు. సంస్కారం అని చెప్పి తమని తాము తేలిక చేసేసుకుంటున్నారు. మీరు ఈరోజు ఏదైతే మీ సంస్కారం అంటున్నారో అది మీ సంస్కారమా చూసుకోండి. మీరు ఆత్మ, ఆత్మే కదా! దేహం కాదు కదా! మరి ఆత్మ యొక్క సంస్కారం ఏమిటి? ఈరోజు మీరు ఏదైతే నాది అంటున్నారో అది మీదా లేదా రావణునిదా? ఎవరిది? మీది కాదు కదా! మరి నా సంస్కారం అని ఎందుకు అంటున్నారు? నా సంస్కారం ఇంతే అని అంటున్నారు కదా! ఈరోజు నుండి ఇది నా సంస్కారం అని అనకండి. అప్పుడప్పుడు గాలికి అక్కడక్కడ చెత్త అంతా ఎగిరి వస్తుంది కదా! అలాగే ఈ రావణుని వస్తువులు కూడా మన దగ్గరికి వచ్చాయి. మరి వాటిని నావి అని ఎలా అంటున్నారు! మీవా? కాదు కదా? కనుక ఇక ఎప్పుడు ఇలా అనకండి. ఎప్పుడైనా నాది అనే మాట వస్తే నేనెవరు, నా సంస్కారం ఏమిటి అనేది స్మృతి ఉంచుకోండి. దేహాభిమానంలో నా సంస్కారం అనేది వస్తుంది కానీ ఆత్మాభిమానిస్థితిలో నా సంస్కారం అనేది ఉండదు.కనుక ఇప్పుడు ఈ భాష కూడా పరివర్తన చేయండి. నా సంస్కారం అంటూ సోమరిగా అయిపోతున్నారు. నా భావం అది కాదు కానీ నా సంస్కారం అంటున్నారు మంచిది, ఇంకొక మాట ఏమంటున్నారు? నా స్వభావం అంటున్నారు. ఇప్పుడు నా స్వభావం అనే మాట ఎంతో బావుంటుంది. స్వ అనగా సదా మంచిగా ఉంటుంది. నా స్వభావం అంటే స్వయం యొక్క భావం మంచిగా ఉంటుంది. చెడుగా ఉండదు. నా స్వభావం, నా సంస్కారం అని ఏదైతే భాష వాడుతున్నారో దానిని మార్చుకోండి. ఎప్పుడైతే నాది అనే మాట వస్తుందో అప్పుడు నా యొక్క అసలైన సంస్కారం ఏమిటి? అనేది స్మృతి తెచ్చుకోండి. నా సంస్కారం అని ఎవరు మాట్లాడుతున్నారు? ఆత్మ మాట్లాడుతుందా? ఇలా ఆలోచించు కుంటే మీపై మీకే నవ్వు వస్తుంది కదా! నవ్వు వస్తుంది కదా? నవ్వు వస్తే ఏదైతే గొడవ పెడుతున్నారో అది సమాప్తి అయిపోతుంది. దీనినే బాష మార్చుకోవటం అంటే ప్రతి ఆత్మ పట్ల స్వమానం మరియు సన్మాన భావంతో ఉండటం.

స్వయం కూడా సదా స్వమానంలో ఉండండి మరియు ఇతరులను కూడా స్వమానంతో చూడండి. స్వమానంతో చూస్తే మీకు ఇష్టం లేని విషయాలు అంటే అప్పుడప్పుడు ఎవరైనా గొడవ పడితే మీకు ఇష్టమనిపిస్తుందా? ఇష్టమనిపించదు కదా? కనుక ఒకరినొకరు స్వమానం యొక్క దృష్టితో చూడండి. వీరు విశేషాత్మ, వీరు బాబా యొక్క పాలన పొందిన బ్రాహ్మణాత్మలు, వీరు కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో ఒక ఆత్మ.....ఇలా స్వమానంతో చూడాలి.

కేవలం ఒక విషయం చేయండి – మీ యొక్క నయనాలలో బిందువుని ఇముడ్చుకోండి చాలు. 1.బిందువుతో చూస్తున్నారు 2.బిందువుని ఇముడ్చుకోండి. అప్పుడు ఏమీ జరగదు. శ్రమ చేయవలసిన అవసరం కూడా ఉండదు. ఆత్మ, ఆత్మను చూస్తుంది, ఆత్మ ఆత్మతో మాట్లాడుతుంది...ఇలా ఆత్మికవృత్తి, ఆత్మికదృష్టి తయారుచేసుకోండి. ఏమి చేయాలో అర్థమైందా? ఇప్పుడు ఇక ఎప్పుడూ నా సంస్కారం అని అనకండి. స్వభావం అంటే స్వయం యొక్క భావంలో ఉండాలి. బాప్‌దాదా ఈ సీజన్ యొక్క మొదటి టర్న్‌లో, మీ అందరిదీ మొదటి టర్న్ కదా! ఎలాగైతే మొదటి టర్న్ తీసుకున్నారో అలాగే ఫలితం కూడా మొదటి నెంబర్‌లో ఇవ్వాలి. ఇవ్వాలి కదా! మరియు డబల్ విదేశీయులకు ఈ విశేషత జన్మ నుండే ఉంది. ఏది చేసినా పక్కాగానే చేస్తారు. సగం చేయరు, పక్కాగా చేస్తారు. అవునా లేక కాదా! అవును మరియు కాదు అనే దాని మధ్యలో ఊగటం లేదు కదా? బాబాకి బదులు ఇవ్వాలి కదా! ఈ సీజన్‌లో పూర్తి


Created by Universal Document Converter

సీజన్‌లో ఈరోజు నుండి మొదటి అవకాశం కనుక బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ఈ పూర్తి సంవత్సరం సీజన్ 6 నెలలు నడుస్తుంది కానీ పూర్తి సంవత్సరం ఎప్పుడు కలుసుకున్నా, ఎవరిని కలుసుకున్నా, పరస్పరంలో అయినా, ఇతర బయటి ఆత్మలతో అయినా కానీ ఎప్పుడు, ఎవరిని కలుసుకున్నా వారికి సంతుష్టత యొక్క సహయోగం ఇవ్వండి.

స్వయం కూడా సంతుష్టంగా ఉండండి మరియు ఇతరులను కూడా సంతుష్టం చేయండి. ఈ సీజన్ యొక్క స్వమానం - సంతుష్టమణి. సదా సంతుష్టమణి. అన్నయ్యలు కూడా మణియే. అంతే కానీ సంతుష్టమణ లేదా మణుడు అని ఉండదు కదా! మణి అంతే. ఒక్కొక్క ఆత్మ ప్రతి సమయం సంతుష్టమణిగా ఉండాలి మరియు స్వయం సంతుష్టంగా ఉంటే ఇతరులను కూడా సంతుష్టంగా చేయగలరు. సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. ఇష్టమేనా? కుమారీలకు ఇష్టమేనా? ఎవరికైతే ఇష్టమనిపిస్తుందో వారు చేసారు. కేవలం వినటంలో ఇష్టమనిపించటం కాదు. ఎవరైతే చేయటంలో ఇష్టపడుతున్నారో వారు చేతులు ఎత్తండి! చేతులు చూసి బాప్‌దాదా మనస్సు సంతోషం అయిపోతుంది. చాలా మంచిది,శుభాకాంక్షలు,శుభాకాంక్షలు. ఏది ఏమైనా కానీ స్వమానం యొక్క సీట్‌పై ఏకాగ్రంగా ఉండండి. భ్రమించకండి. అప్పుడప్పుడు ఒక సీట్‌పై, అప్పుడప్పుడు ఒక సీట్‌పై ఇలా కూర్చోకండి. మీ స్వమానం యొక్క సీట్‌పై ఏకాగ్రంగా ఉండండి మరియు ఏకాగ్రత యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఏదైనా విషయం వచ్చినా కార్టూన్ షో వలె చూడండి. కార్టూన్ షో చూడటం ఇష్టమనిపిస్తుంది కదా! సింహం వస్తుంది, మేక వస్తుంది...ఏది వచ్చినా కార్టూన్ షో. మీ యొక్క సీట్ నుండి అప్‌సెట్ అవ్వకండి. మజా వస్తుంది. మంచిది. సింహం వచ్చింది, కుక్క కూడా వచ్చింది, పిల్లి కూడా వచ్చింది, రానివ్వండి. మీరు చూస్తూ ఉండండి. బాప్‌దాదా చెప్పారు కదా - మీరందరు మీ స్వమానం యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉంటే అలజడి అవ్వరు. స్వమానం యొక్క గౌరవంలో ఉండటంలేదు అందువలనే అలజడి అవుతున్నారు. చిన్న పేపర్ పులి వంటి పరిస్థితి వస్తుంది అంతే అలజడి అయిపోతున్నారు. కనుక ఈసంవత్సరం ఏకాగ్రంగా అయ్యి స్వమానం యొక్క సీట్‌పై ఉండాలి. ఇలా ఉండాలి అని నాకు తెలుసు కానీ...విన్నాను కానీ...ఇలా అనకూడదు. వినటం మరియు తెలుసుకోవటం మంచిదే కానీ మిమ్మల్ని మీరు అంగీకరించి ఏకాగ్రంగా అయ్యి సీట్‌పై కూర్చోవాలి. అంగీకరించి నడవటంలేదు కేవలం వింటున్నారు,తెలుసుకుంటున్నారు. సీట్‌పై స్వరూపంగా అయ్యి కూర్చోండి.

(10 సంవత్సరాల నుండి ఉన్నవారు కూర్చున్నారు) ఇది కూడా చాలా అద్భుతం. 10 సంవత్సరాలు అమరంగా ఉన్నారు. అమరనాథ్ బాబా నుండి అమరభవ యొక్క వరదానం లభించింది. 10 సంవత్సరాల వారు చేతులు ఎత్తండి! 10 సంవత్సరాల వారికి బాప్‌దాదా నవరత్నాల మాల వేస్తున్నారు. నవరత్నాలు నిర్విఘ్నంగా చేయడానికి ఉంటాయి. అంటే అష్టశక్తులు మరియు బాబా సదా స్మృతిలో ఉండాలి. మంచిది. విదేశంలో ఉంటూ 10 సంవత్సరాలు దాటారంటే అమరులు అయిపోయారు కదా! ఇక ముందు ఏమౌతుందో అని ఆలోచిస్తున్నారా? మంచిది. 10 సంవత్సరాల నుండి ఉన్నవారు ఎవరైతే చేతులు ఎత్తారో వారికి వారి భవిష్యత్తు గురించి నిశ్చయం ఉందా లేక నడవగలమా లేక లేదా అని ఆలోచిస్తున్నారా? ఎవరైతే అంతిమం వరకు వెంట ఉంటాము, అమరంగా ఉంటాము, ఏది ఏమైనా హిమాలయ పర్వతాల వంటి పరిస్థితులు వచ్చినా పక్కాగా ఉంటాము అనేవారు చేతులెత్తండి! చాలా మంచిది. భారతవాసీయులు చేతులు ఎత్తారు. భారతవాసీయులు మేము పక్కా అని భావిస్తున్నారా? 10 సంవత్సరాల వారికి అనే కాదు కానీ అందరికీ నిశ్చయం ఉండాలి. ఏది ఏమైనా కానీ బాబా వెంట ఉంటాము, వెంటే

Created by Universal Document Converter

నడుస్తాము, వెంటే రాజ్యంలోకి వస్తాము అని పక్కాయే కదా! వెంట ఉంటారు కదా! బాబాని ఒంటరిగా వదిలేసి వెళ్ళకూడదు. ఒంటరిగా వెళ్తే మీకు కూడా మంచిగా అనిపించదు. బాబాకి కూడా ఇష్టం అనిపించదు. కనుక బాబాని వదలకూడదు.

ఏదైనా విషయం వస్తే మీరు మనస్సుతో బాబా,నా బాబా అనండి. బాబా హాజరైపోతారు. మీ సమస్యను పరిష్కరిస్తారు. మనస్సుతో చెప్పాలి. బాబా ఈ విషయం ఇది, బాబా ఇది చేయండి ...ఇలా మనస్సుతో చెప్తే బంధీ అయ్యి ఉంటారు. కానీ మనస్సుతో చెప్పండి అంతేకానీ అవసర సమయంలో స్మృతి చేసి తర్వాత మర్చిపోకండి. డబల్ విదేశీయులు తమ యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. మొదటి అవకాశం లభించింది మరియు విశేష అవకాశం లభించింది. పూర్తి సీజన్ బాబా చెప్పింది నిలుపుకుంటారు కదా! ఆలోచించేవారిగా కాదు, నిలుపుకునేవారిగా అవ్వాలి. ఎప్పుడైతే మీరు నా బాబా అన్నారో బాబా కూడా నా పిల్లలు అని అంటారు పక్కా వ్యాపారం అయ్యింది కదా! దాదీలు మంచిగా ఉన్నారు కదా! విదేశీయులను చూసి ఆనందం అనిపిస్తుంది కదా! చాలా ఆనందం అనిపిస్తుంది. దాదీకి చాలా ఉత్సాహం వస్తుంది.

ఒకవేళ ఏదైనా జరిగితే దాదీ అందరినీ ఇక్కడే కూర్చోపెడతారు అందరు హాజరుగా ఉంటారా లేక లండన్‌లో డైమండ్ హాల్ ఏమౌతుంది? అని ఆలోచిస్తారా? అలా ఉండకూడదు. అందరు ఎవరెడీగా ఉండాలి. ఒకవేళ బాప్‌దాదా అందరు వచ్చేయండి, ఏదీ ఆలోచించకండి, సేవ గురించి, సేవాకేంద్రం గురించి, సహయోగుల గురించి ఏదీ ఆలోచించకండి వచ్చేయండి అంటే వచ్చేస్తారా? (అలాగే వచ్చేస్తాము) అని చెప్పారు. మంచిది. ఆ రోజు కూడా వస్తుంది. వచ్చేయండి అని బాబా నుండి ఆర్డర్ వస్తుంది. ఎందుకంటే బాబాకి పిల్లలంటే ఇష్టం కదా! వేరు చేయరు. వెంట తీసుకువెళ్తారు. ఎవరైతే పక్కాగా ఉంటారో వారే ఉంటారు.

అందరు నిర్విఘ్నంగా అయిపోయారు కదా! ఇప్పుడు ఏ మూల ఏ విఘ్నం లేదు కదా! ఇప్పుడు లోపల ఏదైనా విఘ్నం ఉందా? లేదు కదా? అందరు నిర్విఘ్నులే కదా? ఈరోజు ఇక్కడ అన్నీ వదిలేసి వెళ్ళాలి. ఓంశాంతి భవనం కదా!ఓంశాంతి అయిపోతాయి. ఏమి చేయాలి? ముళ్ళుని వెంటనే తొలగించాలి. ఒకవేళ తొలగించకపోతే కాలునే తొలగించాల్సి ఉంటుంది. అలాగే విఘ్నాన్ని వెంటనే సమాప్తి చేయండి. మీ వాస్తవిక సంస్కారాలను ప్రత్యక్షం చేయండి.

**నలువైపుల ఉన్నటువంటి రాజకుమారులైన పిల్లలకు, సర్వ స్నేహి, సహయోగి, సమానంగా అయ్యే పిల్లలకు, సదా మీ యొక్క శ్రేష్టస్వభావం మరియు సంస్కారాన్ని స్వరూపంలో ప్రత్యక్షం చేసే పిల్లలకు, సదా సుఖం మరియు సర్వులకు స్నేహం ఇచ్చే పిల్లలకు, సదా సంతుష్టమణిగా అయ్యి సంతుష్టత యొక్క కిరణాలను వ్యాపింపచేసేవారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# మనస్సుని ఏకాగ్రం చేసి ఏకాగ్రతాశక్తి ద్వారా ఫరిస్తాస్థితి యొక్క అనుభవం చేసుకోండి....15-11-03

ఈరోజు సర్వఖజానాల యజమాని నలువైపుల ఉన్నటువంటి తన యొక్క సంపన్న పిల్లలను చూస్తున్నారు. ప్రతి పిల్లవాడిని సర్వఖజానాలకు యజమానిగా చేసారు. ఎవరు ఇవ్వలేనటువంటి ఖజానా లభించింది. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు ఖజానాలతో సంపన్నంగా అనుభవం చేసుకుంటున్నారా? అన్నింటికంటే శ్రేష్ఠ ఖజానాలు – జ్ఞానఖజానా,శక్తుల ఖజానా, గుణాల ఖజానా, వెనువెంట బాబా మరియు సర్వ బ్రాహ్మణాత్మల ద్వారా ఆశీర్వాదాల ఖజానా. ఈ అన్ని ఖజానాలు లభించాయా? అని పరిశీలన చేసుకోండి. సర్వఖజానాలతో సంపన్నంగా అయిన ఆత్మ యొక్క గుర్తు – సదా వారి నయనాల ద్వారా నడవడిక ద్వారా ఇతరులకు కూడా సంతోషం అనుభవం అవుతుంది. వారి సంపర్కంలోకి ఎవరు వచ్చినా ఈ ఆత్మ అలౌకిక సంతోషంతో, అతీతంగా కనిపిస్తుంది అని అనుభవం చేసుకుంటారు. మీ యొక్క సంతోషాన్ని చూసి ఇతరాత్మలు కూడా కొంత సమయం సంతోషం యొక్క అనుభవం చేసుకుంటారు. ఏవిధంగా అయితే బ్రాహ్మణాత్మలైన మీ యొక్క తెల్ల దుస్తులు అందరికీ ఎంతో ప్రియంగా, అతీతంగా అనిపిస్తాయి కదా! వాటి ద్వారా స్వచ్ఛత, నిరాడంబరత మరియు పవిత్రత అనుభవం అవుతుంది. దూరం నుండే వీరు బ్రహ్మాకుమారీ, కుమారులు అని అనుభవం చేసుకుంటారు. అదేవిధంగా బ్రాహ్మణాత్మలైన మీ యొక్క నడవడిక మరియు ముఖం ద్వారా సంతోషం యొక్క మెరుపు, అదృష్టం యొక్క చిత్రం కనిపిస్తుందా?

ఈరోజుల్లో సర్వాత్మలు చాలా దు:ఖీగా ఉన్నారు. అటువంటి ఆత్మలు మీ సంతోషం యొక్క ముఖం చూసి, నడవడిక చూసి ఒక ఘడియ అయినా సంతోషం యొక్క అనుభవం చేసుకోవాలి. ఎలా అయితే దాహంతో ఉన్న ఆత్మలకు ఒక్క నీటి బిందువు దొరికినా ఎంతో సంతోషం అవుతారు అదేవిధంగా సంతోషం యొక్క బిందువు ఆత్మలకు చాలా అవసరం. ఇలా సర్వ ఖజానాలతో సదా సంపన్నంగా ఉన్నారా? ప్రతి బ్రాహ్మణాత్మ స్వయాన్ని సర్వ ఖజానాలతో నిండుగా అనుభవం చేసుకుంటున్నారా? లేక అప్పుడప్పుడు అనుభవం చేసుకుంటున్నారా? ఖజానా అవినాశి, ఇచ్చేటువంటి దాత కూడా అవినాశి కనుక అవినాశిగా ఉండాలి ఎందుకంటే బ్రాహ్మణాత్మలైన మీకు లభించిన ఈ అలౌకిక సంతోషం మొత్తం కల్పంలో ఎవరికీ లభించదు. ఇప్పటి యొక్క ఈ అలౌకిక సంతోషం అర్ధకల్పం ప్రాలబ్ధ రూపంలో నడుస్తుంది. కనుక సంతోషంగా ఉన్నారా? అందరూ సంతోషంగా ఉన్నారా? దీనిలో అందరు చేతులు ఎత్తారు. మంచిది, సదా సంతోషంగా ఉంటున్నారా? అప్పుడప్పుడు సంతోషం మాయం అయిపోవటంలేదు కదా? అప్పుడప్పుడు మాయం అయిపోతుందా? సంతోషంగా ఉంటున్నారు కానీ సదా సంతోషంగా, ఏకీరసంగా ఉండటంలో తేడా వచ్చేస్తుంది. సంతోషంగా ఉంటున్నారు కానీ శాతంలో తేడా వచ్చేస్తుంది. బాప్‌దాదా ఆటోమేటిక్ టీ.విలో పిల్లలందరి యొక్క ముఖాన్ని చూస్తూ ఉంటారు. బాబాకి ఏమి కనిపిస్తుంది? ఒక రోజు మీరు కూడా మీ సంతోషం యొక్క చార్ట్ పరిశీలన చేసుకోండి. అమృతవేళ నుండి రాత్రి వరకు ఒకే శాతంలో సంతోషం ఉంటుందా? లేదా మారిపోతుందా? ఇలా పరిశీలించుకోవటం వస్తుంది కదా? ఈరోజుల్లో వైజ్ఞానికులు కూడా

Created by Universal Document Converter

చెకింగ్ మిషనరీ చాలా తీవ్రంగా తయారుచేసారు కదా! మీరు కూడా పరిశీలన చేసుకుని అవినాశిగా చేసుకోండి. బాప్‌దాదా కూడా పిల్లలందరి యొక్క వర్తమాన పురుషార్థాన్ని పరిశీలన చేసారు. అందరు పురుషార్థం చేస్తున్నారు కానీ కొంతమంది శక్తిశాలిగా చేస్తున్నారు, కొంతమంది శక్తిననుసరించి చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా అందరి మనస్సు యొక్క స్థితిని పరిశీలన చేసారు ఎందుకంటే ముఖ్యమైనది - మన్మనాభవ. సేవలో కూడా చూస్తే మనసాసేవ చాలా శ్రేష్ఠమైనది. మనస్సుని జయించిన వారే విశ్వాన్ని జయిస్తారు అని అంటారు కదా! కనుక బాబా మనస్సు యొక్క స్థితిని పరిశీలన చేసారు. ఏమి చూసి ఉంటారు? మనస్సుకి యజమానిగా అయ్యి మనస్సుని నడిపిస్తున్నారు కానీ అప్పుడప్పుడు మనస్సు కూడా మిమ్మల్ని నడిపిస్తుంది. మనస్సు పరవశం కూడా చేస్తుంది. బాప్‌దాదా చూసారు - మనస్సుపై సంలగ్నత పెడుతున్నారు కానీ మనస్సు యొక్క స్థితి ఏకాగ్రం అవ్వటంలేదు. వర్తమాన సమయంలో మనస్సు యొక్క ఏకాగ్రత ఏకీరసస్థితిని అనుభవం చేయిస్తుంది. ఇప్పుడు బాబా ఫలితంలో చూస్తే మనస్సుని ఏకాగ్రం చేయాలనుకుంటున్నారు కానీ మధ్యమధ్యలో భ్రమిస్తుంది. ఏకాగ్రతాశక్తి అవ్యక్త ఫరిస్తాస్థితి యొక్క అనుభవం సహజంగా చేయిస్తుంది. మనస్సు వ్యర్థ విషయాలలో, వ్యర్థ సంకల్పాలలో, వ్యర్థ వ్యవహారంలో భ్రమిస్తుంది. కొంతమందికి శరీరంతో ఏకాగ్రంగా కూర్చునే అలవాటు ఉండదు, కొంత మందికి ఉంటుంది అలాగే మనస్సుని కూడా ఎక్కడ కావాలంటే అక్కడ, ఎలా కావాలంటే అలా, ఎంత సమయం కావాలంటే అంత సమయం ఏకాగ్రం చేసినప్పుడే మనస్సు మన వశంలో ఉన్నట్లు. ఏకాగ్రతాశక్తి, యజమానిస్థితి సహజంగా నిర్విఘ్నంగా చేస్తుంది. యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. ఏకాగ్రతాశక్తి ద్వారా స్వతహాగానే ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అనుభవం అవుతుంది. స్వతహాగా ఉంటుంది, శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. ఏకాగ్రతాశక్తి ద్వారా స్వతహాగానే ఏకీరస ఫరిస్తాస్థితి యొక్క అనుభవం అవుతుంది. బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా కనుక బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం అంటే ఫరిస్తాగా అవ్వటం. ఏకాగ్రతాశక్తి ద్వారా స్వతహాగానే సర్వుల పట్ల స్నేహం, కళ్యాణం, స్వమానం యొక్క వృత్తి ఉంటుంది. ఎందుకంటే ఏకాగ్రత అంటే స్వమానం యొక్క స్థితి, ఫరిస్తాస్థితియే స్వమానం.

బ్రహ్మాబాబాని చూసారు కదా, వర్ణన కూడా చేస్తున్నారు, సంపన్నత యొక్క సమయం సమీపంగా వచ్చినప్పుడు ఏమి కనిపించింది? నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తాగా కనిపించేవారు. దేహాభిమానానికి అతతంగా కనిపించే వారు. దేహం యొక్క ఫీలింగ్ వచ్చేదా? కర్మ చేస్తూ, మాట్లాడుతూ, డైరెక్షన్ ఇస్తూ కూడా ఉత్సాహ, ఉల్లాసాలు పెంచుతూ కూడా దేహానికి అతీతంగా, సూక్ష్మ ఫరిస్తారూపం యొక్క అనుభూతి చేయించారు. బ్రహ్మాబాబా మాట్లాడుతూ, మాట్లాడుతూ కూడా బాబా ఇక్కడ లేరు అనే అనుభవం అయ్యేది అలాగే బాబా చూస్తున్నారు కానీ ఇది స్థూలదృష్టి కాదు అలౌకిక దృష్టి అని అనుభవం అయ్యేది. బాబా దేహాభిమానానికి అతీతంగా ఉండేవారు కనుక ఇతరులకు కూడా దేహం యొక్క అభిమానం రాలేదు. అతీతంగా కనిపించేవారు. దీనినే దేహంలో ఉంటూ ఫరిస్తా స్వరూపంగా అవ్వటం అంటారు. ప్రతి విషయంలో, వృత్తిలో, దృష్టిలో,కర్మలో అతీతస్థితి అనుభవం అవ్వాలి. వీరు మాట్లాడుతున్నారు కానీ అతీతంగా, ప్రియంగా మాట్లాడు తున్నారు, ఆత్మిక ప్రేమతో మాట్లాడుతున్నారు అని ఇలా స్వయం కూడా ఫరిస్తాస్థితి యొక్క అనుభవం చేసుకోవాలి మరియు ఇతరులు కూడా అనుభవం చేసుకోవాలి ఎందుకంటే

Created by Universal Document Converter

ఫరిస్తాగా కాకుండా దేవతగా కాలేరు. ఫరిస్తా నుండి దేవతగా అవుతారు.నెంబర్‌వన్ బ్రహ్మ ఆత్మ కూడా ప్రత్యక్ష రూపంలో ఫరిస్తా జీవితం యొక్క అనుభవం చేయించింది మరియు ఫరిస్తాగా అయ్యింది. ఆ ఫరిస్తా రూపంతో మీరందరు కూడా ఫరిస్తాగా అయ్యి పరంధామం వెళ్ళాలి. దీని కొరకు మనస్సు యొక్క ఏకాగ్రతపై ధ్యాస పెట్టండి. మనస్సుని ఆజ్ఞతో నడిపించండి. చేయాలనుకుంటే మనస్సు ద్వారా కర్మ చేస్తారు మీరు చేయాలను కోలేదు కానీ మనస్సు చేయండి అని చెప్తుందంటే అది యజమానిస్థితి కాదు. ఇప్పుడు కొంతమంది పిల్లలు అనుకోలేదు కానీ అయిపోయింది, ఆలోచించలేదు కానీ అయిపోతుంది అంటున్నారు ఇదే మనస్సుకి వశీభూతం అయ్యే స్థితి. ఇలాంటి స్థితి మంచిగా అనిపించటంలేదు కదా! బ్రహ్మాబాబాని అనుసరించండి. బ్రహ్మాబాబా ఎదురుగా ఉన్నప్పుడు ఏవిధంగా అనుభవం అయ్యేది? ఫరిస్తా నిల్చుంది, ఫరిస్తా దృష్టి ఇస్తుంది అని అనుభవం అయ్యేది. మనస్సు యొక్క ఏకాగ్రతాశక్తి సహజంగా ఫరిస్తాగా చేస్తుంది. బ్రహ్మాబాబా కూడా పిల్లలకు ఇదే చెప్తున్నారు - సమానంగా అవ్వండి అని. శివబాబా నిరాకారిగా అవ్వండి అని చెప్తున్నారు, బ్రహ్మాబాబా ఫరిస్తాగా అవ్వండి చెప్తున్నారు కనుక అర్థమైందా? బాబా ఫలితంలో ఏమి చూసారు? మనస్సు యొక్క ఏకాగ్రత తక్కువగా ఉంది. మధ్యమధ్యలో మనస్సు బాగా తిరుగుతుంది, భ్రమిస్తుంది. ఎక్కడికి వెళ్ళకూడదో అక్కడికే వెళ్తుంది అంటే దానిని ఏమంటారు? భ్రమించటం అంటారు కదా? కనుక ఏకాగ్రతాశక్తిని పెంచుకోండి. యజమానిస్థితి యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. సెట్ అయ్యి ఉంటే అప్‌సెట్ అవ్వరు. సెట్ అవ్వటంలేదు కనుక అప్‌సెట్ అవుతున్నారు. రకరకాలైన శ్రేష్టస్థితులు అనే సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. దీనినే ఏకాగ్రతాశక్తి అంటారు.

బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా? ఎంత ప్రేమ ఉంది? చాలా ప్రేమ ఉంది కదా! ప్రేమకి బదులు ఏమి ఇచ్చారు? బాబాకి కూడా మీపై ప్రేమ ఉంది కనుక మీకు కూడా ప్రేమ ఉంది. బదులు ఏమి ఇచ్చారు? సమానంగా అవ్వటమే బదులు ఇవ్వటం. ఇది సీజన్ యొక్క మొదటి మిలనం. మొదటి మిలనానికి మొదటి నెంబర్‌లో వచ్చారు. బాప్‌దాదాకి కూడా ఎంత ఎక్కువ మంది పిల్లలు కనిపిస్తే అంత మంచిగా అనిపిస్తుంది. ఎంత హాల్ తయారుచేస్తే అంత మందే వస్తున్నారు కనుక ఇప్పుడు పెద్ద హాల్ తయారుచేస్తే చాలా మంది వస్తారు. ఇప్పుడు మొత్తం నిండిపోయింది కదా! మొత్తం నిండిపోయింది అంటే ఇంకా పెద్ద హాల్ తయారుచేయమని సైగ చేస్తున్నట్లు గుర్తు. ఇలా శ్రేష్టాత్మలతో హాల్ నిండుగా ఉంటే ఎంత బావుంటుంది! మధువనం అయినా, శాంతివనం అయినా, పాండవ భవనం అయినా ఖాళీ, ఖాళీగా ఉంటే బావుండదు కదా! నిండుగా ఉంటే మంచిగా అనిపిస్తుందా లేదా వారికి ఏకాంతం కావాలా? కావాలా ఏకాంతం? సంఘటన యొక్క మెరుపు మంచిగా అనిపిస్తుంది కదా? అయినప్పటికీ మధ్యలో ఏకాంతం కూడా లభిస్తుంది. డబల్ విదేశీయులు కూడా వచ్చారు. డబల్ విదేశీయులతో కూడా మధువనానికి శృంగారం వస్తుంది. ఇంటర్నేషనల్ అవుతుంది కదా! బాప్‌దాదా దాదీ యొక్క సంకల్పం విన్నారు (ఈరోజు ఉదయం క్లాస్‌లో దాదీజీ దేశ,విదేశాలలో సేవ తీవ్రంగా జరిగే సంకల్పం చేయించారు, ఏ గ్రామం అయినా, ఏ దేశం అయినా ఈ సంవత్సరం సందేశం నుండి వంచితం కాకూడదు. ఇటువంటి ప్లాన్ తయారుచేయండి అని చెప్పారు. సంకల్పం చేసారు కదా! మంచిది. విదేశీయులు పూర్తి చేస్తారో, భారతవాసీయులు చేస్తారో చూస్తాను. సందేశం అయితే అందాలి. మీకు బాబా


Created by Universal Document Converter

లభించారు, ఖజానా లభించింది, పాలన లభించింది మరి మీ సోదరి సోదరులకు తక్కువలో తక్కువ సందేశం అయినా లభించాలి. ఈ సంవత్సరం ధ్వని వ్యాపింపచేయుటంలో ఎంత ధైర్యంతో మరియు శక్తితో ఉంటారో చూస్తాను. డబల్ విదేశీయులకు చాలా ఉత్సాహం ఉంది. ఉంది కదా? మంచిది. ఒకరిని చూసి ఒకరికి ఉత్సాహం వస్తుంది. దాదీకి కూడా సంకల్పం వస్తుంది. బిజీ చేసే పద్ధతి మంచిగా వస్తుంది.మంచిది, నిమిత్తులు కదా! మంచిది, అందరు ఎగిరేకళలో ఉన్నారా? ఎగిరేకళ అనేది మొదటి కళ. నడిచేకళ, ఎక్కేటువంటి కళ ఇవి వేగంగా వెళ్ళే కళలు కాదు. ఎగిరేకళ మొదటిది మరియు వేగంగా తీసుకువెళ్ళే కళ కూడా అదే.

మాతలు ఏమి చేస్తారు? మాతలు తమ యొక్క పరివారాన్ని (కుటుంబ సభ్యులను) మేల్కొల్పండి. మాతలు ఎవరు నిందించేవిధంగా ఉండకూడదు. మాతల యొక్క సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ గ్రూప్‌లో అందరు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. ఇది చూసి బాప్‌దాదాకి సంతోషం అనిపిస్తుంది. కుమారీలు కూడా చాలా సంఖ్యలో వచ్చారు.కుమారులు తమ యొక్క పరివారాన్ని మేల్కొల్పండి. కుమారులు స్వప్నంలో కూడా పవిత్రతలో పరిపక్వంగా ఉండాలి. ఈ అద్భుతం చూపించాలి. బాప్‌దాదా విశ్వానికి ఛాలెంజ్ చేసి చెప్తారు.ఈ యువకుమారులు బ్రహ్మాకుమారులు అని. బ్రహ్మాకుమారులు కూడా మరియు శరీరంతో కూడా కుమారులు కనుక పవిత్రత యొక్క పరిభాష ప్రత్యక్షంలో చూపించాలి.మిమ్మల్ని పవిత్రత విషయంలో పరిశీలన చేయడానికి ఆర్డర్ చేయమంటారా? చేయమంటారా? దీనిలో చేతులు ఎత్తడంలేదు. పరిశీలన చేయడానికి మిషన్ ఉంటుంది. స్వప్నంలో కూడా అపవిత్రత రావడానికి ధైర్యం ఉండకూడదు. కుమారీలు కూడా ఈవిధంగా ఉండాలి. కుమారీ అంటే పూజ్యపవిత్ర కుమారీ. కుమారీ,కుమారులు బాప్‌దాదాకి ప్రామిస్ చేయండి. మాకు స్వప్నంలో కూడా అపవిత్రత రానివిధంగా పవిత్రంగా ఉంటాము అప్పుడు బాప్‌దాదా పవిత్రత యొక్క సెరమని చేస్తారు. అప్పుడప్పుడు కొద్దికొద్దిగా అపవిత్రత ఉంది ఇది బాప్‌దాదాకి తెలుసు. అపవిత్రత యొక్క అవిద్యాగా అవ్వాలి. ఎందుకంటే క్రొత్తజన్మ తీసుకున్నారు కదా! అపవిత్రత మీ వెనుకటి జన్మ విషయం. ఇది మరజీవాజన్మ. ఈ జన్మ జన్మతోనే బ్రహ్మాముఖం నుండి పవిత్రజన్మగా లభించింది. పవిత్రజన్మ యొక్క మర్యాద తప్పకుండా ఉండాలి. కుమారీ, కుమారులు ఈ జెండా ఎగురవేయాలి, పవిత్రంగా ఉంటాము, పవిత్రత యొక్క సంస్కారాలు విశ్వంలో వ్యాపింపచేస్తాము అనే ధ్వని రావాలి.కుమారీలు విన్నారా! కుమారీలు ఎంత మంది ఉన్నారో చూడండి! ఇప్పుడు ఈ ధ్వని కుమారీలు వ్యాపింపచేస్తారో, కుమారులు వ్యాపింపచేస్తారో చూస్తాను. బ్రహ్మాబాబాని అనుసరించండి. బ్రాహ్మణజీవితం అంటేనే అపవిత్రత యొక్క గుర్తులు కూడా ఉండకూడదు. మాతలలో కూడా మోహం ఉంటే అపవిత్రత ఉన్నట్లే. మాతలు కూడా బ్రాహ్మణులు కదా!

మాతలలో, కుమారీలలో, కుమారులలో అధర్ కుమారీ, కుమారులలో ఎవ్వరిలో అపవిత్రత ఉండకూడదు. బ్రాహ్మణులు అంటేనే పవిత్రాత్మలు. ఒకవేళ ఏదైనా అపవిత్ర కార్యం జరిగితే ఇది చాలా పాపం. ఈ పాపం యొక్క శిక్ష కూడా చాలా కఠినంగా ఉంటుంది. ఇది ఇలా నడుస్తూ నే ఉంటుంది అని అనుకోకండి. కొద్దిగా అయితే ఉంటుంది పర్వాలేదు అనుకోకండి. ఇది మొదటి సబ్జెక్ట్. నవీనత కూడా పవిత్రతయే. బ్రహ్మాబాబా కూడా పవిత్రత విషయం గురించే నిందలు పడ్డారు.అయిపోయింది పర్వాలేదు అనుకోకండి, ఇలా వదిలేది లేదు. దీనిలో సోమరిగా కాకండి.


Created by Universal Document Converter

ఏ బ్రాహ్మణాత్మ అయినా అనగా సమర్పణ అయిన వారైనా, సేవాధారులైనా, కుటుంబంలో ఉండేవారైనా ఈ విషయంలో తేడా వస్తే ధర్మరాజు కూడా వదిలేది లేదు. బ్రహ్మాబాబా కూడా ధర్మరాజుకి తోడు వస్తారు. కుమారీలు ఎక్కడ ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా మధువనంలో ఉంటున్నా కానీ సంకల్పమాత్రంగా గాయం అయినా చాలా పెద్దది. మనస్సుని పవిత్రంగా ఉంచుకోండి. తనువుని పవిత్రంగా ఉంచుకోండి అని పాట పాడతారు కదా! పాట ఉంది కదా! మనస్సు పవిత్రంగా ఉంటే జీవితం కూడా పవిత్రంగా ఉంటుంది. కనుక మనస్సులో అయినా తేలికగా అవ్వకండి. కొంచెమే కదా జరిగింది, ఏముందిలే అని అనుకోకండి. కొంచెం అయినా కానీ ఎక్కువే. బాప్‌దాదా అఫీషియల్‌గా (సూక్ష్మంగా) సైగ చేస్తున్నారు. ఈ విషయంలో తేడా ఉంటే రక్షించుకోలేరు. ఈ విషయం యొక్క లెక్కాచారాన్ని బాబా మంచిగా తీస్తారు. ఎవరైనా కానీ అందువలన జాగ్రత్తగా, ధ్యాసతో వినండి. అందరు ధ్యాసతో విన్నారా! రెండు చెవులతో వినండి. వృత్తిలో కూడా టచ్ అవ్వకూడదు. దృష్టిలో కూడా టచ్ అవ్వకూడదు, సంకల్పంలోనే లేకపోతే వృత్తి,దృష్టిలో ఎలా వస్తుంది! ఎందుకంటే సమయం యొక్క సంపన్నత సమీపంగా వస్తుంది. కనుక పూర్తిగా పవిత్రంగా అవ్వాలి. ఆ లెక్కతో చూస్తే ఇలాంటి విషయాలు తెల్ల కాగితంపై నల్లమచ్చ వంటివి.

**నలువైపుల ఉన్నటువంటి సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉండే పిల్లలకు, సదా అదృష్టం మరియు సంతోషవంతమైన ముఖం మరియు నడవడిక ద్వారా సంతోషం యొక్క బిందువుని ఇచ్చే విశ్వకళ్యాణకారి పిల్లలకు, సదా మనస్సుకి యజమానిగా అయ్యి ఏకాగ్రతాశక్తి ద్వారా మనస్సుని అదుపు చేసుకునే మనసాజీత్, జగత్‌జీత్ పిల్లలకు, సదా బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో ఉండే పవిత్ర బ్రాహ్మణాత్మలకు, సదా డబల్‌లైట్ అయ్యి ఫరిస్తాజీవితంలో బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బ్రహ్మాబాబా సమానమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. నలువైపుల ఉంటూ వినేటువంటి, స్మృతి చేసే పిల్లలందరికీ కూడా చాలా చాలా మనస్సు యొక్క ఆశీర్వాదాలతో కూడిన ప్రియస్మృతులు, అందరికీ నమస్తే.**

## నాలుగు సబ్జక్టులలో అనుభవం యొక్క అధికారిగా అయ్యి సమస్యను సమాధాన స్వరూపంలోకి పరివర్తన చేసుకోండి... 30-11-03

ఈరోజు బ్రాహ్మణప్రపంచం యొక్క రచయిత తన యొక్క నలువైపుల ఉన్నటువంటి బ్రాహ్మణ పిల్లలను చూస్తున్నారు. ఈ బ్రాహ్మణ ప్రపంచం చిన్న ప్రపంచం కానీ చాలా శ్రేష్టమైనది మరియు చాలా ప్రియమైనది. ఈ బ్రాహ్మణ ప్రపంచం మొత్తం విశ్వంలో విశేషాత్మల యొక్క ప్రపంచం.ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో ఒక ఆత్మ ఎందుకంటే తన యొక్క తండ్రిని తెలుసుకుంది మరియు బాబా యొక్క వారసత్వానికి అధికారిగా అయ్యింది. బాబా ఏవిధంగా అయితే ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా బాబాని గ్రహించి బాబా వారిగా అయ్యే ఆత్మలు కూడా విశేషాత్మలు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకు జన్మతోనే భాగ్యవిధాత బాబా


Created by Universal Document Converter

ఏ బ్రాహ్మణాత్మ అయినా అనగా సమర్పణ అయిన వారైనా, సేవాధారులైనా, కుటుంబంలో ఉండేవారైనా ఈ విషయంలో తేడా వస్తే ధర్మరాజు కూడా వదిలేది లేదు. బ్రహ్మాబాబా కూడా ధర్మరాజుకి తోడు వస్తారు. కుమారీలు ఎక్కడ ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా మధువనంలో ఉంటున్నా కానీ సంకల్పమాత్రంగా గాయం అయినా చాలా పెద్దది. మనస్సుని పవిత్రంగా ఉంచుకోండి. తనువుని పవిత్రంగా ఉంచుకోండి అని పాట పాడతారు కదా! పాట ఉంది కదా! మనస్సు పవిత్రంగా ఉంటే జీవితం కూడా పవిత్రంగా ఉంటుంది. కనుక మనస్సులో అయినా తేలికగా అవ్వకండి. కొంచెమే కదా జరిగింది, ఏముందిలే అని అనుకోకండి. కొంచెం అయినా కానీ ఎక్కువే. బాప్‌దాదా అఫీషియల్‌గా (సూక్ష్మంగా) సైగ చేస్తున్నారు. ఈ విషయంలో తేడా ఉంటే రక్షించుకోలేరు. ఈ విషయం యొక్క లెక్కాచారాన్ని బాబా మంచిగా తీస్తారు. ఎవరైనా కానీ అందువలన జాగ్రత్తగా, ధ్యాసతో వినండి. అందరు ధ్యాసతో విన్నారా! రెండు చెవులతో వినండి. వృత్తిలో కూడా టచ్ అవ్వకూడదు. దృష్టిలో కూడా టచ్ అవ్వకూడదు, సంకల్పంలోనే లేకపోతే వృత్తి,దృష్టిలో ఎలా వస్తుంది! ఎందుకంటే సమయం యొక్క సంపన్నత సమీపంగా వస్తుంది. కనుక పూర్తిగా పవిత్రంగా అవ్వాలి. ఆ లెక్కతో చూస్తే ఇలాంటి విషయాలు తెల్ల కాగితంపై నల్లమచ్చ వంటివి.

**నలువైపుల ఉన్నటువంటి సర్వ ఖజానాలతో సంపన్నంగా ఉండే పిల్లలకు, సదా అదృష్టం మరియు సంతోషవంతమైన ముఖం మరియు నడవడిక ద్వారా సంతోషం యొక్క బిందువుని ఇచ్చే విశ్వకళ్యాణకారి పిల్లలకు, సదా మనస్సుకి యజమానిగా అయ్యి ఏకాగ్రతాశక్తి ద్వారా మనస్సుని అదుపు చేసుకునే మనసాజీత్, జగత్‌జీత్ పిల్లలకు, సదా బ్రాహ్మణజీవితం యొక్క విశేషత అయిన పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో ఉండే పవిత్ర బ్రాహ్మణాత్మలకు, సదా డబల్‌లైట్ అయ్యి ఫరిస్తాజీవితంతో బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బ్రహ్మాబాబా సమానమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. నలువైపుల ఉంటూ వినేటువంటి, స్మృతి చేసే పిల్లలందరికీ కూడా చాలా చాలా మనస్సు యొక్క ఆశీర్వాదాలతో కూడిన ప్రియస్మృతులు, అందరికీ నమస్తే.**

## నాలుగు సబ్జెక్టులలో అనుభవం యొక్క అధికారిగా అయ్యి సమస్యను సమాధాన స్వరూపంలోకి పరివర్తన చేసుకోండి... 30-11-03

ఈరోజు బ్రాహ్మణప్రపంచం యొక్క రచయిత తన యొక్క నలువైపుల ఉన్నటువంటి బ్రాహ్మణ పిల్లలను చూస్తున్నారు. ఈ బ్రాహ్మణ ప్రపంచం చిన్న ప్రపంచం కానీ చాలా శ్రేష్టమైనది మరియు చాలా ప్రియమైనది. ఈ బ్రాహ్మణ ప్రపంచం మొత్తం విశ్వంలో విశేషాత్మల యొక్క ప్రపంచం.ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో ఒక ఆత్మ ఎందుకంటే తన యొక్క తండ్రిని తెలుసుకుంది మరియు బాబా యొక్క వారసత్వానికి అధికారిగా అయ్యింది. బాబా ఏవిధంగా అయితే ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా బాబాని గ్రహించి బాబా వారిగా అయ్యే ఆత్మలు కూడా విశేషాత్మలు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకు జన్మతోనే భాగ్యవిధాత బాబా


Created by Universal Document Converter

మస్తకంలో భాగ్యం యొక్క రేఖను గీసారు. అటువంటి శ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలు. ఈవిధమైన భాగ్యవాన్ ఆత్మలుగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? ఇంత ఉన్నతమైన ఆత్మికనషా అనుభవం అవుతుందా? ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క మనస్సులో ఉన్నటువంటి మనోభిరాముడు మనస్సు యొక్క ప్రేమ, మనస్సు యొక్క పాలన ఇస్తున్నారు. ఈ పరమాత్మ ప్రేమ మొత్తం కల్పంలో ఒకని ద్వారా మరియు ఒకే సమయంలో లభిస్తుంది. ఈవిధమైన ఆత్మికనషా ప్రతి కర్మలో ఉంటుందా? ఎందుకంటే మేము కర్మయోగి జీవితం కలిగిన విశేషాత్మలం అని మీరు విశ్వానికి ప్రతిజ్ఞ చేస్తున్నారు. కేవలం యోగం జోడించే యోగీలు కాదు, యోగీజీవితం కలిగినవారు. జీవితం అనేది సదాకాలికంగా ఉంటుంది. స్వతహాగా మరియు నిరంతరం ఉంటుంది. యోగీజీవితం అంటే 6 గంటలు, 8 గంటలు ఉండదు. యోగం అంటే స్మృతి. ఇది బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యం. జీవితం యొక్క లక్ష్యం స్వతహాగానే స్మృతి ఉంటుంది మరియు ఎటువంటి లక్ష్యమో అటువంటి లక్షణాలు స్వతాగానే వస్తాయి.

బాప్‌దాదా ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క మస్తకంలో మెరుస్తున్న భాగ్యం యొక్క సితారను చూస్తున్నారు. బాప్‌దాదా సదా ప్రతి పిల్లవాడిని శ్రేష్ఠ స్వమానధారిగా, స్వరాజ్యాధికారిగా చూస్తున్నారు. మీరందరు కూడా మిమ్మల్ని మీరు స్వమానధారి ఆత్మను, స్వరాజ్యాధికారి ఆత్మను – ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ ఒక సెకనులో నేను స్వమానధారి ఆత్మను ఇలా స్వమానం యొక్క జాబితా తీస్తే సెకనులో ఎంత జాబితా వస్తుంది! చాలా పెద్ద జాబితా అవుతుంది కదా! స్వమానం అభిమానాన్ని సమాప్తి చేస్తుంది. ఏవిధంగా అయితే సెకనులో లైట్ యొక్క స్విచ్ ఆన్ చేయటం ద్వారా అంధకారం తొలగిపోతుంది, అంధకారాన్ని తొలగించడానికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. అదేవిధంగా స్వమానం యొక్క స్మృతి స్విచ్ ఆన్ చేయటం ద్వారా రకరకాలైన దేహాభిమానం సమాప్తి చేసుకునేటందుకు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. స్వమానం యొక్క స్మృతి స్వరూపం అవ్వనంత వరకు శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. బాప్‌దాదా పిల్లల యొక్క ఆటను చూస్తున్నారు. స్వమానాన్ని మనస్సులో వర్ణన చేస్తున్నారు –నేను బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధి కారిని. ఇలా వర్ణన కూడా చేస్తున్నారు, ఆలోచిస్తున్నారు కానీ అనుభవం యొక్క సీట్‌పై సెట్ అవ్వటం లేదు.

ఏది ఆలోచిస్తున్నారో అది తప్పకుండా అనుభవం చేసుకోవాలి. ఎందుకంటే అన్నింటికంటే శ్రేష్ఠ అధికారం – అనుభవం యొక్క అధికారం. బాప్‌దాదా చూస్తున్నారు – పిల్లలు చాలా మంచిగా వింటున్నారు, చాలా మంచిగా ఆలోచిస్తున్నారు కానీ వినటం, ఆలోచించటం ఇది వేరే విషయం. అనుభవీ స్వరూపంగా అవ్వటం అనేది బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్ఠ అధికారం. ఇదే భక్తికి మరియు జ్ఞానానికి తేడా. భక్తిలో కూడా వినేటువంటి ఆనందంలో చాలా లీనమైపోతారు. ఆలోచిస్తారు కూడా కానీ అనుభవం చేసుకోలేరు. అనుభవీ స్వరూపం అనేది ఆత్మికనషాను అనుభవం చేయిస్తుంది. అనుభవం అనేది జీవితంలో ఎప్పుడు మర్చిపోరు, విన్నటువంటి విషయం, ఆలోచించిన విషయం మర్చిపోవచ్చు కానీ అనుభవం యొక్క అధికారం ఎప్పుడు తక్కువ అవ్వదు. బాప్‌దాదా పిల్లలకు ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు – భగవంతుడైన బాబా ద్వారా ఏదైతే విషయం విన్నారో ఆ విన్నటువంటి ప్రతి విషయం యొక్క అనుభవీమూర్తిగా అవ్వండి. అనుభవం అయిన విషయం వేల మంది కలిసి తొలగించాలని చూసినా తొలగించలేరు. ఏవిధంగా అయితే శరీరాన్ని

Created by Universal Document Converter

ధారణ చేస్తూనే నేను ఫలానా అని ఎంత పక్కాగా అనుభవం చేసుకుంటున్నారు! ఒకవేళ ఎవరైనా మీరు ఫలానా కాదు, ఫలానా అంటే అంగీకరిస్తారా? అదేవిధంగా ప్రతి స్వమానాన్ని అనుభవం చేసుకోవటం ద్వారా స్వమానాన్ని ఎప్పుడు మర్చిపోరు. కానీ బాప్‌దాదా చూసారు - ప్రతి స్వమానాన్ని అనుభవం చేసుకోవటంలో, ప్రతి విషయాన్ని అనుభవం చేసుకోవటంలో, నెంబర్‌వారీగా ఉన్నారు. ఎప్పుడైతే నేను ఆత్మని అని అనుభవం చేసుకున్నారో ఇక ఆత్మ తప్ప మీరు ఇంకేమిటి! దేహాన్ని అయితే నాది అంటున్నారు. కానీ నేను ఆత్మనే అంటున్నారు మరి ఇక దేహాభిమానం అనేది ఎక్కడి నుండి వచ్చింది! ఎందుకు వచ్చింది? కారణం ఏమిటంటే, నేను దేహాన్ని అనే వ్యతిరేక నషా 63 జన్మల నుండి పక్కా అయిపోయింది. యదార్ధ అభ్యాసాన్ని అనుభవంలో మర్చి పోతున్నారు. పిల్లలు శ్రమ చేయటం చూసి బాప్‌దాదాకి పిల్లలపై ప్రేమ వస్తుంది. పరమాత్మ పిల్లలు శ్రమ చేస్తున్నారు అని. కారణం ఏమిటంటే, అనుభవీమూర్తిగా అవ్వటంలో లోపం ఉంది. దేహాభిమానం యొక్క అభిమానంలో ఉన్నప్పుడు ఏది ఏమైనా, ఏ కర్మ చేస్తున్నా ఆ అభిమానాన్ని మర్చిపోతారా? బ్రాహ్మణజీవితం అంటే కర్మయోగిజీవితం, యోగిజీవితం యొక్క అనుభవం, పరిశీలన చేసుకోండి. ప్రతి సబ్జక్టుని అనుభవంలోకి తీసుకువచ్చానా? అని.

జ్ఞానం వినటం, వినిపించటం సహజమే కానీ జ్ఞానస్వరూపంగా అవ్వాలి. జ్ఞానాన్ని స్వరూపంలోకి తీసుకువస్తే స్వతహాగానే ప్రతి కర్మలో జ్ఞానస్వరూపులై అంటే జ్ఞానం యొక్క లైట్, మైట్ కలిగిన వారిగా ఉంటారు. జ్ఞానాన్నే లైట్ మరియు మైట్ అంటారు. అలాగే యోగీస్వరూపం అంటే యోగయుక్త, యుక్తియుక్త స్వరూపంగా ఉండాలి. ధారణా స్వరూపం అంటే ప్రతి కర్మ, ప్రతి కర్మేంద్రియం, ప్రతి గుణం యొక్క ధారణాస్వరూపంగా ఉండాలి. సేవ యొక్క అనుభవీమూర్తి అంటే సేవాధారి అంటే నిరంతరం స్వతహాగా సేవాధారిగా ఉండాలి. మనస్సు ద్వారా అయినా, వాచా ద్వారా అయినా, కర్మణా ద్వారా అయినా, సంబంధ,సంపర్కం ద్వారా ఇలా ప్రతి కర్మలో సేవ స్వతహాగా జరుగుతూ ఉండాలి. వీరినే నాలుగు సబ్జక్టులలో అనుభవీ స్వరూపం అంటారు.కనుక అందరు పరిశీలన చేసుకోండి - ఎంత వరకు అనుభవీగా అయ్యాము? అని. ప్రతి గుణం యొక్క అనుభవీగా, ప్రతి శక్తి యొక్క అనుభవీగా అవ్వాలి. అనుభవం అనేది సమయానికి ఉపయోగ పడుతుంది అని అంటారు కదా! అనుభవీమూర్తి యొక్క అనుభవీగా ఉన్నవారు అనుభవం యొక్క అధికారంతో సమస్యను ఒక సెకనులో సమాధాన స్వరూపంలోకి పరివర్తన చేసుకుంటారు. సమస్య సమస్యగా ఉండదు. సమాధాన స్వరూపం అవుతుంది. అర్ధమైందా! ఇప్పుడు సమయం యొక్క సమీపత, బాబా సమానంగా అయ్యే సమీపత సమాధాన స్వరూపం యొక్క అనుభవం చేయిస్తుంది. చాలా సమయం సమస్య రావటం సమాధానం చేయటంలో శ్రమ చేసారు ఇప్పుడు బాప్‌దాదా ప్రతి ఒక పిల్లవాడిని స్వమానధారిగా, స్వరాజ్యాధికారిగా, సమాధాన స్వరూపంగా చూడాలనుకుంటున్నారు. అనుభవీ మూర్తులు సెకనులో పరివర్తన చేయగలరు.

అన్ని వైపుల నుండి అందరు చేరుకున్నారు. డబల్ విదేశీయులు కూడా ప్రతి గ్రూప్‌లో అవకాశం తీసుకుంటున్నారు. మంచిది, ఈ గ్రూప్‌లో పాండవులు కూడా ఎక్కువమంది ఉన్నారు. పాండవులందరు చేతులు ఎత్తండి! మాతలు, కుమారీలు, టీచర్స్ చేతులు ఎత్తండి! మొదటి గ్రూప్‌లో మాతలు ఎక్కువమంది ఉన్నారు కానీ ఈ గ్రూప్‌లో పాండవులు కూడా మంచిగా

Created by Universal Document Converter

పరుగుపెట్టారు. పాండవుల యొక్క నషా మరియు నిశ్చయానికి ఇప్పటి వరకు చాలా మహిమ జరుగుతుంది. ఏమి మహిమ జరుగుతుంది? తెలుసా? పాండవులు 5 గురే కానీ నిశ్చయం మరియు నషాతో విజయం పొందారు అనే మహిమ ఇప్పటి వరకు జరుగుతుంది. అటువంటి పాండవులేనా? మంచిది. నషా ఉందా? మీరు పాండవులు అని పాండవులు ఆ మాట విన్నప్పుడు పాండవపతిని మర్చిపోవటం లేదు కదా! అప్పుడప్పుడు మర్చిపోతున్నారా? పాండవులు మరియు పాండవపతి పాండవపతి పాండవులను ఎప్పుడు కూడా మర్చిపోరు. పాండవులకు ఈ నషా ఉండాలి – మేము కల్ప కల్పం పాండవులం మరియు పాండవపతికి ప్రియమైనవారము అని. స్మృతిచిహ్నంలో కూడా పాండవులకు తక్కువ పేరు లేదు. పాండవుల యొక్క బిరుదే – విజయీ పాండవులు. ఈవిధమైన పాండవులేనా? మేము కేవలం పాండవులం కాదు విజయీ పాండవులం అనే నషా ఉండాలి. విజయం యొక్క తిలకం మస్తకంలో అవినాశిగా పెట్టబడే ఉంది.

మాతలకు ఏమి నషా ఉంటుంది? చాలా నషా ఉంటుందా! మాతలు నషాతో బాబా వచ్చిందే మా కోసం అని చెప్తారు. ఇలా ఉన్నారు కదా? ఎందుకంటే అర్ధకల్పం మాతలకు అధికారం లభించలేదు ఇప్పుడు సంగమయుగంలో రాజనీతిలో కూడా మాతలకు అధికారం లభించింది. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో శక్తులైన మిమ్మల్ని బాబా ముందు పెట్టారు కనుకనే ఇప్పుడు ప్రపంచంలో కూడా ప్రతి వర్గంలో మాతలకు అధికారం లభించింది. మాతలు లేకుండా ఏ వర్గం లేదు. ఇది సంమయుగం యొక్క అధికారం. మా బాబా అనే నషా మాతలకు ఉంటుంది. నా బాబా అనే నషా ఉంటుందా? మాతలు చేతులు ఊపుతున్నారు. మంచిది. భగవంతుడు తన వారిగా చేసుకున్నారు ఈ గారడీ మాతలకు జరిగింది కదా! బాప్‌దాదా మాతలైనా, పాండవులైనా సర్వ సంబంధాలతో ప్రేమతో పెట్టుకుంటున్నారు కానీ విశేషంగా ఎవరు ఏ సంబంధంతో ప్రేమ ఉంచుకుంటున్నారు అనేది చూస్తున్నారు. కొంతమంది పిల్లలకు భగవంతుడిని స్నేహితునిగా చేసుకోవటం చాలా మంచిగా అనిపిస్తుంది అందువలనే ఈశ్వరుడు స్నేహితుడు అనే దాని మీద కథ కూడా ఉంది. బాప్‌దాదా కూడా ఇదే చెప్తారు – ఏ సమయంలో, ఏ సంబంధం అవసరమైతే ఆ సంబంధంలో నన్ను మీ వారిగా చేసుకోండి అని. అన్ని సంబంధాలు నిలుపుకోవచ్చు. పిల్లలు నా బాబా అన్నారు మరియు బాబా నేను మీ వాడిని అన్నారు.

మధువనం యొక్క వెలుగు మంచిగా అనిపిస్తుంది కదా! ఎంత దూరంగా కూర్చుని విన్నా, చూసినా మధువనం యొక్క వెలుగు మధువనానిదే. మధువనంలో బాప్‌దాదా కలుసుకుంటారు మరియు ఎన్ని ప్రాప్తులు లభిస్తాయి? జాబితా తీస్తే ఎన్ని ప్రాప్తులు వస్తాయి? అన్నింటికంటే ఉన్నతోన్నతమైన ప్రాప్తి – సహజంగా మరియు స్వతహాగా యోగం ఉంటుంది. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. మధువనం యొక్క వాయుమండలం, మధువనం యొక్క దినచర్య స్వతహాగా యోగిగా చేస్తుంది. ఎందుకు? మధువనంలో బుద్ధిలో ఒకే పని ఉంటుంది. సేవాధారి గ్రూప్ వారి విషయం వేరు కానీ రిఫ్రెష్ అవ్వడానికి వచ్చినవారికి మధువనంలో ఏమి పని ఉంటుంది? ఏదైనా బాధ్యత ఉంటుందా? తినండి, త్రాగండి, ఆనందంలో ఉండండి, చదువుకోండి. మధువనం మధువనయే. విదేశంలో కూడా వింటున్నారు కానీ అక్కడ వినటం మరియు మధువనానికి రావటం దీనిలో రాత్రికి,పగలకి ఉన్నంత తేడా ఉంది. బాప్‌దాదా సాధనాల ద్వారా వినేటువంటి వారికి, చూసేవారికి కూడా ప్రియస్మృతులు అయితే ఇస్తున్నారు. కొంతమంది


Created by Universal Document Converter

పిల్లలు రాత్రి మేల్కొని కూడా వింటున్నారు. అసలు లేని దాని కన్నా ఇది మంచిదే కానీ ఇంకా, ఇంకా మంచిది మధువనం. మధువనం రావటం మంచిగా అనిపిస్తుందా లేక అక్కడ కూర్చునే మురళి వినటం మంచిగా అనిపిస్తుందా! అక్కడ కూడా మురళి వింటున్నాము కదా, ఇక్కడ కూడా వెనుక నుంచి టీ.విలో చూడాల్సి వస్తుంది అనుకుంటున్నారా! ఎవరైతే మధువనం రావటమే మంచిది అని భావిస్తున్నారో వారు చేతులు ఎత్తండి! (అందరు చేతులు ఎత్తారు) భక్తిలో కూడా ఏమి మహిమ ఉంది? మధువనంలో మరళి మ్రోగింది అంతే కానీ లండన్‌లో మురళి మ్రోగింది అని కాదు కదా! మదువనం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవటం అంటే స్వయాన్ని మహాన్‌గా చేసుకోవటం. ఎవరైతే వచ్చారో వారందరు యోగీజీవితం, జ్ఞానీజీవితం, ధారణా స్వరూపం యొక్క అనుభవం చేసుకుంటున్నారా! ఇప్పుడు మొదటి టర్న్‌లో ఈ సీజన్ కొరకు విశేషధ్యాస ఇప్పించారు - ఈ సంవత్సర మంతా సంతుష్టమణిగా ఉండాలి మరియు అందరినీ సంతుష్టం చేయాలి. కేవలం సంతుష్టమణిగా అవ్వటమే కాదు సర్వులను సంతుష్టం చేయాలి. ఇప్పుడు సమయానుసారం ఏదైనా జరుగుతుంది, ఒక సంవత్సరంలో అవుతుందా లేదా 6 నెలలలో అవుతుందా అని ప్రశ్నించకండి. అకస్మాత్తుగా ఏ సమయంలో ఏదైనా జరగవచ్చు. అందువలన స్మృతి యొక్క స్విచ్ శక్తిశాలిగా చేసుకోండి. సెకనులో స్విచ్ ఆన్ చేయండి మరియు అనుభవీ స్వరూపంగా అవ్వండి. స్విచ్ బలహీనంగా ఉన్నప్పుడు మాటిమాటికి ఆన్ చేయవలసి ఉంటుంది. మరియు అది మంచిగా అవ్వటంలో సమయం కూడా పడుతుంది. సెకనులో స్వమానం యొక్క స్వరాజ్యాధికారం యొక్క స్విచ్ ఆన్ చేసి అంతర్ముఖీ అయ్యి అనుభవం చేసుకోండి. అనుభవం యొక్క సాగరంలో ఇమిడిపోండి. అనుభవం యొక్క అధికారం ముందు ఏ అధికారం విజయం పొందలేదు. ఏమి చేయాలో అర్థమైందా? బాప్‌దాదా సైగ చేస్తూ ఉంటారు - నిరీక్షణలో ఉండకండి. ఎప్పుడో అనవద్దు, ఇప్పుడే అనండి. ఎవరెడీగా ఉండాలి. సెకనులో స్మృతి యొక్క స్విచ్ ఆన్ చేస్తున్నారా? ఎటువంటి పరిస్థితి అయినా, ఎటువంటి సమస్య అయినా, స్మృతి యొక్క స్విచ్ ఆన్ చేయండి. ఈ అభ్యాసం చేయండి ఎందుకంటే అంతిమపేపర్ ఒక సెకనే ఉంటుంది. ఒక నిమిషం కూడా ఉండదు. ఆలోచించేవారు దాటలేరు. అనుభవం ఉన్నవారు పాసైపోతారు.

ఇప్పుడు సెకనులో అందరు నేను పరంధామనివాసీ శ్రేష్టాత్మను ఈ స్మృతి యొక్క స్విచ్ ఆన్ చేయండి మరియు ఇక ఏ స్మృతి ఉండకూడదు. బుద్ధిలో ఏ అలజడి ఉండకూడదు. అచంచలంగా ఉండాలి (ఆత్మిక వ్యాయామం)

**నలువైపుల ఉన్నటువంటి శ్రేష్టస్వమానధారి ఆత్మలకు, అనుభవీ ఆత్మలకు, సదా ప్రతి సబ్జక్టులో అనుభవీగా అయ్యేవారికి, సదా యోగీజీవితంలో నడిచే నిరంతరయోగీ ఆత్మలకు, సదా తమ యొక్క విశేష భాగ్యాన్ని ప్రతి కర్మలో ప్రత్యక్షంలో చూపించే కోట్లలోకొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# బాబాని ప్రత్యక్షం చేసేటందుకు సాధారణతను అలౌకికతలోకి పరివర్తన చేసి దర్శనీయమూర్తి అవ్వండి.....15-12-03

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన పిల్లల మస్తకం మధ్య మెరుస్తున్న మూడు భాగ్యసితారలను చూస్తున్నారు. ఎంత భాగ్యం లభించింది మరియు ఎంత సహజంగా లభించింది! 1.అలౌకిక శ్రేష్టజన్మ యొక్క భాగ్యం 2. శ్రేష్టసంబంధం యొక్క భాగ్యం 3. సర్వప్రాప్తుల యొక్క భాగ్యం. మెరుస్తున్న ఈ మూడు భాగ్యసితారలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. జన్మ యొక్క భాగ్యం చూడండి - మీ యొక్క జన్మ భాగ్యవిధాత బాబా ద్వారా లభించింది. జన్మదాతయే భాగ్యవిధాత అయితే జన్మ ఎంత అలౌకికంగా మరియు శ్రేష్టంగా ఉంటుంది! మీ అందరికీ కూడా ఈ భాగ్యం యొక్క మరియు జన్మ యొక్క నషా, సంతోషం ఉన్నాయి కదా! అలాగే సంబంధం యొక్క విశేషత కూడా చూడండి, మొత్తం కల్పంలో ఇటువంటి సంబంధాలు ఏ ఆత్మకు లభించదు. విశేషాత్మలైన మీకే ఒకని ద్వారా మూడు సంబంధాలు లభిస్తాయి. ఒకే బాబా తండ్రి, టీచర్ మరియు సద్గురువు. ఇలా ఒకని ద్వారా మూడు సంబంధాలు బ్రాహ్మణాత్మలైన మీకు తప్ప మరెవ్వరికీ లభించవు. అనుభవం ఉంది కదా? తండ్రి సంబంధంతో వారసత్వం ఇస్తున్నారు మరియు పాలన కూడా చేస్తున్నారు. వారసత్వం కూడా చాలా ఉన్నతమైనది మరియు అవినాశి. ప్రపంచంవారు మా యొక్క పాలనాకర్త భగవంతుడు అని చెప్తారు కానీ పిల్లలైన మీరు నిశ్చయం మరియు నషాతో మా యొక్క పాలనాకర్త భగవంతుడు అని చెప్తారు. ఇటువంటి పరమాత్మ పాలన, పరమాత్మ ప్రేమ, పరమాత్మ వారసత్వం ఎవరికీ లభించదు.

ఒకే బాబా తండ్రి, టీచర్ మరియు సద్గురువు. ప్రతి ఆత్మకి జీవితంలో మూడు సంబంధాలు అవసరం కానీ మూడు సంబంధాలు వేరువేరుగా ఉంటాయి. మీకు ఒకరిలోనే మూడు సంబంధాలు లభిస్తున్నాయి. చదువు కూడా మూడు కాలాల యొక్క చదువు లభిస్తుంది. త్రికాలదర్శిగా అయ్యే చదువు లభిస్తుంది. చదువు సంపాదనకు ఆధారం అని అంటారు. చదువు ద్వారా పదవి కూడా లభిస్తుంది. మొత్తం విశ్వంలో అన్నింటికంటే ఉన్నతమైన పదవి రాజ్యపదవి అనే మహిమ ఉంది. అలాగే మీకు ఈ చదువు ద్వారా ఏమి పదవి లభిస్తుంది? ఇప్పుడు కూడా రాజులుగా అవుతున్నారు మరియు భవిష్యత్తులో కూడా రాజ్యపదవి లభిస్తుంది. ఇప్పుడు స్వరాజ్యాధికారులు మరియు భవిష్యత్తులో కూడా రాజ్యభాగ్యం అవినాశిగా లభిస్తుంది. దీని కంటే ఉన్నత పదవి ఏదీ ఉండదు.

శిక్షకుని ద్వారా త్రికాలదర్శిగా అయ్యే శిక్షణ లభిస్తుంది మరియు పదవి కూడా దైవీ రాజ్యపదవి లభిస్తుంది. ఇటువంటి శిక్షకుని యొక్క సంబంధం బ్రాహ్మణజీవితంలో తప్ప సాధారణ జీవితంలో లేదు మరియు ఉండదు. సద్గురువు ద్వారా శ్రీమతం లభిస్తుంది ఈ శ్రీమతం యొక్క మహిమ ఇప్పటికీ భక్తిలో కూడా జరుగుతుంది. మీరు నిశ్చయంతో మా ప్రతి అడుగు శ్రీమతం ఆధారంగా ఉంటుంది అని అంటారు.ఇలా ప్రతి అడుగు శ్రీమతం ఆధారంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. భాగ్యం అయితే లభించింది కానీ భాగ్యం యొక్క ప్రాప్తి జీవితంలో అనుభవం అవుతుందా? ప్రతి అడుగు శ్రీమతం ఆధారంగా ఉంటుందా లేదా మన్మతం, పరమతం కలుస్తుందా? ప్రతి అడుగు శ్రీమతం ఆధారంగా ఉన్న దాని యొక్క పరిశీలన ఏమిటంటే - ప్రతి అడుగులో కోటాను కోట్ల సంపాదన జమ అయినట్లు అనుభవం అవుతుంది. మన యొక్క అడుగు శ్రీమతం ఆధారంగా ఉంటే సహజంగా సఫలత వస్తుంది. వెనువెంట సద్గురువు ద్వారా

Created by Universal Document Converter

వరదానాల ఖజానా లభించింది. వరదానానికి పరిశీలన ఏమిటంటే - ఎక్కడ వరదానం ఉంటుందో అక్కడ శ్రమ అనేది ఉండదు. కనుక సద్గురువు యొక్క సంబంధంతో శ్రేష్టమతం మరియు వరదానం లభిస్తుంది మరియు సహజమార్గం లభించింది ఎందుకంటే ఒకరిలోనే మూడు సంబంధాలు కనుక ఒకరిని జ్ఞాపకం చేయటం సహజం. ముగ్గురిని వేర్వేరుగా జ్ఞాపకం చేయాల్సిన అవసరం లేదు అందువలనే మీరందరు ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అని అంటున్నారు. ఇది సహజమే ఎందుకంటే ఒకరిలోనే విశేష సంబంధాలు వస్తున్నాయి. భాగ్యం యొక్క సితార అయితే మెరుస్తుంది ఎందుకంటే బాబా ద్వారా సర్వప్రాప్తులు లభించాయి.

మూడవ భాగ్యసితార - సర్వప్రాప్తులు. బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు అనే మహిమ కూడా ఉంది. మీ యొక్క ఖజానాలను స్మృతి చేయండి. ఇటువంటి ఖజానాలు లేక సర్వప్రాప్తులు ఎవరి ద్వారా అయినా లభిస్తాయా? మనస్సుతో నాబాబా అనగానే ఖజానా హాజరైపోతుంది. అందువలనే ఇంత శ్రేష్టభాగ్యం యొక్క ఖజానా స్మృతిలో ఉండాలి. దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. ఇప్పుడు బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతి పిల్లవాడు కోట్లలో కొద్దిమంది కనుక పిల్లలందరు నెంబర్‌వారీగా కాదు, నెంబర్‌వన్‌గా అవ్వాలి అని.కనుక మిమ్మల్ని మీరు అడగండి - నెంబర్‌వారీగా ఉన్నానా లేదా నెంబర్‌వన్‌గా ఉన్నానా? అని. ఎలా ఉన్నారు? టీచర్స్ నెంబర్‌వారీగా ఉన్నారా లేక నెంబర్‌వన్‌గా ఉన్నారా? పాండవులు నెంబర్‌వన్‌గా ఉన్నారా లేదా నెంబర్‌వారీగా ఉన్నారా? ఎవరైతే సదా మేము నెంబర్‌వన్‌గా ఉంటాము అంటారో వారు చేతులెత్తండి! ఈరోజు నెంబర్‌వన్, రేపు నెంబర్ వారీలోకి రావటం ఉండకూడదు. బ్రహ్మాబాబా ఎలా అయితే నెంబర్‌వన్‌గా అయ్యారో అలాగే మేము బ్రహ్మాబాబా సమానంగా నెంబర్‌వన్‌గా ఉంటాము అనేవారు చేతులు ఎత్తండి! అలాగే అని చేతులు ఎత్తడం కాదు, ఆలోచించి,అర్ధం చేసుకుని ఎత్తండి! పెద్దగా ఎత్తండి. సగం ఎత్తితే సగంలోనే ఉండిపోతారు. చేతులు చాలా మంది ఎత్తారు.దాదీ చూసారు కదా! నెంబర్‌వన్‌గా అవుతాము అన్నవారి లెక్క తీయాలి. జానకీదాదీ లెక్క తీయాలి. డబల్‌విదేశీయులు కూడా ఎత్తారు. నెంబర్‌వన్‌గా ఉన్నవారు చేతులు ఎత్తండి! చేతులైతే ఎత్తి బాప్‌దాదాని సంతోషం చేసారు. చేతులు ఎత్తారంటే మీకు ధైర్యం ఉన్నట్లు తెలుస్తుంది మరియు ధైర్యం ఉంటే బాబా యొక్క సహాయం తప్పకుండా లభిస్తుంది కానీ బాప్‌దాదా ఇప్పుడు ఏమి కోరుకుంటున్నారు? నెంబర్‌వన్ అవ్వాలను కుంటున్నారు ఇది సంతోషమే కానీ...కానీ ఏమి చెప్పము ఇలా అంటున్నారా లేక కానీ అనేదే లేదా? బాప్‌దాదా దగ్గర కానీ అనేది ఉండదు.

బాప్‌దాదా అయితే చూసారు - మనస్సులో అయితే ఉంది కానీ అది మనస్సు వరకే ఉంది కానీ నడవడిక మరియు ముఖంలో ప్రత్యక్షం అవ్వలేదు, ఇప్పుడు బాప్‌దాదా నెంబర్‌వన్ స్థితి అనేది నడవడిక మరియు ముఖంలో చూడాలనుకుంటున్నారు. ఇప్పుడు సమయానుసారంగా నెంబర్‌వన్ అనే వారి ప్రతి నడవడికలో దర్శనీయమూర్తిగా కనిపించాలి. వీరు దర్శనీయమూర్తులు అని మీ ముఖం చెప్పాలి. మీ జడచిత్రాలు అంతిమజన్మ వరకు, అంతిమ సమయం వరకు దర్శనీయమూర్తిగా అనుభవం అవుతున్నాయి. చైతన్యంలో కూడా మీరు బ్రహ్మాబాబాని చూసారు కదా - ఫరిస్తాగా తర్వాత తయారయ్యారు కానీ సాకారస్వరూపంలో ఉంటూ కూడా ఎలా కనిపించేవారు? సాధారణంగా కనిపించేవారా? అంతిమ 84వ జన్మలో, పాతజన్మ అయినా కానీ, 60 సంవత్సరాలు వయస్సు దాటినా ఆది నుండి అంతిమం వరకు దర్శనీయ మూర్తిగా అనుభవం చేయించారు. చేయించారు కదా? సాకారరూపంలో అనుభవం చేయించారు కదా!

Created by Universal Document Converter

ఇలా ఎవరైతే నెంబర్‌వన్‌లో చేతులు ఎత్తారో వారు టీ.విలో వచ్చారు కదా! బాప్‌దాదా వారి యొక్క ఫైల్ చూస్తారు. బాప్‌దాదా దగ్గర ఫైల్ అయితే ఉంది కదా! కను ఇప్పటినుండి మీ యొక్క ప్రతి నడవడిక ద్వారా అనుభవం అవ్వాలి. కర్మ సాధారణమైనది అయినా ఏ కర్మ చేస్తున్నా, వ్యాపారం చేస్తున్నా, వైద్యం చేస్తున్నా, ఉద్యోగం చేస్తున్నా ఏది చేస్తున్నా కానీ మీరు ఏ స్థానంలో చేస్తున్నారో అక్కడ మీ సంబంధ,సంపర్కంలోకి వచ్చిన వారు మీ నడవడిక ద్వారా వీరు అతీతమైనవారు మరియు అలౌకికమైనవారు అని అనుభవం చేసుకుంటున్నారా? సాధారణంగా భావించే విధంగా లౌకికంగా కూడా ఉంటున్నారా? కర్మ యొక్క విశేషత లేకపోయినా కానీ ప్రత్యక్షజీవితం యొక్క విశేషత ఉండాలి. చాలా మంచి వ్యాపారులు, చాలా మంచి న్యాయ వాదులు, చాలా మంచి డైరెక్టర్.....ఇలా చాలా ఉంటాయి. విశేషమైనవారి పేర్లు అన్నీ ఒక పుస్తకంలో ఉంటాయి. దానిలో ఎంత మంది పేర్లు ఉంటాయి! చాలా మంది పేర్లు ఉంటాయి కదా! వీరు ఈ విశేషం చేసారు, ఆ విశేషం చేసారు అనే పేరు అయితే వచ్చింది కదా! కానీ మీ ప్రత్యక్ష నడవడికలో పరివర్తన కనిపించాలి. ఎక్కడ పని చేసినా కానీ ఒక్కొక్క ఆత్మ సాధారణ కర్మ చేస్తూ కూడా దర్శనీయమూర్తులు అనే ధ్వని రావాలి. కానీ ఇప్పుడు ఆ ధ్వని రాలేదు. ఇలా అవుతుందా? ముందు కూర్చున్నవారు చెప్పండి! ఇప్పుడు ఫలితంలో ఈ ధ్వని తక్కువగా వినిపిస్తుంది. సాధారణత ఎక్కువ కనిపిస్తుంది. ఎవరైనా, ఎప్పుడైనా విశేషకార్యం చేస్తుంటే విశేషధ్యాస పెడతారు కదా! అప్పుడే మంచిగా కనిపిస్తారు కానీ మీకు బాబాపై విశేషమైన ప్రేమ ఉంది. బాబాపై ప్రేమ ఉందా? ఎంత శాతంలో ఉంది? టీచర్స్ చేతులు ఎత్తండి! చాలా మంది టీచర్స్ వచ్చారు. విశేషంగా కనిపిస్తున్నారా? లేదా అప్పుడప్పుడు విశేషంగా, అప్పుడప్పుడు సాధారణంగా కనిపిస్తున్నారా? ఏ కార్యం చేస్తున్నా భాష కూడా అలౌకికంగా ఉండాలి. సాధారణ భాష ఉండకూడదు.

ఇప్పుడు బాప్‌దాదాకి పిల్లలందరిపై ఇదే శ్రేష్ఠ ఆశ ఉంది. అప్పుడే బాబా యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. మీ యొక్క కర్మ, నడవడిక, ముఖం స్వతహాగానే ఋజువు చేస్తాయి. ఉపన్యాసంతో ఋజువు అవ్వదు. ఉపన్యాసం అంటే బాణం వేయటం. కానీ వీరిని తయారుచేసిన వారు ఎవరు అనే దాని ద్వారా ప్రత్యక్షత జరుగుతుంది. స్వయం వెతుకుతారు. స్వయం అడుగుతారు మిమ్మల్ని తయారుచేసినవారు ఎవరు? అని. రచన రచయితను ప్రత్యక్షం చేస్తుంది.

ఈ సంవత్సరం ఏమి చేస్తారు? దాదీ గ్రామాల యొక్క సేవ చేయండి అని చెప్పారు. భలే అది చేయాలి కానీ బాప్‌దాదా ఈ పరివర్తన చూడాలను కుంటున్నారు. ఒక సంవత్సరంలో చేయటం ఇది సంభవమేనా? రెండవసారి సీజన్ ప్రారంభమయ్యేటప్పటికి తేడా కనిపించాలి. అన్ని సేవాకేంద్రాల నుండి ఇదే మాట రావాలి - మహాన్ పరివర్తన వచ్చింది అని. అప్పుడే పరివర్తన, పరివర్తన అనే పాట పాడతారు. సాధారణ మాట ఇప్పుడు మీ భాగ్యం ముందు మంచిగా అనిపించదు. కారణం ఏమిటంటే, నేను అనేది వస్తుంది. ఈ నేను, నాది అనే భావన ఉంటే నేను ఏది ఆలోచిస్తున్నానో, నేను ఏది చెప్తున్నానో, నేను ఏది చేస్తున్నానో...అదే మంచిది. ఈ నేను అనే భావన కారణంగా అభిమానం కూడా వస్తుంది మరియు క్రోధం కూడా వస్తుంది. రెండూ తమ పని చేస్తున్నాయి. విశేషత బాబా యొక్క ప్రసాదం. నాది అనేది ఎక్కడినుండి వచ్చింది? ప్రసాదాన్ని ఎవరైనా నాది అని అంటారా? ఒకవేళ తెలివైన బుద్ధి ఉన్నా, ఏదైనా విశేషత ఉన్నా ఆ విశేషత లేదా తెలివైనబుద్ధి బాబా యొక్క ప్రసాదం కానీ నాది అనేది తీసుకురాకండి. ఈ నాది అనే భావనను సమాప్తి చేయండి. ఇది సూక్ష్మమైన నాది అనే భావన. అలౌకిక జీవితంలో ఈ నాది అనే భావన దర్శనీయమూర్తిగా అవ్వనివ్వదు.


Created by Universal Document Converter

దాదీలు ఏమని భావిస్తున్నారు? పరివర్తన అవుతారా? పాండవులు, ముగ్గురు చెప్పండి! ముగ్గురు విశేషమైనవారు కదా! కనుక ముగ్గురు పరివర్తన అవుతారా? చెప్పండి. అవుతుందా? అవుతుందా? మంచిది. ఇప్పుడు దీని యొక్క కమేండర్ అవ్వాలి. ఇతర విషయాలలో కమేండర్ అవ్వకూడదు. పరివర్తనలో కమేండర్‌గా అవ్వకూడదు. పరివర్తనలో కమేండర్‌గా అవ్వాలి. మదువనం వారు అవుతారా? అవుతారా? మధువనం వారు చేతులు ఎత్తండి? అవుతారా? బొంబాయి వారు చేతులు ఎత్తండి! బొంబాయి వారు పరివర్తన అవుతారా? ఒకవేళ అవుతాము అనుకుంటే చేతులు ఊపండి. మంచిది, ఢిల్లీ వారు చేతులు ఎత్తండి! మంచిది, ఢిల్లీ వారు చేస్తారా? టీచర్స్ చెప్పండి, ప్రతి నెల బాప్‌దాదా రిపోర్ట్ తీసుకుంటారు. ధైర్యం ఉంది కదా! శుభాకాంక్షలు.

మంచిది, ఇండోర్ వారు చేతులు ఎత్తండి! సేవ యొక్క అవకాశం వీరిది కదా! ఇండోర్‌లోని టీచర్స్ చేతులు ఎత్తండి! మీరు చేస్తారా? ఇండోర్ వారిని బాబా అడుగుతున్నారు, మీరు చేస్తారా? చేతులూపండి! అందరు ఊపలేదు. చేస్తారా లేక చేయిస్తారా? దాదీలు చూడండి, టీ.వి లో చూస్తున్నారు. గుజరాత్ వారు చేతులెత్తండి. మీరు చేస్తారా? చేతులూపటం అయితే సహజం. ఇప్పుడు మనస్సుతో చెప్పండి. ఇంత దు:ఖాన్ని చూసి మీకు దయ రావటంలేదా? ఇప్పుడు పరివర్తన అయితే మంచిది కదా! బాబాని ప్రత్యక్షం చేసేటందుకు ప్లాన్ ఏమిటంటే మీ ప్రత్యక్ష జీవితం. ఇతర ప్రోగ్రామ్స్ ఏవైతే చేస్తున్నారో అవి మిమ్మల్ని మీరు బిజీగా ఉంచుకోవడానికి అది అయితే మంచిదే కానీ బాబా ప్రత్యక్షం అయ్యేది మీ నడవడిక మరియు ముఖం ద్వారా!

ఇంకా ఏ జోన్ వారు అయినా మిగిలిపోయారా? ఉత్తరప్రదేశ్ వారు చేతులెత్తండి! కొద్దిమందే ఉన్నారు. సరే మీరు చేస్తారా? మహారాష్ట్ర వారు చేతులెత్తండి! బాగా పైకి ఎత్తండి! మంచిది. మీరు చేస్తారా? శుబాకాంక్షలు. రాజస్థాన్ వారు ఎత్తండి! టీచర్స్ చేతులూపండి. కర్ణాటక వారు ఎత్తండి! మీరు చేస్తారా? ఆంధ్రప్రదేశ్ వారు చేతులెత్తండి! మంచిది, మీరు చేస్తారా? డబల్ విదేశీయులు చేతులెత్తండి! చేస్తారా డబల్ విదశీయులు? అందరూ చాలా బాగా ధైర్యం చూపించారు. ఆ ధైర్యానికి పదమాపద శుభాకాంక్షలు. బయట కూర్చుని కూడా వింటున్నారు. తమ తమ దేశాలలో ఉండి కూడా వింటున్నారు. వారు కూడా చేతులెత్తుతున్నారు. మామూలుగా కూడా చూడండి - ఎవరైతే శ్రేష్ట ఆత్మలు ఉంటారో వారి ప్రతి వాక్కు సత్యంగా ఉంటుంది. సత్యవచన మహారాజు అని అంటారు కదా! కానీ మీరు అయితే మహా మహారాజులు. మీ మాట ఎవరైతే వింటారో వారికి ఇది సత్యం అని అనుభవం అవ్వాలి. మీ అందరి మనస్సుల్లో చాలా విషయాలు నిండి ఉన్నాయి. బాప్‌దాదా దగ్గర మనస్సుని చూసే టీ.వి ఉంది. స్థూలమైన ఈ టీ.వి అయితే స్థూలరూపాన్ని చూపిస్తుంది కానీ ప్రతి ఒక్కరి మనస్సు యొక్క స్థితి ఏ సమయంలో ఎలా ఉందో చూసే యంత్రం బాప్‌దాదా దగ్గర ఉంది. అలా చూస్తే మనస్సులో చాలా విషయాలు కనిపిస్తున్నాయి. బాప్‌దాదా మనస్సు యొక్క టీ.వి చూసినప్పుడు చాలా సంతోషిస్తున్నారు. చాలా ఖజానాలు ఉన్నాయి, చాలా శక్తులు ఉన్నాయి కానీ కర్మలో యధాశక్తి కలిగినవారిగా అయిపోతున్నారు. అందువలన ఇప్పుడు కర్మ వరకు తీసుకురండి. నడవడిక వరకు తీసుకురండి. శివశక్తులే వెలసెను అని పాట ఉంది కదా! అప్పుడు అందరు ఆవిధంగా మీ గురించి అనుకుంటారు. అందరు శివశక్తులే. పాండవుల కూడా శివశక్తులే. ఈ శక్తులే శివ తండ్రిని ప్రత్యక్షం చేస్తారు. ఇప్పుడు చిన్ననాటి ఆటపాటలను వదిలేయండి. వానప్రస్థస్థితిని తెచ్చుకోండి. బాప్‌దాదా


Created by Universal Document Converter

పిల్లలందరినీ తన ఆశలను పూర్తి చేసే ఆశాసితారలుగా చూస్తున్నారు. ఏ విషయం వచ్చినా కానీ ఇదే సూక్తి గుర్తు ఉంచుకోవాలి - పరివర్తన,పరివర్తన, పరివర్తన.

మంచిది, ఢిల్లీ వారు చాలా మంచి సేవ యొక్క ప్రత్యక్షతను చూపించారు. బాప్‌దాదా సేవ కొరకు ఏదైతే సలహాను కలపమని చెప్పారో ఆ రకంగా సేవ చేస్తున్నారు. ఎందుకంటే ఎవరైతే సంబంధ, సంపర్కంలోకి వస్తున్నారో వారు ఇదే అంటున్నారు - మీ కార్యం మంచిదే కానీ ప్రచారం సరిగా లేదు, గుప్తంగా ఉన్నారు అందువలనే బాబా కూడా ప్రత్యక్షం కాలేదు. ఢిల్లీలో ప్రసారమాధ్యమం ద్వారా సేవ చేసారు దాని ద్వారా ప్రచారం అనేది ఇప్పుడు ప్రారంభం అయ్యింది. బ్రహ్మాకుమారీలు పెద్ద కార్యక్రమం చేసారు అని బాగా పేరు వచ్చింది. కనుక ఢిల్లీ వారికి శుభాకాంక్షలు. ఎవరైతే ఢిల్లీ నుండి వచ్చారో వారు ముందుకి వచ్చి చేతులు ఎత్తండి! చాలా పెద్ద గ్రూప్ వచ్చారు (సుమారుగా 900 మంది ఢిల్లీ నుండి వచ్చారు) చూడండి! ఎవరైతే స్టేజ్‌పై ఉన్నారో వారిని బాప్‌దాదా చూడటంలేదు. ఎదురుగా ఉన్న మిమ్మల్నే బాబా చూస్తున్నారు. అందువలన మీ పేరుని అందరి కంటే ముందుగా ఉన్నట్లుగా భావించండి. సేవలో బాప్‌దాదా నాకు మొదటి నెంబర్ అని ప్రతి ఒక్కరు భావించండి. చాలా మంది వచ్చారు కదా! అలాగే వెనుక ఉన్నవారు మేము వెనుక ఉన్నాము అని అనుకోకండి. మీరు అందరికంటే ముందు ఉన్నారు. టీచర్స్ ఎవరైతే ఉన్నారో వారందరికీ బాప్‌దాదా పేరుపేరున ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పేర్ల మాలను స్మరించడం లేదు కానీ హృదయంలో బాప్‌దాదా ప్రతి ఒక్కరి మాలను జపిస్తున్నారు. కనుక నా పేరు చెప్పలేదు అని ఎప్పుడు అనుకోకండి. అందరి పేర్లు ఉంటాయి. ఇది సాకారవతనం కదా! కనుక సాకారంలో సాకారపూర్వకంగానే చేయవలసి ఉంటుంది కదా! ఇక్కడ ఇంతమందిని వేదికపైకి ఎలా రమ్మనేది? స్టేజ్ అంతా నిండిపోతుంది. వెనుక ఉన్నవారు చేతులెత్తండి! మీరు హృదయంలో ఉన్నారు. మీరు స్టేజ్‌పై ఉన్నారు. బాప్‌దాదా మీలో ఏ విశేషతను చూసారు? ఐక్యత.మీ ఆలోచనను చెప్తారు. తిరిగి ఏది చెప్తే దానికి అలాగే. అలాగే అంటూ ఐక్యతకు లోబడి ఉన్నారు. ఈ ఐక్యతయే సఫలతకి సాధనం.

మీరు ఒకొక్కరు సఫలతా సితారలు. ముఖ్యంగా వెనుక ఉన్నవారు ఒక్కొక్కరు బాబా ఎదురుగా ఉన్నారు. ఇప్పుడు సంతోషంగా ఉందా? లేక నా పేరు చెప్పలేదు అంటారా? అందరు కష్టపడ్డారు. చిన్న చిన్న టీచర్స్ ఎక్కువ శ్రమ చేసారు. అన్నయ్యలు కూడా చాలా శ్రమ చేసారు. ఎవరు ఏ బాధ్యత తీసుకున్నారో దానిని సఫలతాపూర్వకంగా నిర్వహించారు. అందువలనే సఫలత వచ్చింది. ఢిల్లీ అంటే బాప్‌దాదా దిల్ (హృదయం) సరే వెనుక ఉన్నవారు ముందుకి వస్తారా లేదా వెనుకే ఉంటారా? మమ్మల్ని పిలవలేదు, పిలవలేదు అంటూ మరల నిందించకూడదు. అందరు బాప్‌దాదా యొక్క నయనాలలో ఉన్నారు. బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. చిన్న టీచర్స్‌కి డబల్ శుభాకాంక్షలు. ఇక పాండవులకు సదా బాబా తోడుగా ఉంటారు. సరే, మంచిది, సంతోషంగా ఉన్నారా? సదా సంతోషంగా ఉండండి. ఇప్పుడు విదేశీయులు అద్భుతం చేయాలి. విదేశంలో కార్యక్రమం జరగాలి. భారతదేశంలో చూడాలి, ఇది కష్ట విషయమేమీ కాదు. లక్షల మంది ఒకే స్థానంలో కలవలేకపోయినా కానీ ప్రసారమాధ్యమాల ద్వారా ప్రభావం మంచిగా ఉండాలి. లక్షల మంది అక్కడ కలవాలి అని కాదు ప్రసారమాధ్యమం ద్వారా అక్కడి కార్యక్రమం భారతదేశంలో చూడాలి అప్పుడే కుంభకర్ణులు మేల్కొంటారు.మంచిది.


Created by Universal Document Converter

ఇప్పుడు కలకత్తా వారు కూడా ప్రియస్మృతులు పంపారు. ప్రతి స్థానానికి తమ తమ ప్రభావం ఉంటుంది. ఢిల్లీలో అయితే అంతర్జాతీయ సాధనాలు ఉన్నాయి. కలకత్తాకి మరో విశేషత ఉంటుంది. కలకత్తా కూడా తక్కువ కాదు. మీరు చేసే పురుషార్ధానికి ప్రాలబ్ధం లభిస్తుంది. సఫలత అనేది మీ జన్మసిద్ధ అధికారం. కలకత్తా వారు కూడా ధ్వనిని బాగా వ్యాపింప చేస్తున్నారు మరియు చేస్తారు కూడా! కనుక కలకత్తా వారు ఢిల్లీ కంటే తక్కువైనవారు కాదు. వారు కూడా ముందుకి వెళ్తున్నారు. ప్రతి స్థానానికి వాటి వాటి రూపురేఖలు ఉంటాయి. ఇప్పుడు బాప్‌దాదా విధేశీయులకు చెప్తున్నారు – విదేశంలో కార్యక్రమం జరగాలి, భారతదేశం వారు చూడాలి.

ఇంజనీర్‌లు, సైంటిస్ట్‌లు, సమాజ సేవకులు, యువకులు, గ్రామాలలో సేవ చేసేవారు మరియు నిమిత్త రాజాస్థాన్ అక్కయ్యలు, అన్నయ్యలు మీటింగ్ కొరకు వచ్చారు. వారితో అవ్యక్త బాప్‌దాదా సంభాషణ. ఇలా వర్గాల వారీగా చేసే సేవలో మంచి ఫలితం కనిపిస్తుంది. ఎందుకంటే ప్రతి వర్గం వారు శ్రమ చేస్తున్నారు, సంపర్కాన్ని పెంచుతున్నారు.

వైద్య వర్గం వారు కూడా యోగం ద్వారా గుండె బాగా పని చేస్తుంది అని ప్రత్యక్షంగా చేసి చూపించారు. యోగం ద్వారా గుండె సక్రమంగా పని చేస్తుంది అని ఋజువు చూపించారు. చూపించారు కదా! మీరందరు కూడా విన్నారు కదా! ప్రపంచంలోని వారు కూడా ఇటువంటి ప్రత్యక్ష ఋజువులు చూడాలనుకుంటున్నారు. ఇదే రకంగా మిగిలిన వర్గాల వారు ఎవరైతే వచ్చారో వారందరు కూడా ఋజువు చూపించండి. కార్యక్రమాలు అయితే చేస్తున్నారు కానీ ఇప్పుడు ఏమి ప్లాన్ చేయాలంటే మీరు చేసే దాని ఫలితం అందరికీ కనిపించాలి. అన్ని వర్గాల వారికి బాప్‌దాదా చెప్తున్నారు. ఈ విషయం గవర్నమెంట్ వరకు కూడా చేరుకుంటుంది కదా! యోగం ద్వారా గుండె జబ్బులు నయం అవుతాయి అనే మాట కూడా వ్యాపించింది.ప్రారంభం అయితే చేసారు కానీ ఇప్పుడు దీనిని మరింత పెంచాలి. డాక్టర్ గుప్త ఎక్కడ ఉన్నారు? దీనిని మరింత వ్యాపింపచేయండి. ఇదేవిధంగా ప్రతి వర్గం వారు ప్రత్యక్షఋజువు చూపించాలి. ధ్వనిని వ్యాపింపచేసారు, సంప్రదింపులు పెంచారు దీనికి బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు శ్రమ చేస్తున్నారు మరియు సఫలత కూడా పొందుతున్నారు ప్రత్యక్ష విషయం విని ఇది ఇలా అని వారు అర్ధం చేసుకోవాలి. ఏ వర్గం వారు అయినా కానీ ఒక చిత్రాన్ని తయారు చేయండి. ప్రత్యక్ష ఉదాహరణ ఇవ్వండి. యోగం ద్వారా అన్నీ జరుగుతాయి అని అందరి ధ్యాస యోగం వైపుకి తీసుకురండి. ఆధ్యాత్మికత వైపుకి తీసుకురండి. వైద్యరంగం వారు కూడా ముున్ముందు ఇతర వ్యాధులకు కూడా చేయగలరు. కొంచెం కొంచెం ప్రయత్నం చేస్తూ ఉంటే ధ్వని వ్యాపిస్తూ ఉంటుంది. పరమాత్మని ఆశీర్వాదం కూడా అన్నీ చేయగలదు అనే మాట ప్రత్యక్షం చేయండి, సరే, చాలా బాగా చేసారు.

**నలువైపుల ఉన్న చాలా,చాలా భాగ్యశాలీ ఆత్మలకు, మొత్తం విశ్వంలో కోట్లలో కొద్దిమంది మరియు కొద్ది మందిలో కొద్దిమంది అయిన విశేషాత్మలకు, సదా స్వయం యొక్క నడవడిక, ముఖం ద్వారా బాబాని ప్రత్యక్షం చేసే విశేష పిల్లలకు సదా స్నేహం మరియు సహయోగం యొక్క బంధనలో ఉండే శ్రేష్టాత్మలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా ప్రతి కర్మను అలౌకిక కర్మగా చేసే అలౌకిక ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# ఈ సంవత్సరం నిమిత్తంగా మరియు నిర్మాణంగా అయ్యి జమాఖాతాను పెంచుకోండి మరియు అఖండ మహాదానిగా అవ్వండి.....31-12-03

ఈరోజు సహస్రభుజధారి బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి తన యొక్క భుజాలను చూస్తున్నారు. కొన్ని భుజాలు సాకారంగా సమ్ముఖంగా ఉన్నారు మరియు కొన్ని భుజాలు సూక్ష్మరూపంలో కనిపిస్తున్నారు. బాప్‌దాదా తన యొక్క అనేక భుజాలను చూసి సంతోషిస్తున్నారు. భుజాలందరు నెంబర్‌వార్‌గా ఆల్‌రౌండర్‌గా, ఎవరెడీగా, ఆజ్ఞాకారి భుజాలుగా ఉన్నారు. బాప్‌దాదా సైగ చేయగానే కుడి భుజాలైన పిల్లలు - అలాగే బాబా, హాజి బాబా, ఇప్పుడే చేస్తాము బాబా.... అంటున్నారు. ఇటువంటి గారాభమైన పిల్లలను చూసి ఎంత సంతోషం ఉంటుంది! బాప్‌దాదాకి ఎంత ఆత్మిక సంతోషం ఉంటుందంటే నాకు తప్ప ఇక ఏ ధర్మాత్మకి, మహాన్ ఆత్మకి ఇన్ని సహయోగి భుజాలు లభించరు అని. మొత్తం కల్పం తిరిగి చూడండి, ఇటువంటి సహయోగి భుజాలు ఎవరికైనా లభించారా? బాప్‌దాదా ప్రతి ఒక భుజం యొక్క విశేషతను చూస్తున్నారు. మొత్తం విశ్వం నుండి ఎన్నుకోబడిన విశేషభుజాలు, పరమాత్మకు సహయోగి భుజాలు. చూడండి - ఈరోజు ఈ హాల్‌లో కూడా ఎంతమంది ఉన్నారు! (ఈరోజు హాల్‌లో 18 వేల కంటే ఎక్కువమంది అన్నయ్యలు, అక్కయ్యలు కూర్చున్నారు)అందరు మిమ్మల్ని మీరు పరమాత్మకు కుడిభుజాలుగా అనుభవం చేసుకుంటున్నారా? నషా ఉంది కదా!

బాప్‌దాదాకి ఆనందంగా ఉంది - నలువైపుల నుండి క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి అందరు చేరుకున్నారు. కానీ క్రొత్త సంవత్సరం ఏమి స్మృతి ఇప్పిస్తుంది? క్రొత్త జన్మ, క్రొత్త యుగాన్ని స్మృతి ఇప్పిస్తుంది. ఎంతగా ఇది అతి పురాతన అంతిమ జన్మయో అదేవిధంగా క్రొత్త మొదటిజన్మ కూడా ఎంతో సుందరంగా ఉంటుంది. ఇక్కడ శ్యామంగా ఉన్నారు మరియు అక్కడ సుందరంగా ఉంటారు. ఇప్పుడు ఏవిధంగా అయితే పాత సంవత్సరం మరియు క్రొత్త సంవత్సరం కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయో అదేవిధంగా మీ యొక్క క్రొత్త జన్మ, క్రొత్తయుగం స్పష్టంగా కనిపిస్తున్నాయా? ఈరోజు అంతిమజన్మలో ఉన్నారు, రేపు మొదటి జన్మలో ఉంటారు. స్పష్టంగా ఉందా? ఎదురుగా వస్తుందా? ఆది పిల్లలు బ్రహ్మాబాబాని అనుభవం చేసుకున్నారు కదా! బ్రహ్మాబాబాకి తన యొక్క క్రొత్తజన్మ మరియు క్రొత్తజన్మ యొక్క రాజ్యశరీరరూపీ వస్త్రం సదా ఎదురుగా మేకుకి తగిలించి ఉన్నట్లు అనుభవం అయ్యేది. పిల్లలెవరైనా కలుసుకోవడానికి వెళ్ళినా అనుభవం అయ్యేది. బ్రహ్మాబాబాకి ఈరోజు నేను వృద్ధునిగా ఉన్నాను, రేపు పిల్లవానిగా అవుతాను అనే అనుభవం అయ్యేది. ఇది జ్ఞాపకం ఉందా? ఈరోజు మరియు రేపటి ఆటగా భవిష్యత్తు అనభవం అవ్వాలి. ఈరోజు స్వరాజ్యాధికారులు, రేపు విశ్వరాజ్యాధికారులు. నషా ఉందా? ఈరోజు పిల్లలు కిరీటం ధరించి కూర్చున్నారు.(డబల్ విదేశీ చిన్న పిల్లలు రీట్రీట్‌లో వచ్చారు)మీకు ఏమి నషా ఉంది? కిరీటం ధరించడం ద్వారా ఏమి నషా ఉంది? ఫరిస్తా నషాలో ఉన్నారు కదా! మేము నషాలో ఉన్నాము అని చేతులు ఊపుతున్నారు. ఈ సంవత్సరం ఏమి చేస్తారు? ఏదైనా ప్లాన్ తయారు చేసారా? ఏమి నవీనత చేస్తారు? ప్రోగ్రామ్ అయితే చేస్తున్నారు, లక్షమందికి రెండు లక్షల మందికి కూడా చేసారు కానీ ఏమి నవీనత చూపిస్తారు?

ఈరోజుల్లో ప్రజలు ఒకవైపు స్వప్రాప్తి కోసం కోరికతో ఉన్నారు కానీ ధైర్యంలేదు. వినాలనుకుంటున్నారు కానీ తయారయ్యే ధైర్యంలేదు. అటువంటి ఆత్మలను పరివర్తన చేయడానికి


Created by Universal Document Converter

ముందుగా ఆ ఆత్మలకు ధైర్యం యొక్క రెక్కలు ఇవ్వండి. ధైర్యం యొక్క రెక్కలకు ఆధారం - అనుభవం. అనుభవం చేయించండి. అనుభవం అనేది ఎటువంటిదంటే కొంచెం ఒక బిందువు అనుభవం చేసుకున్నా అనుభవం అనేది రెక్క అనండి లేక అనుభవం అనేది పాదం అనండి దాని ద్వారా ధైర్యంతో ముందుకు వెళ్ళగలరు. దీని కొరకు విశేషంగా ఈ సంవత్సరం నిరంతరం అఖండంగా మహాదానిగా అవ్వాలి, అఖండంగా అవ్వాలి.

మనస్సు ద్వారా శక్తిస్వరూపంగా అవ్వండి. మహాదాని అయ్యి నిరంతరం శక్తుల యొక్క అనుభవం చేయించండి. మనస్సు ద్వారా , తరంగాల ద్వారా, శక్తుల యొక్క అనుభవం చేయించండి. వాచా ద్వారా జ్ఞానదానం చేయండి, కర్మ ద్వారా గుణాల దానం చేయండి. మొత్తం రోజంతా మనసా, వాచా, కర్మణా మూడింటి ద్వారా అఖండ మహాదానిగా అవ్వండి. సమయం అనుసరించి ఇప్పుడిప్పుడే దానిగా అవ్వటం, అప్పుడప్పుడు దానం చేయటం ఇలా కాదు. అఖండదానిగా అవ్వాలి ఎందుకంటే ఇప్పుడు ఆత్మలకి ఈ అఖండదానం చాలా అవసరం. మహాదానిగా అయ్యేటందుకు మొదట మీ యొక్క జమాఖాతాను పరిశీలన చేసుకోండి. నాలుగు సబ్జక్టులలో జమాఖాతా ఎంత శాతంలో ఉంది? అని పరిశీలన చేసుకోండి. ఒకవేళ స్వయంలో జమాఖాతా లేకపోతే మహాదానిగా ఎలా అవుతారు! జమాఖాతాను పరిశీలన చేసుకునే గుర్తు ఏమిటి? మనసా,వాచా,కర్మణా ద్వారా సేవ అయితే చేసారు కానీ జమ అయిన దానికి గుర్తు-మొదట స్వయం యొక్క సంతుష్టత వెనువెంట ఎవరికైతే సేవ చేస్తున్నారో ఆ ఆత్మలలో సంతోషం యొక్క సంతుష్టత వచ్చిందా? ఒకవేళ రెండు రకాలుగా సంతుష్టత లేకపోతే మీ సేవ యొక్క ఫలం సేవాఖాతాలో జమ అవ్వలేనట్లు భావించండి. బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లల యొక్క జమాఖాతాను చూస్తూ ఉంటారు. అక్కడక్కడ శ్రమ ఎక్కువ చేస్తున్నారు కానీ ఫలం తక్కువగా జమ అవుతుంది. కారణం ఏమిటి? రెండు విధాలైన సంతుష్టత యొక్క లోపం ఉంది. సంతుష్టత యొక్క అనుభవం లేకపోతే స్వయం యొక్క, ఇతరుల యొక్క జమాఖాతా తక్కువ అయిపోతుంది. బాప్‌దాదా అయితే జమాఖాతా చాలా సహజంగా పెంచుకునే స్వర్ణిమ తాళంచెవి పిల్లలకు ఇచ్చారు. ఆ తాళంచెవి ఏమిటో తెలుసా? లభించింది కదా! సహజంగా జమాఖాతాను నిండుగా చేసుకునే స్వర్ణిమ తాళంచెవి - మనసా, వాచా, కర్మణా ఏ సేవ చేస్తున్నా కానీ మీలో నిమిత్తభావం యొక్క స్మృతి ఉండాలి, నిమిత్తభావం, నిర్మాణభావం, శుభభావం, ఆత్మికస్నేహం యొక్క భావం యొక్క స్థితిలో స్థితులై సేవ చేస్తే సహజంగా మీ యొక్క ఈ భావం ద్వారా ఆత్మల యొక్క భావన పూర్తి అవుతుంది. ఈరోజుల్లో ప్రజు ప్రతి ఒక్కరి భావం ఏమిటి అనేది నోట్ చేస్తున్నారు. అదేవిధంగా నిమిత్తభావంతో చేస్తున్నారా లేక అభిమానంతో చేస్తున్నారా అనేది నోట్ చేస్తున్నారు.ఎక్కడ నిమిత్తభావం ఉంటుందో అక్కడ నిర్మాణభావం స్వతహాగా వస్తుంది. కనుక ఏమి జమ అయ్యింది? అని పరిశీలన చేసుకోండి. ఎంత జమ అయ్యింది? అని. ఎందుకంటే సంగమయుగం అంటే జమ చేసుకునే యుగం. ఇక మొత్తం కల్పం జమ యొక్క ప్రాలబ్దం ఉంటుంది. ఈ సంవత్సరం ఏ విశేషధ్యాస ఉంచుకోవాలి? మీ యొక్క జామాఖాతాను పరిశీలన చేసుకోండి. పరిశీలించు కునేవారిగా మరియు తయారయ్యేవారిగా అవ్వండి ఎందుకంటే సమయం సమీపంగా కనిపిస్తుంది మరియు అందరు సమానంగా అవుతాము అని బాబాతో ప్రతిజ్ఞ చేసారు. ప్రతిజ్ఞ చేసారు కదా? ఎవరైతే చేసారో వారు చేతులు ఎత్తండి? పక్కాగా చేసారా? లేక శాతంలో చేసారా? పక్కాగా చేసారు కదా? బ్రహ్మాబాబా సమానంగా జమాఖాతా ఉండాలి.


Created by Universal Document Converter

బ్రహ్మాబాబా సమానంగా అవ్వాలంటే బ్రహ్మాబాబా యొక్క విశేషచరిత్ర ఏమి చూసారు? ఆది నుండి అంతిమం వరకు ప్రతి విషయంలో నేను అన్నారా లేక బాబా అన్నారా? బాబా చేయిస్తున్నారు, నేను చేస్తున్నాను అనేవారు. ఎవరితో కలుసుకోవడానికి వచ్చారు? బాబాతో కలుసుకోవడానికి వచ్చారు అనేవారు. నేను అనే దాని యొక్క అభావంగా, అవిద్యాగా అయ్యారు. ఇది బ్రహ్మాబాబాలో చూసారు కదా! చూసారా? ప్రతి మురళీలో బాబా,బాబా అంటూ ఎన్ని సార్లు స్మృతి ఇప్పించారు? సమానంగా అవ్వటం అంటే నేను అనే దాని యొక్క అభావంగా అవ్వాలి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా! బ్రాహ్మణులకు నేను అనేది చాలా రాయల్‌గా వస్తుంది అని. జ్ఞాపకం ఉందా? చెప్పాను కదా!అందరు బాబా యొక్క ప్రత్యక్షత కావాలనుకుంటున్నారు. బాబాని ప్రత్యక్షం చేయాలను కుంటున్నారు. చాలా ప్లాన్స్ తయారుచేస్తున్నారు, మంచి ప్లాన్స్ తయారు చేస్తున్నారు అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ ఈ రాయల్ (సూక్ష్మ) రూపం యొక్క నేను అనే భావం ప్లాన్‌లో, సఫలతలో శాతం తక్కువ చేసేస్తుంది. స్వతహాగా సంకల్పంలో, మాటలో, కర్మలో బాబా, బాబా అనే స్మృతి ఉండాలి. నేను అనేది ఉండకూడదు. బాప్‌దాదా చేసి చేయించేవారు చేయిస్తున్నారు అనే స్మృతి ఉండాలి. జగదంబ సరస్వతి యొక్క విశేష ధారణ ఇదే. జగదంబ యొక్క స్లోగన్ స్మృతి ఉందా? పాతవారికి జ్ఞాపకం ఉంటుంది. జ్ఞాపకం ఉందా? చెప్పండి, నడిపించేవారు నడిపిస్తున్నారు. ఇదే జగదంబ యొక్క విశేషధారణ. కనుక నెంబర్ తీసుకోవాలి, సమానంగా అవ్వాలి అంటే నేను అనేది సమాప్తి అవ్వాలి. నోటి నుండి బాబా, బాబా అనే మాట స్వతహాగా రావాలి. కర్మలో, మీ యొక్క ముఖంలో బాబా యొక్క ముఖం కనిపించాలి అప్పుడే ప్రత్యక్షత జరుగుతుంది. బాప్‌దాదా ఈ రాయల్‌రూపం యొక్క నేను, నాది అనే పాట ఎక్కువగా వింటున్నారు. నేను ఏది చేసానో అదే మంచిది, నేను ఏది ఆలోచించానో అదే మంచిది, అదే జరగాలి ఇలా ఈ నేను అనేది మోసం చేస్తుంది. భలే ఆలోచించండి, చెప్పండి కానీ నిమిత్తభావంతో మరియు నిర్మాణభావంతో చెప్పండి.

బాప్‌దాదా ఆదిలో కూడా ఒక ఆత్మిక డ్రిల్ (వ్యాయామం) నేర్పించేవారు. ఆ డ్రిల్ ఏమిటి? ఇప్పుడిప్పుడే యజమానిగా అవ్వాలి, ఇప్పుడప్పుడే పిల్లవానిగా అవ్వాలి. అభిప్రాయం చెప్పే సమయంలో యజమాని అవ్వాలి, అది నిర్ణయం అయ్యే సమయంలో పిల్లవానిగా అవ్వాలి. యజమాని మరియు పిల్లవాని స్థితి.... ఈ ఆత్మికడ్రిల్ చాలా చాలా అవసరం. కేవలం బాప్‌దాదా ఇచ్చిన మూడు శిక్షణలను స్మృతిలో ఉంచుకోండి. అవి అందరికీ జ్ఞాపకం ఉన్నాయా? మనస్సులో నిరాకారి, వాచాలో నిరహంకారి, కర్మలో నిర్వికారి అవ్వండి. సంకల్పం చేసినప్పుడు నిరాకారి స్థితిలో స్థితులై సంకల్పం చేయండి. అన్నీ మర్చిపోయినా కానీ ఈ మూడు మాటలను మాత్రం మర్చిపోకండి. ఈ మూడు మాటల యొక్క శిక్షణ సాకారబాబా యొక్క కానుక. బ్రహ్మాబాబాతో సాకారరూపంతో కూడా ప్రేమ ఉంది కదా! ఇప్పుడు కూడా చాలా మంది డబల్ విదేశీయులు మాకు బ్రహ్మాబాబాతో చాలా ప్రేమ ఉంది అని అనుభవం వినిపిస్తారు. చూడకపోయినా కానీ బాబా అంటే ప్రేమ ఉంది అని అంటారు. డబల్ విదేశీయులకు బ్రహ్మాబాబాపై చాలా ప్రేమ ఉంది కదా? ఉంది కదా? ఎవరితో ప్రేమ ఉంటుందో వారిచ్చిన బహుమతి చాలా జాగ్రత్తగా ఉంచుకుంటారు. చిన్న వస్తువైనా కానీ దానిపై చాలా ప్రేమ ఉంటుంది, దాచి ఉంచుకుంటారు. కనుక బ్రహ్మాబాబాతో ప్రేమ ఉంది అంటే ఈ మూడు మాటల శిక్షణపై పూర్తి ప్రేమ ఉండాలి. దీని ద్వారా సహజంగా సంపన్నంగా మరియు సమానంగా అవుతారు, బ్రహ్మాబాబా ఏమి చెప్పారో జ్ఞాపకం ఉంచుకోండి.

Created by Universal Document Converter

క్రొత్త సంవత్సరంలో భలే వాచా సేవ చేయండి, అట్టహాసంగా చేయండి కానీ అనుభవం చేయించే సేవపై సదా ధ్యాస ఉంచుకోండి. అందరు అనుభవం చేసుకోవాలి, మాకు ఈ అక్కయ్య ద్వారా లేదా అన్నయ్య ద్వారా శక్తి అనుభవం అయ్యింది, శాంతి యొక్క అనుభవం అయ్యింది అని ఎందుకంటే అనుభవం అనేది ఎప్పుడూ మర్చిపోరు. విన్నది మర్చిపోతారు, మంచిగా అనిపిస్తుంది కానీ మర్చిపోతారు, అనుభవం అనేది ఎటువంటిదంటే అది ఆకర్షితం చేసి వారిని సమీపంగా తీసుకువస్తుంది. సంబంధ, సంపర్కంలోకి వస్తారు ఎందుకంటే సంబంధం లేకుండా వారసత్వానికి అధికారిగా కాలేరు. అనుభవం సంబంధంలోకి తీసుకువస్తుంది. మంచిది! ఏమి చేస్తారు పరిశీలన చేసుకోండి, పరిశీలన చేసుకుని తయారవ్వండి. అనుభవం చేయించేవారిగా తయారవ్వండి మరియు జమాఖాతాను పరిశీలించుకునేవారిగా అవ్వండి. మంచిది, అందరు బాబా దగ్గరికి చేరుకున్నారు కనుక బాప్‌దాదా అందరికీ ఆశీర్వాదాలతో కూడిన కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పట్టపురాణీ, పట్టపురాజులుగా అయ్యారు కదా? కుర్చీ రాణీ అనటంలేదు కదా! పట్టపురాణీ అంటున్నారు. ఈరోజు మొత్తం సభలో చాలా మంది పట్టపురాణీ, పట్టపురాజులుగా అయ్యారు. కూర్చుని, కూర్చుని అలసిపోలేదు కదా! కుర్చీపై కూర్చునే వారికి పట్టా లభించింది. కనుక అలసట లేదు కదా? బాధ అనిపించటంలేదు కదా? సంతోషంలో అన్నీ మర్చిపోతారు.ఇప్పుడు అందరు ఏమి చేస్తారు? బాప్‌దాదాకి క్రొత్త సంవత్సరంలో ఏదైనా బహుమతి ఇస్తారా లేదా ఇవ్వరా? క్రొత్త సంవత్సరంలో ఏమి చేస్తారు? ఒకరికొకరు బహుమతి ఇచ్చుకుంటారు కదా! ఒక కార్డు ఇస్తారు లేక బహుమతి ఇస్తారు. బాప్‌దాదాకి కార్డ్ అవసరం లేదు రికార్డ్ కావాలి. పిల్లలందరి యొక్క రికార్డ్ నెంబర్‌వన్‌గా ఉండాలి. ఈ రికార్డ్ కావాలి. నిర్విఘ్నంగా ఉండాలి. అప్పుడప్పుడు ఏదోక విఘ్నాల యొక్క విషయాలు వినిపిస్తున్నారు కదా! బాప్‌దాదాకి ఒక నవ్వు వచ్చే ఆట జ్ఞాపకం వస్తుంది. ఆ నవ్వు వచ్చే ఆట ఏమిటో తెలుసా? ఆ ఆట ఏమిటంటే ముసలి వారు బొమ్మల ఆట ఆడుతున్నారు. అవ్వడానికి ముసలివారు కానీ బొమ్మల ఆట ఆడుతున్నారు అంటే నవ్వు వచ్చే ఆట కదా! ఇప్పుడు చిన్న,చిన్న విషయాలు వింటుంటే, చూస్తుంటే వానప్రస్థీ ఆత్మలు చిన్న చిన్న విషయాలతో ఆడుకుంటున్నట్లు అనిపిస్తుంది. ఈ రికార్డ్ బాబాకి మంచిగా అనిపించటంలేదు. కార్డ్‌కి బదులు నిర్విఘ్నంగా అయ్యేటువంటి, చిన్న,చిన్న విషయాలను సమాప్తి చేసేటువంటి రికార్డ్ ఇవ్వండి. పెద్ద విషయాన్ని చిన్నదిగా చేసుకోవటం నేర్చుకోండి మరియు చిన్న విషయాన్ని సమాప్తి చేయటం నేర్చుకోండి.

బాప్‌దాదా ఒక్కొక్క బిడ్డ యొక్క ముఖం బాప్‌దాదా ముఖాన్ని చూపించే దర్పణంగా అవ్వాలనుకుంటున్నారు. మీ యొక్క దర్పణంలో బాబా కనిపించాలి. అటువంటి విచిత్ర దర్పణం బాబాకి బహుమతిగా ఇవ్వండి. పరమాత్మ కనిపించే దర్పణం ప్రపంచంలో ఎక్కడా లేదు. కనుక మీరు క్రొత్త సంవత్సరంలో ఇటువంటి బహుమతి ఇవ్వండి. విచిత్ర దర్పణంగా అవ్వండి. ఎవరు చూసినా బాప్‌దాదా కనిపించాలి. ఎవరి ద్వారా విన్నా బాప్‌దాదా యొక్క ధ్వని రావాలి. బహుమతి ఇస్తారా? ఎవరైతే ఇస్తాము అని ధృడసంకల్పం చేస్తున్నారో వారు చేతులు ఎత్తండి! డబల్‌విదేశీయులు కూడా ఎత్తుతున్నారు. ఇప్పుడు అందరికీ ఏమి ఇవ్వాలో జ్ఞాపకం ఉందా? గిఫ్ట్ మరియు రికార్డ్. దర్పణంగా అయితే రికార్డ్ స్వతహాగానే వచ్చేస్తుంది. ఇప్పుడు బాప్‌దాదా శ్రమ యొక్క పురుషార్థం చూడాలనుకోవటంలేదు. ఇప్పుడు చిన్న, చిన్న విషయాలలో శ్రమ చేయకండి. ఎగిరిపోండి. పైన ఉంటే మిగిలిన విషయాలన్నీ క్రిందే ఉండిపోతాయి. అన్ని వైపుల నుండి కార్డ్స్ అయితే


Created by Universal Document Converter

చాలా వచ్చాయి. ఇక్కడ ఉన్నాయి. కార్డులు చాలా వచ్చాయి. కానీ కార్డులు పంపిన వారికి బాప్‌దాదా తిరిగి ప్రియస్మృతులు. ఆశీర్వాదాలతో పాటు రికార్డ్ చూపించండి అని చెప్తున్నారు. కార్డ్ పంపిన దానికి శుభాకాంక్షలు కానీ రికార్డ్ చూపిస్తే చాలా,చాలా,చాలా శుభాకాంక్షలు. బొమ్మలు కూడా పంపిస్తున్నారు, ఉత్తరాలు కూడా పంపిస్తున్నారు. డబల్ విదేశీయుల యొక్క ఒక విశేషత బాబాకి చాలా ఇష్టమనిపిస్తుంది. జానకీ బచ్చీ కూడా వింటుంది. విదేశం యొక్క ఫలితం విని సంతోషిస్తున్నారు. వారి యొక్క విశేషత ఏమిటంటే - సత్యం మాట్లాడతారు. సత్యమైన మనస్సుకే యజమాని రాజీ అవుతారు. చలించినా, ఊగినా కానీ సత్యం మాట్లాడతారు మరియు ఎవరైతే సత్యం మాట్లాడతారో వారి యొక్క పొరపాటు సగం క్షమించబడుతుంది. అందువలనే బాప్‌దాదాకి ఈ విశేషత మంచిగా అనిపిస్తుంది. ఎందుకంటే ఎవరైతే అసత్యం మాట్లాడతారో అసత్యం ఎలాంటిదంటే లోపల మనస్సు తినేస్తూ ఉంటుంది. ఏదైనా ముళ్ళు కాలులో గ్రుచ్చుకుంటే ఏమౌతుంది? లోలోపలే గ్రుచ్చుకుంటూ ఉంటుంది కదా! అలాగే అసత్యం మాట్లాడేవారికి లోపల ఎప్పుడు సంతోషం ఉండదు. ఏదోక సమస్య వస్తూనే ఉంటుంది. అందువలన స్పష్ట ఆత్మగా అవ్వటం ద్వారా స్పష్టత అనేది శ్రేష్ఠంగా చేస్తుంది. సహాయం లభిస్తుంది. లిఫ్ట్ లభిస్తుంది కనుక మీ యొక్క విశేషతను ఎప్పుడు తక్కువ చేసుకోకూడదు. ఈ విశేషత మీకు సహాయం చేస్తుంది.

**నలువైపుల ఉన్న మహాదాని పిల్లలకు, బాబా యొక్క కుడిభుజాలు, ఆజ్ఞాకారి పిల్లలకు, సదా సర్వాత్మలకు ధైర్యం యొక్క రెక్కలు ఇచ్చేటువంటి ధైర్యవంతులైన ఆత్మలకు, నలువైపుల సదా బాబా సమానంగా ప్రతి కర్మలో ఫాలో చేసేవారికి, బ్రహ్మాబాబా మరియు జగదంబ యొక్క శిక్షణలను సదా ప్రత్యక్షజీవితంలోకి తీసుకువచ్చే పిల్లలందరికీ చాలా,చాలా ప్రియస్మృతులు, ఆశీర్వాదాలు మరియు నమస్తే.**

## రాత్రి 12 గంటల తర్వాత ప్రియమైన అవ్యక్త బాప్‌దాదా 2004 క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు పిల్లలందరికీ ఇచ్చారు.

ఈ సమయం సంగమసమయం. పాత సంవత్సరం మరియు క్రొత్త సంవత్సరం యొక్క సంగమం. ఈ పాత సంవత్సరం మరియు క్రొత్త సంవత్సరం యొక్క సంగమ సమయంలో బాప్‌దాదా విశ్వం యొక్క అతి ప్రియమైన, అతి గారాభమైన పిల్లలకు చాలా, చాలా మనస్సు యొక్క ఆశీర్వాదాలతో కూడిన ప్రియస్మృతులు ఇస్తున్నారు. శుభాకాంక్షల యొక్క పళ్ళాలు నింపి ఇస్తున్నారు. సంవత్సరం అంతా సంతోషంగా ఉండాలి. మీ అదృష్టం యొక్క భాగ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకుని మాస్టర్ భాగ్యవిధాతగా అవ్వాలి. ఇప్పుడు సంగమయుగం యొక్క ప్రియస్మృతులు.

విదేశీయులకు, భారతవాసీయులకు డబల్ గుడ్‌మార్నింగ్ మరియు డబల్ గుడ్‌నైట్ రెండు చెప్తున్నారు. ఇప్పుడు ఎలా అయితే సదా సంతోషంగా ఉంటున్నారో అదేవిధంగా ఏ విషయం వచ్చినా ఈరోజు స్మృతి ఉంచుకుని సదా సంతోషంలో ఊగుతూ ఉండాలి. సంతోషం యొక్క ఊయలలో సదా ఊగుతూ ఉండాలి. ఎప్పుడు దు:ఖం యొక్క అల రాకూడదు.

Created by Universal Document Converter